



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 288 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ మంగళవారం 25 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 288 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD TUE 25 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## కెనడా దిగుమతులపై 50 శాతం సుంకాలు.. ట్రంప్ సంచలన నిర్ణయం



- వచ్చే ఏడాది జనవరి 1 నుంచి కొత్త టారిఫ్‌లు అమలు
- కెనడా వల్లే తమకు వాణిజ్య లోటు వస్తోందన్న ట్రంప్
- అమెరికా నిర్ణయంపై ప్రతీకార చర్యలకు కెనడా సిద్ధం

పెన్ పవర్ డెస్క్:అమెరికా, కెనడా దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత తీవ్రరూపం దాల్చింది. కెనడా నుంచి దిగుమతి అయ్యే కార్లు, ట్రక్కులు, వాహన విడిభాగాలు, ఉక్కుపై ఏకంగా 50 శాతం మేర సుంకాలను విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ కొత్త టారిఫ్‌లు

- మిగతా 2లో


## ఉద్యోగాలు భర్తీ చేయకుండా రిజర్వేషన్లకు ఎసరు



- రిజర్వేషన్లను కేంద్రం పరోక్షంగా నిర్వీర్యం చేస్తోందన్న ఖర్గే
- లక్షల కొద్దీ ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం లేదని ఆరోపణ
- రాజ్యాంగ సవరణ లేకుండానే రిజర్వేషన్లు ఎత్తేస్తున్నారని విమర్శ
- వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు వెల్లడి
- శాశ్వత ఉద్యోగాలు తగ్గించి కాంట్రాక్టు విధానం పెంచుతున్నారని ఆందోళన

పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా, లక్షలాది పోస్టులను ఖాళీగా ఉంచడం ద్వారా రిజర్వేషన్లను పరోక్షంగా నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

- మిగతా 2లో




కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై బిగ్ రిలీఫ్..

## వారికి నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్!

- దివ్యాంగ వధువులకు ఆర్థిక సాయం అందించేందుకు హైకోర్టు అనుమతి
- గతంలో విధించిన స్టేను సవరించిన తెలంగాణ హైకోర్టు
- దివ్యాంగ లబ్ధిదారులకు నిధుల విడుదల ప్రక్రియ పునఃప్రారంభం
- సాధారణ వర్గాల లబ్ధిదారుల నిధులపై స్టే కొనసాగింపు
- 2014 నుంచి జారీ చేసిన ఎనిమిది జీవోల అమలుపైనా గతంలో స్టే
- ఉచిత పథకాలపై ప్రజాధనం ఖర్చు చేయడంపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో అమలవుతున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకాల నిధుల విడుదలపై గతంలో విధించిన మధ్యంతర స్టేను సవరించిన న్యాయస్థానం.. దివ్యాంగ వధువులకు ఆర్థిక సాయం అందించేందుకు అనుమతి ఇచ్చింది.దివ్యాంగ వధువులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద అందించే ఆర్థిక సాయంపై ఉన్న స్టేను హైకోర్టు తాజాగా తొలగించింది. దీంతో దివ్యాంగ లబ్ధిదారులకు

- మిగతా 2లో

# పార్టీలో ఎవరైనా నిబంధనలు పాటించాల్సిందే

- కొండా సురేఖ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందన
- సీఎంపై కుమార్తె వ్యాఖ్యలతో కొండా సురేఖకు షోకాజ్ నోటీసు
- కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమంటూ మంత్రి ఇచ్చిన వివరణ



హైదరాబాద్ పెన్ పవర్: మంత్రి కొండా సురేఖకు పార్టీ క్రమశిక్షణా సంఘం షోకాజ్ నోటీసు జారీ చేసిన ఉదంతంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణకు కట్టుబడి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. పార్టీ అంతర్గత వ్యవహారాలపై తాను బహిరంగంగా వ్యాఖ్యానించబోనని, క్రమశిక్షణా సంఘమే దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వెల్లడించారు.ఇటీవల వరంగల్ జిల్లా గీసుగొండలో నిర్వహించిన మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు వేడుకలో ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. సీఎం రేవంత్ రెడ్డితో పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఉద్దేశించి ఆమె చేసిన విమర్శలు పార్టీలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న టీపీసీసీ క్రమశిక్షణా సంఘం, వివరణ కోరుతూ మంత్రి సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.షోకాజ్ నోటీసుకు మంత్రి కొండా సురేఖ ఇప్పటికే లిఖితపూర్వక సమాధానం సమర్పించారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని, ఆ అంశానికి తనను బాధ్యురాలిని చేయవద్దని వివరణలో పేర్కొన్నట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో, పార్టీ క్రమశిక్షణ విషయంలో ఎవరూ అతీతులు కారని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## 22ఏపై ప్రతిపక్షాలది తప్పుడు ప్రచారం..

ఎవరూ భయపడాల్సిన పనిలేదు




- 22ఏపై తప్పుడు ప్రచారం నమ్మొద్దు.. ఎవరూ భయపడాల్సిన పనిలేదు: పొంగులేటి
- 22ఏ బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తాం
- నిజమైన సమస్యలను 24 గంటల్లో పరిష్కరిస్తాం
- తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ కోరితే కేసులు
- దొంగ జీవోలు సృష్టించే వారిపై కఠిన చర్యలు

హైదరాబాద్ పెన్ పవర్:22ఏపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి స్పష్టత ఇచ్చారు. 22ఏపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. 22ఏ బాధితులకు ఖచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. అధికారులతో తరచుగా సమీక్షలు చేస్తున్నామని తెలిపారు. 22ఏ సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే ఉచిత సేవా నంబర్ ఏర్పాటు చేశామని, ఆ నంబర్‌కు 1,162 కాల్స్ మాత్రమే వచ్చాయని చెప్పారు.

- మిగతా 2లో

# ఫీజు బకాయిల రగడ..

హైదరాబాద్‌లో బీజేపీ నేత రాంచందర్ రావు 48 గంటల దీక్ష



- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం బీజేపీ నేత రాంచందర్ రావు దీక్ష
- రూ. 15,000 కోట్ల బకాయిలతో 40 లక్షల విద్యార్థులకు నష్టమని ఆరోపణ
- రాంచందర్ రావుది రాజకీయ డ్రామా అని కొట్టిపారేసిన మంత్రి పొన్నం

హైదరాబాద్ పెన్ పవర్:ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సోమవారం హైదరాబాద్‌లో 48 గంటల నిరాహార దీక్షను ప్రారంభించారు. దాదాపు రూ.15,000 కోట్ల బకాయిలు పేరుకుపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆయన ఆరోపించారు.

- మిగతా 2లో



## కౌలు రైతుల గుర్తింపుపై సీఎంతో చర్చించి నిర్ణయం

యోగేంద్రయాదవ్, సాధన కమిటీ నేతలతో భట్టి

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో కౌలు రైతుల గుర్తింపుపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి మంత్రిమండలి ఆమోదం దిశగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. కౌలు రైతుల గుర్తింపు సాధన కమిటీ నేతలు కన్నెగంటి రవి, విస్సా కిరణ్‌కుమార్, కొండల్‌లు..రైతు ఉద్యమనేత యోగేంద్ర యాదవ్, ఎమ్మెల్సీ కోదండరాంలతో

- మిగతా 2లో

మాట తప్పారంటూ కేంద్రంపై సీజేపీ ఆగ్రహం..

## సెప్టెంబర్ 5న భారీ నిరసన

- సెప్టెంబర్ 5న ఢిల్లీలో నిరసన చేపట్టనున్న సీజేపీ
- ఇచ్చిన హామీలను కేంద్రం నెరవేర్చలేదని ఆరోపణ
- నీట్ మృతుల కుటుంబాలు, విద్యార్థులతో కలిసి ఆందోళన
- ప్రభుత్వం తమను మోసం చేసిందని ప్రకటన
- జూలై 25న ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్



పెన్ పవర్ డెస్క్:కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరోసారి ఆందోళన బాట పట్టాలని నిర్ణయించింది. కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ, సెప్టెంబర్ 5న ఢిల్లీలో శాంతియుత నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు ప్రకటించింది. నీట్ పరీక్షల

- మిగతా 2లో

## రాజకీయ సన్యాసం ప్రసక్తే లేదు




- బీజేపీని కనుమరుగు చేసే వరకు విశ్రమించనని శపథం
- జనగణన పేరుతో ఎన్ఆర్సీ అమలుకు కుట్ర అని ఆరోపణ
- అన్నపూర్ణ భండార్ పథకంపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్
- ఓటర్ల తొలగింపుపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని వెల్లడి

- మిగతా 2లో

## విజయ్ నిర్ణయం.. ఇతర రాష్ట్రాలకు జాక్‌పాట్



పెన్ పవర్ డెస్క్: తమిళనాడులోని పరందూర్‌లో కొత్తగా నిర్మించతలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ ప్రాజెక్టును ముఖ్యమంత్రి విజయ్ పక్కనపెట్టడాన్ని డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్ ఖండించారు. ఆ ప్రాజెక్టు కోసం భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని గుర్తుచేస్తూ.. సంకుచిత రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టలేమని ధ్వజమెత్తారు. డీఎంకే హయాంలో రూపొందించిన ఈ ప్రాజెక్టు ప్రతిపాదనను తిరస్కరించడాన్ని.. రాష్ట్ర అభివృద్ధికి కోలుకోలేని ఎదురుదెబ్బగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయం..

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

### నెగ్గాలంటే తగ్గాల్సిందే!

ఆంధ్రప్రదేశ్ లో జనసేన కొన్ని నియోజకవర్గాలకే పరిమితమయింది. అలాగే కొన్ని ప్రాంతాలలోనే దాని బలం ఉంది. అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేన బలం కొంత తగ్గింది కానీ.. పెంచుకునే ప్రయత్నం ఇప్పటి వరకూ ఆ పార్టీ నాయకత్వం చేయకపోవడం కూడా ఇందుకు కారణం కావచ్చు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికులను నిరుత్సాహ పర్చబోమని, 2024 నాటి ఎన్నికల పొత్తులకు, ఇప్పటికీ చాలా తేడా ఉందని పవన్ కల్యాణ్ చెప్పినా పెద్దగా పసలేనిదిగానే చూడాలి. ఎందుకంటే ఆయన వ్యాఖ్యల్లోనే ఒక లింకు కనపడుతుంది. అదేంటంటే బలం ఉన్న చోట పోటీ చేయడానికి వెనకాడబోం అని చేసిన ప్రకటనలో చాలా అంతరార్థం ఉంది. ఎందుకంటే జనసేనకు రాష్ట్రమంతా బలం లేదని అందరికీ తెలుసు. ఆ పార్టీ నాయకత్వానికి కూడా తెలుసు.

**కమిటీలు ఏర్పాటు చేసినా...**

ఇప్పటికిప్పుడు కమిటీలను ఏర్పాటు చేసినా ఆ నియామకాల్లో నుంచి కూడా అసంతృప్తి తలెత్తే అవకాశాలున్నాయి. అలాగే కూటమి ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తి తమ పార్టీపై కూడా బాగానే ఉందని మాత్రం ఆ పార్టీ నేతలకు అర్థమవుతుంది. పట్టుబట్టి కోరి అధికంగా సీట్లు తీసుకుని ఓడిపోయి చేతులెత్తేసేకన్నా.. తక్కువ స్థానాల్లో పోటీ చేయడం ఉత్తమన్న అభిప్రాయం కూడా ఎక్కువ మంది జనసేన నేతల్లో ఉంది. కానీ జనసేన క్యాడర్ లో మాత్రం ఎక్కువ స్థానాలు కావాలని పట్టుబడుతున్నారు. వారి వాదనను కాదనలేక, ఇప్పుడే అదేంలేదని చెప్పలేక అలా ఊరిస్తున్నారు తప్పించి పవన్ కల్యాణ్ కూడా స్థాయికి మించి స్థానాలను కోరే సాహసం చేయకపోవచ్చన్నది వాస్తవం. ఎందుకంటే పవన్ కల్యాణ్ ఇమేజ్ పైన కూడా స్థానిక సంస్థల ఫలితాలు ఆధారపడుతుంటాయి. అందుకే పవన్ వ్యాఖ్యలలో అనేక అర్థాలను అందరూ వెతుక్కుంటున్నారు.

**జనసేనను నిలబెట్టింది...**

2024 నాటికి, ఇప్పటికీ జనసేన తన బలం ఎంతో అంచనా వేయగలిగే పరిస్థితుల్లో లేదు. జనసేనను నిలిపింది మాత్రం పవన్ కళ్యాణ్ పట్టుదల మాత్రమే. ఆయన చరిష్మా. సామాజికవర్గం అండ కూడా గత ఎన్నికల్లో పనిచేసింది. ప్రస్తుతం జనసేన మొండిగా పోయే పరిస్థితి కూడా కనిపించడం లేదు. జనసేనకు తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కొన్ని నియోజకవర్గాల్లోనే బలంగా ఉంది. మిగిలిన నియోజకవర్గాల్లో మాత్రం నేటికీ బలహీనంగా ఉంది. అలాంటి పరిస్థితుల్లో చంద్రబాబు వద్ద పట్టబట్టి ఎక్కువ స్థానాలను స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకోకపోవచ్చు. కాకుంటే కొన్ని ఎక్కువ స్థానాలు ఇవ్వాలన్న ప్రతిపాదన పెట్టి అందులోనూ మినహాయింపులు అడిగే అవకాశాలున్నాయి. పవన్కు ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన నేత కావడంతో పవన్ కల్యాణ్ మొండిపట్టు పట్టి కూర్చునే రకం కాదని ఆయనను దగ్గర నుంచి చూసిన వారికి ఎవరికైనా అర్థమవుతుంది. అదే చంద్రబాబు అది పెద్ద ధీమా.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పై బిగ్ రిలీఫ్.. వారికి నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్!

- మొదటి పేజి తరువాయి

నిధుల విడుదల ప్రక్రియ తిరిగి ప్రారంభం కానుంది. అయితే దివ్యాంగులు మినహా ఇతర సాధారణ వర్గాల లబ్ధిదారులకు మాత్రం నిధుల విడుదలపై ఉన్న స్టే కొనసాగుతుందని హైకోర్టు స్పష్టం చేసింది.కాగా, 2014 నుంచి రాష్ట్రంలో అమలవుతున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ఇటీవల హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకాల అమలుకు సంబంధించి 2014 నుంచి జారీ చేసిన ఎనిమిది ప్రభుత్వ ఉత్తర్వుల అమలుపైనా కోర్టు స్టే విధించింది. అర్హులైన లబ్ధిదారులకు చెల్లింపులు చేయరాదని ఆదేశించింది.నిధుల విడుదలపై ఉన్న స్టేను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను గతంలో న్యాయస్థానం తిరస్కరించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరుపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్లు అందడంలో ఇబ్బందులు ఉన్న సమయంలో ఉచిత పథకాల పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించింది.

ప్రజలు చెల్లించే పన్నుల సొమ్మును ఉచిత పథకాలకు మళ్లించడం, శాసనసభ ఆమోదం లేని పథకాలకు వందల కోట్ల రూపాయలు కేటాయించడం సమంజసమేనా అంటూ హైకోర్టు ప్రశ్నించింది.

# ఫీజు బకాయిల రగడ..

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం వల్ల కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని, తద్వారా వారు ఉన్నత విద్యకు, ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, ఇదే విద్యార్థులు త్వరలో ప్రభుత్వాన్ని గద్దె దించుతారని ఆయన హెచ్చరించారు. విద్యార్థులపై రాహుల్ గాంధీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తెలంగాణకు వచ్చి బకాయిలు విడుదల కోసం చొరవ చూపాలని సవాల్ విసిరారు.

**రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే ఈ డ్రామా: పొన్నం ప్రభాకర్**

రాంచందర్ రావు దీక్షపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే రాంచందర్ రావు ఈ తరహా డ్రామాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు. చేతనైతే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావాలని సవాల్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను సైతం తమ ప్రభుత్వం ప్రస్తుతం చెల్లిస్తోందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు బ్యాంకుల ద్వారా అడ్వాన్స్‌గా ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయాన్ని కల్పిస్తామని పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. అలాగే, సంక్షేమ హాస్టళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులను విడుదల చేస్తామని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఇటువంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలవుతోందా అని ఆయన ప్రశ్నించారు.

## మాట తప్పారంటూ కేంద్రంపై సీజేపీ ఆగ్రహం..

# సెప్టెంబర్ 5న భారీ నిరసన

- మొదటి పేజి తరువాయి

నేపథ్యంలో మరణించిన విద్యార్థుల కుటుంబాలు, పోలీసుల వేధింపులకు గురైన బాధితులతో కలిసి ఈ ర్యాలీ చేపట్టనున్నట్లు వెల్లడించింది.ఈ నిరసన ర్యాలీ సెప్టెంబర్ 5న ఇండియా గేట్ నుండి ఢిల్లీలోని నూతన పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు కొనసాగనుంది. జూలై 25న ప్రభుత్వం ఇచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకుని తాము దేశవ్యాప్త నిరసనలను విరమించుకున్నామని, అయితే ఇప్పుడు ప్రభుత్వం మాట తప్పిందని సీజేపీ ఆరోపించింది. ఇది యువతను, బాధితుల కుటుంబాలను వంచించడమేనని పార్టీ తన ప్రకటనలో పేర్కొంది. తమ సహనాన్ని బలహీనతగా భావించవద్దని, ప్రభుత్వ వైఖరి కారణంగానే తాము మళ్లీ రోడ్డెక్కాల్సి వస్తోందని హెచ్చరించింది.ఆగస్టు 18న సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా కూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వలేదని సీజేపీ గుర్తుచేసింది. దేశవ్యాప్తంగా నమోదైన ఎఫ్ఐఆర్‌ల జాబితాను అందిస్తే, వాటిని రద్దు చేసే అంశాన్ని పరిశీలిస్తామని కోర్టు పేర్కొన్నప్పటికీ, ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాలేదని తెలిపింది. ఇప్పటికీ ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి లిఖితపూర్వక హామీ అందలేదని వివరించింది. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థులు, యువత, సామాన్య ప్రజలు శాంతియుతంగా, పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సీజేపీ విజ్ఞప్తి చేసింది. "ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి" అనేదే తమ ప్రధాన డిమాండ్ అని ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

# కౌలు రైతుల గుర్తింపుపై సీఎంతో చర్చించి నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

సోమవారం భట్టిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.."కౌలు రైతుల గుర్తింపును తక్షణం అమలు చేయడం కాంగ్రెస్ పార్టీ నైతిక బాధ్యత. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2011 కౌలు రైతు చట్టాన్ని అమలు చేయడం లేదా ప్రారంభించాల్సి ఉన్నా..రెండున్నరేళ్లుగా దానిని అమలు చేయలేదు. కౌలు రైతుల్లో 90% పైగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలే ఉన్నారు. ప్రభుత్వం నుంచి సాయం అందక ఇబ్బందులు పడుతున్నారని సర్వేలో తేలింది. తక్షణమే కౌలు రైతులకు గుర్తింపునిచ్చి వాళ్లకు సబ్సిడీ, పంట రుణాలు, పంట అమ్ముకునేందుకు అనుమతి, పంట నష్టపరిహారం అందేలా చూడాలి" అని కోరారు. దీనిపై భట్టి మాట్లాడుతూ..సీఎంతో చర్చించి కౌలు రైతుల గుర్తింపు త్వరలోనే మొదలయ్యేందుకు ప్రయత్నిస్తాను" అని తెలిపారు.

# 22ఏపై ప్రతిపక్షాలది తప్పుడు ప్రచారం.. ఎవరూ భయపడాల్సిన పనిలేదు

- మొదటి పేజి తరువాయి

నిజమైన సమస్యలను 24 గంటల్లోగా పరిష్కరిస్తామని పొంగులేటి తెలిపారు.22ఏ సమస్య ముఖ్యంగా హైదరాబాద్ ప్రధాన ప్రాంతాల్లో జఠిలంగా ఉందని, అధికారులతో సమీక్షలు చేస్తున్నామని అన్నారు. 22ఏ సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ఉచిత సేవా నంబర్‌కు 1,162 కాల్స్ వచ్చాయని తెలిపారు. జిల్లాల వారీగా వచ్చిన కాల్స్‌ను ఆయా జిల్లా కలెక్టర్లకు పంపించి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. 22ఏ కారణంగా రిజిస్ట్రేషన్లు ఆగితే, అవి నిజమైన సమస్యలైతే 24 గంటల్లో పరిష్కరిస్తామని చెప్పారు.ఎక్కడైనా పరిష్కారం కాని సమస్యలను త్వరితగతి న్యాయస్థానం ద్వారా వేగంగా పరిష్కరిస్తామన్నారు మంత్రి పొంగులేటి. గడిచిన వారం రోజులుగా అధికారులు 24 గంటలు శ్రమించి సమస్య పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు.

తప్పుడు పత్రాలతో వచ్చి రిజిస్ట్రేషన్ చేయమంటే కేసు నమోదు చేస్తామని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. కొందరు దొంగ జీవోలు సృష్టించి గందరగోళం సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఏవైనా లేఅవుట్లు, ఎత్తైన భవనాలకు కోర్టు అనుమతి ఇస్తే, అదే విషయాన్ని పేర్కొంటామని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం సమయం కేటాయించుకున్న 98 శాతం దరఖాస్తులను పరిష్కరించామని చెప్పారు. 22ఏ పరిధిలో సడలింపు కింద వచ్చిన వాటిని కూడా పరిష్కరించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

# ఉద్యోగాలు భర్తీ చేయకుండా రిజర్వేషన్లకు ఎసరు

- మొదటి పేజి తరువాయి

రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం లేకుండానే రిజర్వేషన్లను అంతం చేసేందుకు ప్రభుత్వం ఈ మార్గాన్ని ఎంచుకుందని ఆయన మండిపడ్డారు.

ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఖర్గే కొన్ని కీలక గణాంకాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, 2015లో కేంద్ర ప్రభుత్వంలో 4.21 లక్షల పోస్టులు ఖాళీగా ఉండగా, 2024 నాటికి ఆ సంఖ్య 8.24 లక్షలకు చేరింది. ప్రస్తుతం రైల్వే శాఖలో 2.40 లక్షలు, రక్షణ శాఖలో 2.41 లక్షలు, హోం మంత్రిత్వ శాఖలో 1.10 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, శాశ్వత ఉద్యోగాలను కాంట్రాక్టు ఉద్యోగాలుగా మార్చడం ద్వారా రిజర్వేషన్ ఫలాలను దెబ్బతీస్తున్నారని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలలో 5.1 లక్షల శాశ్వత ఉద్యోగాలను తొలగించారని, అదే సమయంలో కాంట్రాక్టు కార్మికుల వాటా 19 శాతం నుంచి 49 శాతానికి పెరిగిందని వివరించారు. "రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం లేదు... రిజర్వేషన్లు ఉన్న ఉద్యోగాలను తొలగిస్తే చాలు" అంటూ ఆయన తన పోస్టులో ప్రభుత్వాన్ని ఎండగట్టారు.

# రాజకీయ సన్యాసం ప్రసక్తే లేదు

తాను రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. బీజేపీని అధికార పీఠం నుంచి దించే వరకు తన పోరాటం ఆగదని ఆమె తేల్చిచెప్పారు. సోమవారం ఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన నాలుగు నెలల్లోనే బీజేపీ అసలు స్వరూపం ప్రజలకు అర్థమైందని ఆమె పేర్కొన్నారు. ఎన్ఆర్‌సీ అమలు చేసేందుకే కేంద్ర ప్రభుత్వం జనగణనను ఒక సాకుగా వాడుకుంటోందని ఆరోపించారు. జనగణన దరఖాస్తులపై సంతకాలు చేసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 'అన్నపూర్ణ భండార్' పథకం కింద ఆర్థిక సాయం అందడంలో జాప్యం జరుగుతోందని, అనర్హత సాకుతో లబ్ధిదారుల సంఖ్యను కుదించడం ఎన్నికల వాగ్దానాలను ఉల్లంఘించడమేనని ఆమె విమర్శించారు.ఇటీవల

జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ, వామపక్ష విద్యార్థి సంఘాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణల వెనుక బీజేపీ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. క్యాంపస్‌లలో హింసను ప్రేరేపిస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా లక్షలాది మంది అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని, వారి పేర్లను తిరిగి చేర్చేందుకు అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మమతా బెనర్జీ స్పష్టం చేశారు.

# విజయ్ నిర్ణయం.. ఇతర రాష్ట్రాలకు జాక్‌పాట్

- మొదటి పేజి తరువాయి

పోటీ రాష్ట్రాలకు జాక్‌పాట్ లాంటిదేనని వ్యాఖ్యానించారు. "పరందూర్ విమానాశ్రయం విషయంలో దూరదృష్టి, ప్రణాళిక, సంప్రదింపులు లేకుండా తీసుకున్న నిర్ణయం రాష్ట్ర అభివృద్ధిని కొన్నేళ్లు వెనక్కి నెట్టేస్తుంది. యువత ఉపాధి కలలను దెబ్బతీస్తుంది. అసెంబ్లీలో చర్చకు అవకాశం ఇవ్వకుండా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఆందోళనకరం. ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల నుంచి ఆటోమొబైల్స్ వరకు అన్ని రంగాల్లో ముందున్న తమిళనాడుకు ఈ విమానాశ్రయం ఎంతో అవసరం. అన్ని ప్రత్యామ్నాయాలను విశ్లేషించిన అనంతరమే పరందూర్ ప్రాంతాన్ని ఎంపిక చేశాం. మరోసారి అధికారంలోకి వచ్చాక పనులను వేగవంతం చేయాలని ప్రణాళికలు రూపొందించాం. ఇప్పుడు కొత్త ప్రభుత్వం మళ్లీ మొదటినుంచి ఈ ప్రక్రియ ప్రారంభిస్తే.. రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుంది' అని స్టాలిన్ విమర్శించారు.

**గ్రాము బంగారు ఉంగరం తయారీ ఖర్చు 'పైసా'**

పరందూర్ విమానాశ్రయ ప్రాజెక్టును విరమించుకుంటున్నట్లు అంతకుముందు సీఎం విజయ్ (ఎఅయిఖఎ) అసెంబ్లీలో ప్రకటించారు. అభివృద్ధికి తమ ప్రభుత్వం వ్యతిరేకం కాదని పేర్కొంటూ.. ఈ ఎయిర్‌పోర్టు కోసం ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తిస్తామని తెలిపారు. "ఈ ప్రాజెక్టు కోసం ఎంపిక చేసిన ప్రాంతంలో దాదాపు 55 శాతం జలాశయాలు, చిత్తడి నేలలతో నిండి ఉంది. దీనివల్ల రన్‌వే కార్యకలాపాలపై ప్రభావం పడుతుంది. పైగా వరదల ప్రమాదం పొంచి ఉంది. ప్రజావ్యతిరేకత లేని చోట, నిపుణుల ఆధ్వర్యంలో సమగ్ర అధ్యయనాల అనంతరం కొత్త స్థలాన్ని ఖరారు చేస్తాం" అని చెప్పారు.

# కెనడా దిగుమతులపై 50 శాతం సుంకాలు.. ట్రంప్ సంచలన నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

2027 జనవరి 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు.తమ దేశ వ్యవసాయ ఉత్పత్తులపై కెనడా అధిక సుంకాలను విధిస్తోందని, దీనివల్ల అమెరికా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ట్రంప్ ఆరోపించారు. కెనడా వైఖరి కారణంగానే తమకు 60 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఏర్పడిందని ఆయన మండిపడ్డారు. ఇకపై కెనడాను ప్రత్యేక దేశంగా పరిగణించబోమని, వాణిజ్య వ్యవహారాల్లో ఆ దేశంతో కలిసి ముందుకు సాగడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు.

కెనడా వాణిజ్యంలో 95 శాతం వాటా అమెరికాతోనే ముడిపడి ఉందని, తమతోనే ఆ దేశానికి అత్యధిక అవసరం ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, అమెరికాలో తయారైన వస్తువులకు మాత్రం ఈ సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందని ఆయన వెల్లడించారు.

ఇరు దేశాల మధ్య ఇటీవల జరిగిన వాణిజ్య చర్చలు విఫలమవ్వడంతోనే ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ట్రంప్ నిర్ణయంపై కెనడా ప్రధాని మార్క్ కార్నీ తీవ్రంగా స్పందించారు. అమెరికాపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సుంకాలు సెప్టెంబర్ 8 నుంచే అమల్లోకి వస్తాయని ఆయన వెల్లడించారు. ఇప్పటికే కెనడాకు చెందిన 20 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులపై అమెరికా 50 శాతం సుంకాలను విధించిన నేపథ్యంలో, తాజా పరిణామాలతో ఇరు దేశాల మధ్య వాణిజ్య పోరు మరింత ముదిరే అవకాశం ఉంది.

పెన్ పవర్
తెలంగాణ రౌండప్

# లంచం తీసుకుంటూ ..
## ఏసీబీకి అడ్డంగా చిక్కిన ఆర్ఐ, జీపీవో



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో అవినీతి అధికారుల భరతం పడుతోంది ఏసీబీ. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం సామాన్యుల దగ్గర జలగల్లా పట్టి పీడిస్తున్న అవినీతి తిమింగలాల ఆటకట్టిస్తోంది. పక్కా సమాచారంతో నిఘా వేసి లంచాలు తీసుకుంటున్న ప్రభుత్వ అధికారులను కటకటాల్లోకి నెడుతోంది. లేటెస్ట్ గా ఆగస్టు 24న యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడుల్లో లంచం తీసుకుంటూ అడ్డంగా చిక్కారు ఆర్ఐ పూర్ణ చందర్ రావు, జీపీవో అహ్మద్. భూమి పౌతి కోసం రూ.20 వేల లంచం డిమాండ్ చేశారు జీపీవో, ఆర్ఐ. అయితే లంచం ఇవ్వలేనని చెప్పడంతో బాధితుడిపై ఒత్తిడి చేశారు. దీంతో లంచం ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు బాధితుడు బుడిగ మహేష్. రెండు రోజులుగా నిఘా పెట్టిన ఏసీబీ అధికారులు పక్కా సమాచారంతో రూ. 14 వేలు తీసుకుంటుండగా జీపీఓ, ఆర్ఐలను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



# గ్లోబల్ సమ్మిట్ కోసం వెళుతుంటే.. బీజేపీ పెట్టుబడులు అడ్డుకుంటుంది

**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా పర్యటన వెనక కారణాలు ఏంటీ అనేది కేంద్రానికి ముందే తెలుసు అని.. 2026 డిసెంబర్ నెలలో తెలంగాణలో జరిగే గ్లోబల్ సమ్మిట్ లో పెట్టుబడులు పెట్టేందుకు.. అమెరికాలోని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించటానికి అమెరికా వెళ్లాలని షెడ్యూల్ ఫిక్స్ చేసుకున్నట్లు వెల్లడించారు సీఎం రేవంత్ రెడ్డి. నేను అమెరికాలోని ఆక్సఫర్డ్ వర్సిటీలో చదువుకున్నానని.. నాకు అక్కడి నుంచే ఆహ్వానం ఉందని.. స్పష్టమైన ఆహ్వానం ఉన్నా.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకోవటం ఏంటని ప్రశ్నించారు సీఎం రేవంత్ రెడ్డి.

అమెరికా పర్యటన వ్యక్తిగతమైనది కాదని.. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం.. వర్సిటీల ఏర్పాటు కోసం వెళుతుంటే.. కేంద్రం అడ్డుకోవటం అంటే.. ఇది తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అవమానంగా చెప్పుకొచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటనను అడ్డుకోవటం అంటే.. తెలంగాణ రాష్ట్రంపై బీజేపీకి ఎంత కక్ష, వివక్ష ఉందో అర్థం అవుతుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇంగ్లాండ్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. అమెరికా పర్యటనకు వెళ్లకుండా కేంద్రం ఆంక్షలు విధించటం అంటే.. తెలంగాణ

రాష్ట్రానికి జరిగిన నష్టం అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అధికారికంగా పర్యటన వివరాలు కేంద్రం దగ్గర ఉన్నాయని.. అన్నీ ముందే తెలుసు అని.. పర్యటన మధ్యలో అనుమతులు రద్దు చేయటం అనేది తెలంగాణపై కుట్రగా స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

- సిఎంసి వ్యాప్తంగా అధికారపార్టీ నాయకుల సిఫార్సుల పేరిట చర్యలకు దూరం..
- కుత్బుల్లాపూర్ జోనల్ పరిధిలోని కొంపల్లి నిజాంపేట్, దుండిగల్‌లో 100 శాతం..
- అక్రమ షెడ్లు మొదలుకొని, ప్రమాదకర అక్రమ నిర్మాణాలకు నాయకుల సిఫార్సులే..
- ఈ దందా వ్యవహారం మొత్తం డిప్యూటీ కమిషనర్‌లు, టౌన్‌ప్లానింగ్ కనుసన్నల్లోనే..?
- చర్యలు తీసుకోకుండా 'సిఎంసి కమిషనర్' ఆదేశాలు ఉన్నాయంటున్న అధికారులు..?
- కబ్జాదారుల కంటే అధికారుల బరితెగింపు ఎక్కువైందని స్థానికుల ఆరోపణలు..
- దుండిగల్-నిజాంపేట్ సర్కిల్‌ల వ్యాప్తంగా 98 శాతం జీరో సెట్‌బ్యాకులే..!
- సిఎంసి వ్యాప్తంగా సర్కిల్‌లపై దృష్టి సారించాలని కోరుతున్న స్థానికులు..


దెబ్బతిన్న అపార్ట్మెంట్‌ను కూల్చేస్తున్న హైడ్రా బుల్డోజర్లు..

# అంజయ్యనగర్‌లో ప్రమాదకర భవనాలపై..
# హైడ్రా కొరడా..!

మాదాపూర్ గచ్చిబౌలిలోని అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల అక్రమ నిర్మాణం కుప్పకూలడంతో.. హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది.. నిబంధనలకు తూట్లు పొడిచి నిర్మాణాలు చేపట్టిన వారికి ఇక తప్పించుకునే అవకాశం లేదని హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్ స్పష్టతను ఇచ్చారు.. చిన్నపాటి స్థలాల్లో భారీ భవనాలు నిర్మించడం, జలమార్గాల(నాలాలు)పై నిఘా మరింత కట్టుదిట్టం కానున్నట్లు అధికారులు పేర్కొన్నారు.. ఒక్క తప్పిదం ఎన్నో కుటుంబాలను ప్రమాదంలోకి నెట్టే పరిస్థితులకు అడ్డుకట్ట వేసేందుకు యంత్రాంగం నిర్ణయించింది.. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యంగా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలకు హైడ్రా సిద్ధమైంది..

సిఎంసి బ్యూరో, పెన్ పవర్, ఆగస్టు 24:



- సీఎంసీ అధికారులతోకలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..
- కాలువలు కబ్జాచేస్తే చర్యలు తప్పవు అక్రమ భవనాలు గుర్తిస్తే కూల్చివేతలే..!
- అనుమతులకు విరుద్ధంగా ఉన్న అక్రమ నిర్మాణాలపై కొరడా..
- ప్రమాదకర భవనాలతో ప్రాణాలకు ముప్పు ఉందన్న హైడ్రా కమిషనర్..
- కబ్జాదారులు స్వచ్ఛందంగా తొలగించు కోకపోతే హైడ్రా కఠిన చర్యలు..

-4లో

# పన్ను తగ్గించేందుకు రూ.50 వేల లంచం.. ఏసీబీ వలలో డీసీటీవో, సీనియర్ అసిస్టెంట్

**హైదరాబాద్ పెన్ పవర్:** నిర్మల్ జిల్లా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు పంజా విసిరారు. వ్యాపారిని లంచం డిమాండ్ చేసిన ఇద్దరు అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... నిర్మల్ జిల్లా కేంద్రంలోని వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో డిప్యూటీ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ గా పనిచేస్తున్న గోదావరి, సీనియర్ అసిస్టెంట్ మంత్రి సాయి కృష్ణ... ఓ స్థానిక వ్యాపారి పన్నును తగ్గించేందుకు రూ. 50 వేలు లంచం డిమాండ్ చేశారు.లంచం ఇవ్వడం ఇష్టం లేని ఆ బాధితుడు వెంటనే ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడులు నిర్వహించారు.వ్యాపారి నుండి డిసిటిఓ గోదావరి, సీనియర్ అసిస్టెంట్ మంత్రి సాయి కృష్ణ రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అధికారుల అక్రమ దందాలపై ఏసీబీ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ప్రియుడిని కాదన్నది.. కోట్లు కావాలన్నది..
## ఏడు పదుల వయసులో ఉన్న వ్యక్తిని యువతి వివాహం..



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రేమించిన ప్రియుడిని కాదని, కోట్ల ఆస్తి ఉన్న 69 ఏళ్ల వృద్ధుడిని ఓ యువతి వివాహం చేసుకున్న ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.కథనం ప్రకారం.. ఓ యువతి, యువకుడు కలిసి చదువుకుంటూ నాలుగేళ్లుగా ప్రేమించుకున్నారు. అయితే ఇటీవల సోషల్ మీడియా ద్వారా 69 ఏళ్ల అవివాహితుడితో యువతికి పరిచయం ఏర్పడింది. ఆయనకు ఉన్న విలాసవంతమైన బంగ్లాలు, ఖరీదైన కార్లు, కోట్లాది రూపాయల ఆస్తికి ఆకర్షితురాలైన యువతి.. అతడినే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంది.వయసులో భారీ వ్యత్యాసం ఉండటంతో కుటుంబ సభ్యులు తొలుత తీవ్రంగా వ్యతిరేకించారు. అయినప్పటికీ యువతి తన నిర్ణయాన్ని మార్చుకోకపోవడంతో చివరకు పెళ్లికి అంగీకరించారు.

**పెళ్లి మండపానికి ప్రియుడి ఎంట్రీ..**

వివాహం జరుగుతున్న సమయంలో నాలుగేళ్లుగా ప్రేమించిన యువకుడు కల్యాణ మండపానికి వచ్చి యువతిని ప్రశ్నించినట్లు కథనం. అయితే యువతి.. తనకు డబ్బు, విలాసవంతమైన జీవితం కావాలని, పేదరికంలో జీవించడం ఇష్టం లేదని స్పష్టం చేసినట్లు చెబుతున్నారు.ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. నిజమైన ప్రేమ కంటే డబ్బుకే ప్రాధాన్యం ఇవ్వడం సరైన నిర్ణయమా? లేక ఇది స్వార్థపూరిత ఆలోచనా? అంటూ చర్చించుకుంటున్నారు.



# సారంపల్లి మృతి పట్ల కేసీఆర్ సంతాపం

**రైతు సంఘం నేత సారంపల్లి మల్లారెడ్డి కన్నుమూత**

**గొప్ప రైతు ఉద్యమ నాయకుడని కేసీఆర్ కితాబు**

**ఆయన మరణం భారత రైతాంగ పోరాటాలకు తీరని లోటు అని వ్యాఖ్య**

**హైదరాబాద్ పెన్ పవర్:**అఖిలభారత రైతు సంఘం నేత, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సారంపల్లి మల్లారెడ్డి తన జీవితకాలమంతా రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నిబద్ధతతో పోరాటం చేసిన గొప్ప రైతు ఉద్యమ నాయకుడని కేసీఆర్ కొనియాడారు. ఆయన మరణం భారత రైతాంగ పోరాటాలకు తీరని లోటని పేర్కొన్నారు. మల్లారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

- సిఎంసి వ్యాప్తంగా అధికారపార్టీ నాయకుల సిఫార్సుల పేరిట చర్యలకు దూరం..
- కుత్బుల్లాపూర్ జోనల్ పరిధిలోని కొంపల్లి నిజాంపేట్, దుండిగల్‌లో 100 శాతం..
- అక్రమ షెడ్లు మొదలుకొని, ప్రమాదకర అక్రమ నిర్మాణాలకు నాయకుల సిఫార్సులే..
- ఈ దందా వ్యవహారం మొత్తం డిప్యూటీ కమిషనర్‌లు, టౌన్‌ప్లానింగ్ కనుసన్నల్లోనే..?
- చర్యలు తీసుకోకుండా 'సిఎంసి కమిషనర్' ఆదేశాలు ఉన్నాయంటున్న అధికారులు..?
- కబ్జాదారుల కంటే అధికారుల బరితెగింపు ఎక్కువైందని స్థానికుల ఆరోపణలు..
- దుండిగల్-నిజాంపేట్ సర్కిల్‌ల వ్యాప్తంగా 98 శాతం జీరో సెట్‌బ్యాకులే..!
- సిఎంసి వ్యాప్తంగా సర్కిల్‌లపై దృష్టి సారించాలని కోరుతున్న స్థానికులు..

మాదాపూర్ గచ్చిబౌలిలోని అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల అక్రమ నిర్మాణం కుప్పకూలడంతో.. హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది.. నిబంధనలకు తూట్లు పొడిచి నిర్మాణాలు చేపట్టిన వారికి ఇక తప్పించుకునే అవకాశం లేదని హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్ స్పష్టతను ఇచ్చారు.. చిన్నపాటి స్థలాల్లో భారీ భవనాలు నిర్మించడం, జలమార్గాల(నాలాలు)పై నిఘా మరింత కట్టుదిట్టం కానున్నట్లు అధికారులు పేర్కొన్నారు.. ఒక్క తప్పిదం ఎన్నో కుటుంబాలను ప్రమాదంలోకి నెట్టే పరిస్థితులకు అడ్డుకట్ట వేసేందుకు యంత్రాంగం నిర్ణయించింది.. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యంగా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలకు హైడ్రా సిద్ధమైంది..

సిఎంసి బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 24:

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో కుప్పకూలిన ఘటన, కొందరు అవినీతి అధికారులకు గుణపాఠం కావాలి.. హైదరాబాద్ మహానగరం వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఈ ఘటనపై సిఎంసి పరిధిలో వసూళ్ళ దందాకు పాల్పడుతున్న అధికారులపై, సిఎంసి కమిషనర్ శ్రీజన దృష్టి సారించి చర్యలు చేపడతారో, లేక రాజకీయ నాయకుల పలుకుబడి, సిఫార్సులకు ప్రాధాన్యత ఇచ్చి, అంజయ్య నగర్ తరహా అక్రమ భవన నిర్మాణాలను ప్రోత్సహిస్తారో వేచి చూడాలి.. మరోవైపు నిర్మాణ సమయంలోనే నిబంధనలను కఠినంగా అమలు చేయాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిఫార్సుల సాకుతో, అక్రమార్కులకు వెన్నంటి సహకరించే కరప్షన్ అధికారులకు ఈ ఘటన ఒక గుణపాఠం కావాలని పలువురు ఆరోపిస్తున్నారు..

దెబ్బతిన్న అపార్ట్మెంట్‌ను కూల్చేస్తున్న హైడ్రా బుల్డోజర్‌లు..




# అంజయ్యనగర్‌లో ప్రమాదకర భవనాలపై..
# హైడ్రా కొరడా..!

- మొన్నటి 7 అంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనతో అప్రమత్తమైన హైడ్రా..!
- ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు..!

గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రెస్‌మీట్..



## వరద కాలువ ఆక్రమణతో నిర్మాణాలు..

అంజయ్యనగర్‌లోని కొన్ని భవనాలు అత్యంత ప్రమాదకరంగా చిన్న విస్తీర్ణంలో నిర్మించడం తోపాటు వరద కాలువను కూడా ఆక్రమించి నిర్మించినట్లు హైడ్రా కమిషనర్ పేర్కొన్నారు.. కేవలం 50 గజాల స్థలంలో ఏడెనిమిది అంతస్తుల భవనాలు నిర్మించడం వల్ల నిర్మాణాలు దృఢత్వం కోల్పోయి, పటిష్టతపై తీవ్ర ప్రభావం పడిందన్నారు.. అనుమతులు తీసుకున్న మేరకు కేవలం రెండు అంతస్తుల నిర్మాణానికి సరిపోయేలా పిల్లర్లు, పునాదులు ఏర్పాటు చేసి, వాటిపైన అదనంగా ఏడఅంతస్తుల వరకు నిర్మించడంతో భవన సామర్థ్యానికి మించి భారం పడిన పరిస్థితి ఏర్పడిందని హైడ్రా కమిషనర్ పేర్కొన్నారు..

- సీఎంసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్..
- కాలువలు కబ్జాచేస్తే చర్యలు తప్పవు అక్రమ భవనాలు గుర్తిస్తే కూల్చివేతలే..!
- అనుమతులకు విరుద్ధంగా ఉన్న అక్రమ నిర్మాణాలపై కొరడా..
- ప్రమాదకర భవనాలతో ప్రాణాలకు ముప్పు ఉందన్న హైడ్రా కమిషనర్..
- కబ్జాదారులు స్వచ్ఛందంగా తొలగించు కోకపోతే హైడ్రా కఠిన చర్యలు..

శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో ప్రమాదకరంగా మారిన భవనాలపై హైడ్రా అధికారులు చర్యలు ముమ్మరం చేశారు.. ఎప్పుడు ఏ భవనం కూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.. హైడ్రా, సిఎంసి, అధికారులు సంయుక్తంగా ముందస్తు చర్యలకు నడుంబిగించారు.. అక్రమ నిర్మాణాల కారణంగా ప్రాణనష్టం వాటిల్లకుండా నివారించడమే లక్ష్యంగా ప్రమాదకర నిర్మాణాలను గుర్తించి తొలగిస్తున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం మీడియాతో మాట్లాడారు.. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్‌తో కలిసి సోమవారం అంజయ్యనగర్‌లో హైడ్రా కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇటీవల కుప్పకూలిన ఏడు అంతస్తుల భవన పక్కనే ప్రమాదకరంగా మారిన మరో ఏడు అంతస్తుల భవనం తొలగింపు పనులను పరిశీలించారు.. సీఎంసీ--హైడ్రా సంయుక్త ఆధ్వర్యంలో దెబ్బతిన్న భవనం తొలగింపు పనులు ఆదివారం ప్రారంభమై సోమవారం కూడా కొనసాగాయి..

## మరికొన్ని భవనాలపై కూడా ఫిర్యాదులు..

అంజయ్యనగర్‌లో మరికొన్ని భవనాలు కూడా ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు సీఎంసీ--హైడ్రా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టిభవనాల పరిస్థితిని అంచనా వేసిన తర్వాతే అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ప్రాణనష్టం సంభవించిన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా, ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి నియంత్రించడమే లక్ష్యమని తెలిపారు.. ప్రమాదకరంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి అవసరమైన చోట తొలగింపు చర్యలు చేపడతామని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. అంజయ్యనగర్ ఘటనతో అక్రమ నిర్మాణాలు, వరద కాలువల ఆక్రమణలు, అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తుల నిర్మాణాలపై వరుస చర్యలు చేపట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది..

ఒకవైపు కూల్చివేతలు.. మరోవైపు కూల్చివేసిన శకలాలు తొలగింపు..






కూల్చివేతలు పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్..

## నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై చర్యలు..

అనుమతులు లేకుండా, నిర్మాణ నిబంధనలు ఉల్లంఘించిన భవన నిర్మాణాల కారణంగా పక్కనే ఉన్న ఇతర అపార్ట్‌మెంట్లు, భవనాలకు ప్రమాదం ఏర్పడకుండా, ముందస్తు చర్యలు తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు.. ప్రమాదకర భవనాలను తొలగించే సమయంలో చుట్టుపక్కల నిర్మాణాలకు ఎలాంటి నష్టం కలగకుండా అత్యంత జాగ్రత్తగా పనులు చేపడుతున్నామని తెలిపారు.. దెబ్బతిన్న భవనం చుట్టుపక్కల నివసిస్తున్న వారిని ముందస్తుగా ఖాళీ చేయించామని, హైడ్రా కమిషనర్ తెలిపారు.. తొలగింపు పనుల్లో జాప్యం జరుగుతున్నట్లు కనిపించినప్పటికీ, పక్కనే ఉన్న భవనాలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా శాస్త్రీయంగా, జాగ్రత్తగా కూల్చివేతలు చేపట్టాల్సి రావడంతో సమయం పడుతోందని వివరించారు..

# ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 1000 ముక్కలను నాటాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**
నేడు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 1000 ముక్కలను నాటాలని కలెక్టర్ కె. హైమావతి అధికారుల ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షం కురుస్తుందని మరో రెండు, మూడు రోజులు కంటిన్యూగా వర్షం పడే అవకాశం ఉన్నందున మొక్కలు నాటడానికి ఇది సరైన సమయమని అన్నారు. జిల్లాలోవనమహోత్సవం కార్యక్రమం ద్వారా 17 లక్షల 68 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అన్నారు. ఇప్పటికే మొక్కలు నాటడానికి 2 లక్షల పైగా గుంతలు త్రవ్వి సిద్ధంగా ఉంచడంజరిగిందని, మిగతా గుంతలు తవ్వి మొక్కలు నాటి జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ లతోపాటు అని మున్సిపాలిటీలలో నిర్దేశిత మీద మొక్కలు నాటాలని, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ఇరిగేషన్ శాఖ ఖాళీ భూములలో మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అధికారులను, ప్రజలనుఇన్వాల్వ్ చేస్తూ శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు నాటాలని, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.అదేవిధంగా వర్షాలు కురుస్తున్నందున దోమలు పెరిగే అవకాశం ఉన్నందనిఅన్ని రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో రేపు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో గల 780 మంది టీబీ
పేషెంట్స్ మెడిసిన్స్ వాడడంపై వైద్య శాఖ అధికారులతో రివ్యూ చేయాలని అన్నారు.సెన్సెస్ 2027 కు సంబంధించి వివిధ శాఖలకు ప్రొఫార్మా అందించడం జరిగిందని ఆ ప్రొఫార్మర్ ప్రకారం వివరాలుఅందించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం మండల స్థాయి అధికారులు,మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మెగా ప్లాంటేషన్ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244

## గన్నవరంలో ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం

**హైదరాబాద్ పెన్ పవర్:** : గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న భారత ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్. రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, బోడే ప్రసాద్, వర్ల కుమార్ రాజా, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పాల్గోన్నారు. తరువాత ఉప రాష్ట్రపతి గన్నవరం నుంచి నూజివీడు నియోజకవర్గం ముసునూరు బయలుదేరారు.

## తీజ్ ఉత్సవాలలో పాల్గొన్న డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్

**హైదరాబాద్ పెన్ పవర్:** నరసింహుల పేట మండలం గ్యామ తండా, బస్తారం తండా పలు గ్రామపంచాయతీలో అంగరంగ వైభవంగా జరుగుతున్న బంజారాల తీజ్ పండుగలో పాల్గొన్న అనిల్ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల సంస్కృతి సంప్రదాయాలను నిలువెత్తు నిదర్శనం తీజ్ పండుగ ఈ పండుగని తొమ్మిది రోజులు ఆకుకూరలు తింటూ నిష్టతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవడంతోపాటు పాడిపంటలు సమృద్ధిగా పండి సుఖ సంతోషాలతో కలిసిమెలిసి ఐక్యతకు నిదర్శనంగా తీజ్ పండుగ నిలుస్తుంది అని అనిల్ నాయక్ చెప్పారు.

## పెద్దపల్లిలోఎన్ఐఏ సోదాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** రామగుండం, అయోధ్యనగర్లో అనుమానిత ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయనే అనుమానంతో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు ఓ ఇంట్లో సోదాలు నిర్వహించారు. అనుమానితుడిని అధికారులు విచారించి కీలక సమాచారాన్ని సేకరించినట్లు సమాచారం ఎన్ఐఏ బృందానికి స్థానిక పోలీసులు సహకరించారు.. తదుపరి వివరాలు తెలియాల్సి ఉంది.

## సైదాబాద్ స్టీల్ బ్రిడ్జ్‌కు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేరు పెట్టాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** మలక్‌పేట్ వాసులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకుల డిమాండ్
సైదాబాద్ స్టీల్ బ్రిడ్జ్‌కు బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ ఫ్లోర్ లీడర్ స్వర్గీయ సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేరు పెట్టాలని మలక్‌పేట్ వాసులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఆయన అభిమానులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల కోసం సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు. "అన్నా అని పిలిస్తే 'నేనున్నా' అంటూ ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచిన మహానుభావుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ఆయన చేసిన సేవలకు గుర్తుగా సైదాబాద్ స్టీల్ బ్రిడ్జ్‌కు ఆయన పేరు పెట్టాలి" అని మలక్‌పేట్ వాసులు కోరారు. పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను భావితరాలు గుర్తుంచుకునేలా ప్రభుత్వం తక్షణమే సైదాబాద్ స్టీల్ బ్రిడ్జ్‌కు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేరు పెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మందుబాబుల ఘర్షణ...ఇకరికి గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** చిలకలపూడి రైల్వే గేట్ సమీపంలో ఉన్న బార్ లో మందు బాబులు వీరంగం సృష్టించారు. ఇద్దరు వ్యక్తుఉ ఒకరి పై ఒకరు దాడి చేసుకున్నారు. కనుముడి నాగరాజు అనే వ్యక్తి పై వేముల మహేష్ దాడి చేసాడు. గాయాపడిన నాగరాజును మెరుగైన చికిత్స కోసం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రి నుండి విజయవాడ ఆసుపత్రి కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నవ కంటోన్మెంట్ నిర్మాణం లో భాగంగా క్లీన్ కంటోన్మెంట్ మిషన్:

### బోర్డు సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్

**హైదరాబాద్ పెన్ పవర్:** కంటోన్మెంట్ బోర్డు జనరల్ బాడీ సమావేశం ఈరోజు బోర్డు కార్యాలయంలో బ్రిగేడియర్ రాజీవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని కంటోన్మెంట్ అభివృద్ధికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. తాను నియోజకవర్గంలో నవ కంటోన్మెంట్ నిర్మాణ బాట చేపట్టి పలు సమస్యలను గుర్తించానని, ముఖ్యంగా బోర్డు పరిధిలోని అన్ని వార్డులలో ఎక్కడికక్కడ చెత్తతో నిండి దుర్గంధం వెదజల్లి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వెంటనే క్లీన్ కంటోన్మెంట్ లక్ష్యంగా మిషన్ చేపట్టాలని సూచించారు.బ్రిగేడియర్, సి ఇ ఓ, నామినేటెడ్ మెంబర్ లు కూడా ఎమ్మెల్యే సూచనతో ఏకీభవించి వెంటనే క్లీన్ కంటోన్మెంట్ మిషన్ చేపడదామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి ఖ్రూఎజ ల నిర్మాణానికి 6 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, రెండు చోట్ల చీూజ లు కూడా బోర్డు మంజూరు చేసిందని, మిగిలిన వాటికి కూడా చీూజ లను త్వరగా ఇస్తే వాటి నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తామని చెప్పారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా సమకూరిన 303 కోట్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భూములకు మరో 35 కోట్ల రూపాయలను ఇస్తుందని వాటితో నియోజకవర్గంలో నాలాలు, డ్రైనేజీలను అభివృద్ధి చేసి కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని బోర్డు సమావేశంలో చెప్పారు. ఈ సమావేశంలో సి ఇ ఓ అరవింద్ కుమార్ ద్వివేది, నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద, బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ స్టేషన్ ప్రయాణికులకు వరల్డ్ క్లాస్ ఫెసిలిటీస్

**హైదరాబాద్, ఆగస్టు 24, పెన్ పవర్:**
సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రూ.714.73 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టును ఎయిర్‌పోర్ట్ తరహా ప్రపంచస్థాయి సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నారు. పనులు పూర్తయిన తర్వాత డిసెంబర్ నుంచి ప్రయాణికులకు ఆధునిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం రోజుకు సుమారు 1.5 లక్షల మంది ప్రయాణికులు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారు. రోజూ దాదాపు 180 రైళ్లు ఈ స్టేషన్‌కు వచ్చి వెళ్తున్నాయి. ఆధునీకరణ తర్వాత ప్రయాణికుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండటంతో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను రూపొందిస్తున్నారు.స్టేషన్ పునరాభివృద్ధిలో భాగంగా పార్కింగ్ సదుపాయాలపైనా ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో ఈవీ ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రయాణికులు తమ వాహనాలను పార్క్ చేయడంతో పాటు ఛార్జింగ్ చేసుకునేలా పార్కింగ్ ప్రాంతాల్లోనే ప్రత్యేక మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. బోయిగూడ వైపు బేస్‌మెంట్ పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాంతంలోనే 120 ఈవీ ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రానున్నాయి. వీటిలో 100 పాయింట్లు నాలుగు చక్రాల ఎలక్ట్రిక్ వాహనాల కోసం, మరో 20 పాయింట్లు ద్విచక్ర వాహనాల కోసం కేటాయించారు. దీంతో రైల్వే స్టేషన్‌కు కార్లు, బైక్‌లపై వచ్చే ప్రయాణికులకు ఒకేచోట పార్కింగ్‌తో పాటు ఛార్జింగ్ సదుపాయం లభించనుంది.మరోవైపు గణేశ్ టెంపుల్ వైపు మల్టీ లెవెల్ పార్కింగ్ సదుపాయాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో 80 ఈవీ ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. నాలుగు చక్రాల వాహనాల కోసం 60, ద్విచక్ర వాహనాల కోసం 20 ఛార్జింగ్ పాయింట్లు కేటాయించారు. బోయిగూడ, గణేశ్ టెంపుల్ పార్కింగ్ ప్రాంతాలను కలిపితే సికింద్రాబాద్ స్టేషన్ పరిసరాల్లోనే మొత్తం 200 ఈవీ ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రానున్నాయి. రైల్వే స్టేషన్ పునరాభివృద్ధిలో భాగంగా ప్రయాణికుల సౌకర్యాలతో పాటు పర్యావరణహిత రవాణాకు ప్రాధాన్యం ఇవ్వడం కూడా ఈ ప్రాజెక్టులోని ముఖ్యాంశంగా మారింది. భవిష్యత్‌లో పెరిగే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుగానే ఛార్జింగ్ మౌలిక వసతులను ఏర్పాటు చేయడం ద్వారా స్టేషన్ ప్రాంతాన్ని ఈవీ ఫ్రెండ్లీ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు.
భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన తొలి విమానం.. ప్రయాణికులకు గిఫ్ట్‌లుసికింద్రాబాద్‌తో పాటు నగరంలోని ఇతర రైల్వే స్టేషన్లలోనూ ఈవీ ఛార్జింగ్ సదుపాయాలను విస్తరిస్తున్నారు. హైటెక్ సిటీ, నెక్లెస్ రోడ్, ఫిరోజ్‌గూడ, సుచిత్ర సర్కిల్, నేరేడ్‌మెట్, హఫీజ్‌పేట్, బేగంపేట్, ఉమ్దానగర్, సీతాఫల్‌మండి స్టేషన్లలో కూడా ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. దీంతో రైల్వే ప్రయాణికులు తమ ఎలక్ట్రిక్ వాహనాలను ఛార్జ్ చేసుకునే అవకాశాలు నగరవ్యాప్తంగా పెరుగుతున్నాయి. సికింద్రాబాద్ స్టేషన్ ఆధునీకరణ పూర్తయిన తర్వాత రైళ్ల సంఖ్య, ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున పార్కింగ్, వాహన ఛార్జింగ్, ప్రయాణికుల నిర్వహణ వంటి అంశాలకు ఇప్పటి నుంచే ప్రాధాన్యం ఇవ్వడం కీలకంగా మారింది. ప్రపంచస్థాయి ప్రయాణికుల సౌకర్యాలతో పాటు భవిష్యత్ రవాణా అవసరాలకు అనుగుణంగా ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేయడమే ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

# 528.58 చదరపు అడుగుల్లో ఇందిరమ్మ ఇళ్లు

**హైదరాబాద్, ఆగస్టు 24, పెన్ పవర్:**
హైదరాబాద్ క్యూర్ పరిధిలో పేదల కోసం నిర్మించనున్న ఇందిరమ్మ టవర్లకు నిర్మాణ అనుమతుల ప్రక్రియ ప్రారంభమైంది. సీఎం రేవంత్‌రెడ్డి భూమిపూజ అనంతరం గృహ నిర్మాణ సంస్థ అధికారులు జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీలకు దరఖాస్తులు సమర్పించారు. ఆయా భూముల పత్రాలను చీఫ్ సిటీ ప్లానర్లు పరిశీలిస్తున్నారు. క్యూర్ పరిధిలో 16 ప్రాంతాల్లో తొమ్మిది, పది అంతస్తుల టవర్లుగా 7,680 ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఫ్లాట్ కామన్ ఏరియాతో కలిపి 528.58 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.హైదరాబాద్ క్యూర్ పరిధిలో పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ టవర్ల నిర్మాణ ప్రక్రియ వేగం పుంజుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ప్రాంతంలో భూమిపూజ నిర్వహించడంతో నిర్మాణానికి సంబంధించిన తదుపరి కార్యాచరణ ప్రారంభమైంది. ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి అవసరమైన అనుమతుల కోసం గృహ నిర్మాణ సంస్థ అధికారులు జీహెచ్ఎంసీ, సైబరాబాద్ నగరపాలక సంస్థ, మల్కాజిగిరి నగరపాలక సంస్థలకు దరఖాస్తులు సమర్పించారు.ప్రాజెక్టుకు సంబంధించిన భూముల యాజమాన్య హక్కులు, పత్రాలు, నిర్మాణ ప్రతిపాదనలను పరిశీలించి అనుమతులు జారీ చేయాలని ఆయా కార్పొరేషన్ల కమిషనర్లు టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు చీఫ్ సిటీ ప్లానర్లు ఆధ్వర్యంలో శుక్రవారం సంబంధిత పత్రాల పరిశీలన ప్రారంభమైంది. టవర్ల రూపంలో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించనున్నందున ఒక్కో టవర్‌కు విడిగా నిర్మాణ అనుమతులు మంజూరు చేసే విధానాన్ని అధికారులు అనుసరించనున్నారు.జీహెచ్ఎంసీ పరిధిలోని తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో 11 ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 10 ప్రాంతాల్లో 4,320 ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ పూర్తయింది. మరోవైపు సీఎంసీ పరిధిలోని నాలుగు, ఎంఎంసీ పరిధిలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన దరఖాస్తులు కూడా సమర్పించినట్లు అధికారులు తెలిపారు. అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు. భూముల అందుబాటు, నిర్మాణ అనుమతులు, సాంకేతిక పరిశీలనలు వంటి ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి పనులను దశలవారీగా ప్రారంభించనున్నారు.క్యూర్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో మొత్తం 16 ప్రాంతాల్లో 7,680 ఇళ్లను ప్రభుత్వం నిర్మించనుంది. వీటిని తొమ్మిది, పది అంతస్తుల టవర్ల రూపంలో నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ భూములను సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు. నియోజకవర్గాల వారీగా చూస్తే.. రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లిలో 480, మహేశ్వరం పరిధిలోని జల్‌పల్లిలో 480, ఖైరతాబాద్‌లో హకీంపేట్ దర్గా వద్ద 120, నాంపల్లిలోని రెడ్‌హిల్స్‌లో 360, అదే ప్రాంతంలోని నిలోఫర్ సమీపంలో 120, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాలనీ సమీపంలో 360, కార్వాన్‌లోని కుల్సుంపురలో 480, బహదూర్‌పురలోని నందిముస్లాయిగూడలో
480 ఇళ్లు నిర్మించనున్నారు.అలాగే సనత్‌నగర్ పాటిగడ్డలో 480, అంబర్‌పేట్ సిటీ పోలీస్ లైన్స్‌లో 480, మలక్‌పేట్ గడ్డిఅన్నారం ఆర్అండ్‌బీ క్వార్టర్స్‌లో 480, శేరిలింగంపల్లి రాయదుర్గంలో 480, ఇబ్రహీంపట్నం బండ్లగూడ ఎల్ఐజీ కాలనీ వద్ద 480, మల్కాజిగిరి కౌకూర్‌లో 480, కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీలో 480, మేడ్చల్ పోచారం ఎల్ఐజీ కాలనీలో 480, గాజులరామారంలో 480, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోయిన్‌పల్లిలో 140 ఇళ్లను నిర్మించనున్నట్లు ప్రణాళికలో ఉంది. డిజైన్ల ప్రకారం ఒక్కో ఫ్లాట్ సాధారణ ప్రాంతాలను కలుపుకొని 528.58 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగి ఉంటుంది. బహుళ అంతస్తుల టవర్లలో నిర్మించనున్న ఈ ఇళ్లలో ప్రాథమిక సౌకర్యాలు, కామన్ ఏరియాలను కూడా ప్రణాళికలో భాగంగా చేర్చారు.

# కేంద్రం ముందు మోకరిల్లి స్మార్ట్ మీటర్లు పెట్టే కుట్ర చేస్తున్న రేవంత్ సర్కార్

**స్మార్ట్ మీటర్ల ద్వారా ఫ్రీ కరెంట్, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే ఫ్రీ కరెంట్ ఎత్తివేసే కుట్ర**

**ఎట్టి పరిస్థితుల్లో స్మార్ట్ మీటర్లు పెడితే ఊరుకునేది లేదు**

**ప్రభుత్వాన్ని హెచ్చరించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్: కేంద్రం తెచ్చిన కొత్త పథకంపై సంతకం పెట్టి రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రయత్నం రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అరోపించారు. గతంలో రైతులను ఇబ్బంది పెట్టేలా చేసిన నల్ల చట్టాల్లో భాగంగా తేవాలనుకున్న స్మార్ట్ మీటర్లను మళ్లీ తేవాలని కేంద్రం చేస్తున్న కుట్రలకు రేవంత్ సర్కార్ మోకరిల్లింది. అదానీ వ్యాపారాన్ని ప్రోత్సహించేందుకు, ప్రజలకు నష్టం చేసేందుకు ఈ స్మార్ట్ మీటర్లను తెస్తున్నారని అన్నారు.దీనికి సంబంధించి ప్రజల మైండ్ వాష్ చేసేందుకు ఇటీవలే నెక్లెస్ రోడ్ లో డెమో కార్యక్రమం పెట్టారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ సీఎండీ కూడా స్మార్ట్ మీటర్లు తెస్తున్నామని చెప్పారు. గతంలో మనం ఈఆర్సీలో గొడవ చేస్తే రైతుల బావికాడ మోటార్లకు మీటర్లు పెట్టమని చెప్పారు . కానీ ఇప్పుడు ప్రతి ఇంటికి స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణలో ఇప్పుడున్నవన్నీ కూడా స్మార్ట్ మీటర్లే. కానీ కొత్తగా తేనున్న స్మార్ట్ మీటర్ల ద్వారా చాలా నష్టం ఉంటుంది. ఈ మీటర్ల పెడితే మనం ముందే ఫోన్ లో రీఛార్జ్ చేసుకున్నట్లు ప్రీ పెయిడ్ రీఛార్జ్ చేసుకోవాలి. దీని ద్వారా మనకు ఎప్పుడు రీఛార్జ్ అయిపోతే అప్పుడు కరెంట్ పోతుందని అన్నారు.
యూపీలో ఇదే విధంగా మీటర్లు పెడితే ఆ మీటర్లను తీసి ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ ఆఫీస్ లలో ప్రజలు వేసి వెళ్తున్నారు. పైగా స్మార్ట్ మీటర్ల కారణంగా ప్రభుత్వం ఇస్తామన్న 2 వందల యూనిట్ల ఫ్రీ కరెంట్ ఎత్తివేసే పరిస్థితి ఉంటుంది. సెలూన్లకు ఇచ్చే ఫ్రీ కరెంట్ కు కూడా ఇబ్బంది అవుతుంది. రేవంత్ రెడ్డి సర్కార్ కేంద్రం ముందు మోకరిల్లి తెలంగాణ ప్రజలకు నష్టం చేసే పనిచేస్తుంది. స్మార్ట్ మీటర్ల కారణంగా ఫ్రీ కరెంట్, సెలూన్లకు ఇచ్చే కరెంట్, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే సబ్సిడీ కరెంట్ ను ఎత్తివేసే ప్రమాదం ఉంది. కనుక ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ రక్షణ సేన ఇందుకు ఒప్పుకోదని హెచ్చరిస్తున్నాం. ముందు ఇప్పుడున్న మీటర్ల ద్వారానే 24 గంటల కరెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. ఆటిజన్లు, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేసి కరెంట్ సరఫరా బాగా ఉండేలా చూడాలి. ఎప్పుడు ప్రజల జేబులకు చిల్లు పెట్టే కార్యక్రమం కాకుండా వారికి మేలు చేసే పనిచేయాలి. స్మార్ట్ మీటర్లు పెట్టాలన్న ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# ఘనంగా వనభోజనాల మహోత్సవం




మాట్లాడుతున్న మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్



మున్నూరు కాపు అధ్యక్షుడిని సన్మానిస్తున్న కులస్తులు

**గార్ల, పెన్ పవర్, ఆగస్టు 24:** వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు కళకళలాడాలని ఆకాంక్షిస్తూ మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలోని కొత్త పోచారం గ్రామంలో మున్నూరు కాపు కులస్తుల ఆధ్వర్యంలో సోమవారం వనభోజనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కులస్తులంతా ఒకచోట చేరి సాంప్రదాయబద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించడంతో గ్రామంలో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ రమ్య నాగార్జున, మున్నూరు కాపు మండల అధ్యక్షులు నరెడ్ల సోమయ్య, బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనభోజనాలు వంటి కార్యక్రమాలు కులస్తుల మధ్య ఐక్యతను, ఆత్మీయతను పెంపొందించడంతో పాటు మన సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని అన్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు మంచి దిగుబడులు రావాలని, గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మున్నూరు కాపు కులస్తులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు అనంతరం సామూహికంగా వనభోజనాలు చేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి సందడి చేశారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు, చౌటం నరేష్, గంధం రవి, పసుపులేటి కొండల్ రావు, పసుపులేటి సుజిత్ నాగార్జున్, తూము మాధవరావు, పింగిలి గణేష్, ముత్యాల రమేష్, ఉపేందర్, పసుపులేటి ప్రదీప్, ఉమేష్, పోలిశెట్టి శివ, పింగళి శ్రీను, గంగారపు భాస్కర్, గణేష్ , భరత్, సుంకర సైదులు, శ్రీను, తాటికొండ వెంకటేశ్వర్లు, పూర్ణ , మల్లీశెట్టి లక్ష్మి నారాయణ, పెద్దలు, మహిళలు, యువకులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపిటిసి రమేష్ ను సన్మానిస్తున్న కులస్తులు

# నిస్వార్థ పోరాట యోధుడు సారంపల్లి మల్లారెడ్డి




నివాళులు అర్పిస్తున్న సిపిఎం పార్టీ నాయకులు

**గార్ల, పెన్ పవర్, ఆగస్టు 24:** నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు ప్రజలు, రైతులు, కార్మికుల సమస్యలపై ఉద్యమాలు చేసిన నిస్వార్థ పోరాటయోధుడు సారంపల్లి మల్లారెడ్డి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ రైతు సంఘం మండల అధ్యక్షులు గడ్డిపాటి రాజారావు లు అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన రైతు సంఘశీ జాతీయ నాయకులు, సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి సంతాపసభను స్థానిక వంగపతిరావు భవనంలో సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ దేశానికి వెన్నెముకగా నిలిచిన రైతంగ సమస్యల పట్ల మల్లారెడ్డి చేసిన పోరాటం మరువలేనిదని, ఆయన లేని లోటు రైతులకు, కార్మికులకు, ప్రజలకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సిపిఎం, రైతు సంఘాల నాయకులు ఎం నాగమణి, కె. ఈశ్వర్ లింగం, కె.రామకృష్ణ, ఎస్.కె మౌలానా, కే మహేశ్వరరావు,జి వీరభద్రం,ఎస్ కే బాజీ,టి నాగేశ్వరరావు, కోటయ్య ఉన్నారు.
జుఅన........


# కొండాను బైబై...తప్పదా

**వరంగల్, ఆగస్టు 24, పెన్ పవర్:**
కూతురు చేసిన వ్యాఖ్యలతో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తన పదవికి ఎసరు తెచ్చుకున్నారు. ఇప్పటికే పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ క్లారిటీ ఇచ్చేశారు. గతంలో తాను సురేఖను కాపాడానని .. ఇప్పుడు ఆ అవకాశం లేదని క్లారిటీ ఇచ్చారు. పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే ఎవరికైనా సరే ఇటువంటి పరిణామాలు ఎదురవుతాయని పేర్కొన్నారు. అనిరుద్ రెడ్డి.. రాజగోపాల్ రెడ్డి పరోక్షంగా మాట్లాడారని.. వారు నేరుగా ముఖ్యమంత్రి మీద ఆరోపణలు చేయలేదని మహేష్ కుమార్ గౌడ్ క్లారిటీ ఇచ్చారుకొండా సురేఖ భర్త మురళి భట్టి విక్రమార్కను కలవడానికి ప్రయత్నించారు. అయితే విక్రమార్క ఆయనకు అవకాశం ఇవ్వలేదు. దీనికి తోడు మంత్రులు అడ్లూరి లక్ష్మణ్.. ఇతర ఎమ్మెల్యేలు సురేఖ మీద తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రేవూరి ప్రకాష్ రెడ్డి అయితే ఏకంగా సురేఖ కూతుర్ని ఉద్దేశించి పిల్ల కాకి.. అని సంబోధించారు. ఈ ప్రకారం చూసుకుంటే కొండా సురేఖ పదవి ఊడిపోయే ప్రమాదం కనిపిస్తోంది.కొండ సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలు ఏకంగా ముఖ్యమంత్రిని ఉద్దేశించి కావడం.. అది కూడా ఆమె తీవ్రస్థాయిలో ముఖ్యమంత్రి నెత్తికి కళ్ళు ఎక్కాయని వ్యాఖ్యానించడం కలకలం రేపింది. సాధారణంగా ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని అంత దారుణంగా విమర్శించకూడదు. అలా మాట్లాడితే పరిణామాలు వేరే విధంగా ఉంటాయి. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం అధికంగా ఉంటుంది కాబట్టి.. కొండా సురేఖ ఇంకా పదవిలో ఉండగలుగుతున్నారు. ఒకవేళ భారత రాష్ట్ర సమితి లేదా భారతీయ జనతా పార్టీలో అయితే పరిణామం వేరే విధంగా ఉండేదని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.కొండా సురేఖ కుమార్తె మాట్లాడిన మాటలు కాంగ్రెస్ అధిష్టానం వరకు కూడా వెళ్లాయని.. ఈ సమయంలో సరైన క్రమశిక్షణ చర్యలు పాటించకపోతే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని ఇప్పటికే వేగులు అధిష్టానానికి చెప్పినట్టు తెలుస్తోంది. అందువల్లే మహేష్ కుమార్ గౌడ్ అధిష్టానం వైఖరిని తన మాటగా చెప్పారని.. సురేఖ పదవి కోల్పోవడం ఖాయమని తెలుస్తోంది.ఇటీవల కొండా సురేఖ మాజీ వ్యక్తిగత కార్యదర్శి సుమంత్ మీద ప్రభుత్వం కేసులు పెట్టింది. ఒక కాంట్రాక్టర్ విషయంలో సుమంత్ ఇష్టానుసారంగా వ్యవహరించారు. ఇనుప రాడ్డుతో ఆయనను కొట్టారు. ఈ వ్యవహారంలో కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు సుమంత్ మీద కేసు నమోదయింది. గతంలో సుమంత్ కోసం ఏకంగా సురేఖ కుమార్తె రంగంలోకి దిగింది. డబ్బుల వసూళ్లకు సంబంధించి సుమంత్ తమను ఇబ్బంది పడుతున్నారని సిమెంట్ కంపెనీల యజమానులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీంతో సుమంత్ ను విధుల నుంచి ప్రభుత్వం తొలగించింది. అతడిని అరెస్ట్ చేయడానికి ప్రయత్నిస్తే హోండా సురేఖ కుమార్తె అడ్డుకుంది.అప్పట్లోనే సురేఖ కుమార్తె రచ్చ రచ్చ చేసింది. చివరికి అప్పట్లో ప్రభుత్వం ఉన్న కొంత మంది మీద ఆమె ఆరోపణలు చేసింది. వాస్తవానికి అప్పట్లోనే ఆమె పదవి పోతుందని ప్రచారం జరిగింది.. దానికంటే ముందు సినీ నటుడు నాగార్జున కుటుంబం మీద సురేఖ తీవ్రస్థాయిలో విమర్శలు చేసింది. అప్పట్లో రేవంత్ ప్రభుత్వం ఆమెకు అండగా ఉంది. సురేఖ లేదా ఆమె కుమార్తె లేదా కొండా మురళి ప్రతిసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం.. పరిపాటిగా మారిపోవడంతో.. ఆమెను తప్పించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీనిపై క్లారిటీ రావాలంటే ఇంకా కొద్దిరోజులు సమయం పట్టి అవకాశం ఉంది.

# ములుగు జిల్లాలో సుడిగాలి బీభత్సం... నేలకూలిన 118 భారీ వృక్షాలు

**వరంగల్, ఆగస్టు 24, పెన్ పవర్:**
దట్టమైన అడవులకు ప్రసిద్ధి ములుగు జిల్లా. ఈ ప్రాంతంలో ప్రసిద్ధమైన సమ్మక్క సారలమ్మ.. బోగత జలపాతం.. గోదావరి నది ప్రవాహం.. ఇంకా అనేక రకాల ప్రకృతి ప్రసాదించిన వింతలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో దట్టమైన అడవులు ఉండడంతో జీవవైవిధ్యం కూడా అద్భుతంగా ఉంటుంది. ఇక్కడ ప్రకృతి రూపొందించిన అనేక వింతలు ఉన్నాయి. వాటిని చూసేందుకు ఏడాది పొడవునా పర్యాటకులు వస్తూనే ఉంటారు.దట్టమైన అడవులకు పేరుగాంచిన ములుగులో అసాధారణమైన విధ్వంసం కొనసాగుతోంది. ఇది పర్యావరణ శాస్త్రవేత్తలను.. స్థానికులను ఆందోళనకు గురిచేస్తుంది. ఇక్కడ వందల సంవత్సరాల నాటి మహావృక్షాలు కూడా క్షణాల్లో నేలమట్టమవుతున్నాయి. వరుసగా ఈ సంఘటనలు జరగడంతో అడవి స్వరూపం పూర్తిగా మారిపోతుంది. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో ఈ దారుణాలు రెండుసార్లు జరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో శాస్త్రీయ అధ్యయనం జరగాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు.సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం ఆగస్టు 31న తాడ్వాయి మండలం మేడారం అటవీ ప్రాంతంలో రాకాసి గాలులు వీచాయి. ఈ ప్రమాదంలో దాదాపు విస్తారమైన వృక్షాలు నేల కూలిపోయాయి. ఈ నష్టం నుంచి ఇంకా తేరుకోక ముందే, గత ఏడాది జూలై 28న మంగపేట మండలం కోమటిపల్లి పరిధిలో అడవుల్లో పెను విధ్వంసం జరిగింది. కొద్ది నిమిషాల పాటు భారీగా గాలి వీచింది. ఈ ప్రమాదంలో పెద్ద పెద్ద వృక్షాలు నేల కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి.ఇలా విధ్వంసం జరగడానికి టోర్నడో.. డౌన్ బర్స్ట్ కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఒకేసారి భారీగా గాలివీస్తే దానిని టోర్నడో అంటారు. క్యుములోనింబస్ మేఘాల నుంచి చల్లటి గాలి ఒకసారిగా అత్యంత వేగంతో భూమిని తాకడం.. అది నాలుగు దిశల విస్తరిస్తే దానిని డౌన్ బర్స్ట్ అని పిలుస్తుంటారు. ఇటువంటి వాటివల్లే ములుగు జిల్లాలో ముఖ్యంగా అటవీ ప్రాంతంలో ఈ స్థాయిలో విధ్వంసం జరుగుతోందని విశ్లేషకులు అంటున్నారు. అయితే వీటిపై పూర్తిగా క్లారిటీ రావాలంటే శాస్త్రీయ అధ్యయనం జరగాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గాలి వీచిన వేగం.. ప్రయాణించిన మార్గం.. నేల కూలిపోయిన వృక్షాల నమూనాలు.. డాప్లర్ రాడార్ సమాచారం వంటి ఆధారంగా వీటిని విశ్లేషించాల్సి ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే ఈ తరహా విపత్తుల వల్ల సహజ ఆవాసాలు పూర్తిగా నాశనం అవుతాయని.. పర్యావరణం దెబ్బతింటుందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి




దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీడీవో

**గార్ల, పెన్ పవర్, ఆగస్టు 24:** ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని బాధ్యతగా స్వీకరించి పరిష్కరించడమే ప్రజావాణి లక్ష్యమని ఎంపీడీవో మంగమ్మ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి దరఖాస్తులు అందజేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమం నిర్వహించగా గృహ నిర్మాణానికి సంబంధించి 5 దరఖాస్తులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి 1 పోలీస్ శాఖకు2 రెవెన్యూ శాఖకు 1 అటవీ శాఖకు సంబంధించి 2 మొత్తం 11 దరఖాస్తులు వచ్చినట్లు నోడల్ అధికారి ఎంపీడీవో మంగమ్మ తెలిపారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రతి దరఖాస్తు పై బాధ్యతగా స్పందించి సమస్యల పరిష్కారంలో అధికారులు జాప్యం లేకుండా చూడాలని ఆమె పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి 18 మంది మండల స్థాయి అధికారులు హాజరుకాగా మత్స్యశాఖ ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ విద్యుత్ శాఖ అధికారులు గైర్హాజరయ్యారు.

# తెలంగాణలో ఎయిర్‌పోర్టుకు నోటిఫికేషన్ జారీ

**అదిలాబాద్, ఆగస్టు 24, పెన్ పవర్:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రతిపాదిత ఎయిర్‌ఫీల్డ్ ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 2,069 ఎకరాలు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించగా.. తొలివిడతగా 160.32 ఎకరాలకు రెవెన్యూ శాఖ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. అర్లి-బి పరిధిలో 58 మంది రైతుల భూములు ఇందులో ఉన్నాయి. కచ్‌కంటి, టాక్లి ప్రాంతాల్లో మరికొంత భూమికి నోటిఫికేషన్ సిద్ధమవుతోంది. 60 రోజుల్లో అభ్యంతరాలు తెలపాలని అధికారులు సూచించారు.తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. వరంగల్ మామూనూరుతో పాటు రామగుండం, ఆదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్‌పోర్టును ప్రతిపాదించారు. ప్రస్తుతం వరంగల్ మామూనూరుతో పాటు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు నిర్మాణానికి సిద్ధమయ్యాయి. తాజాగా.. ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్ ఏర్పాటుకు మరో ముందడుగు పడింది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం 2069 ఎకరాలను సేకరించాలని డిసైడ్ కాగా.. తొలివిడతలో 160.32 ఎకరాల భూసేకరణకు రెవెన్యూ శాఖ తాజాగా ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేయటం ప్రాధాన్యం సంతరించుకుంది.ఆదిలాబాద్ గ్రామీణ మండలం అర్లి-బి గ్రామ పరిధిలోని 58 మంది రైతుల నుంచి సేకరించనున్న భూమి వివరాలను తాజా నోటిఫికేషన్‌లో పొందుపర్చారు. అదే మండలంలోని కచ్‌కంటి గ్రామ పరిధిలో 29.19 ఎకరాలతో పాటు టాక్లి గ్రామ శివారులోని మరో 5.20 ఎకరాల భూ సేకరణకు నోటిఫికేషన్ రెడీ చేస్తున్నట్లు ఆర్డీవో జగదీశ్వర్‌రావు వెల్లడించారు. నోటిఫికేషన్ జారీ అయిన తేదీ నుంచి మరో 60 రోజుల్లో ఎవైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా తెలపాల్సి ఉంటుందని అన్నదాతలకు సూచించారు. త్వరలోనే గ్రామసభలు నిర్వహించి పరిహారం విషయంలో అభిప్రాయ సేకరణ చేస్తామని వెల్లడించారు. కలెక్టర్ అనుమతి లేకుండా నోటిఫికేషన్‌లో పొందుపర్చిన భూములకు సంబంధించిన ఎలాంటి లావాదేవీలు, అభివృద్ధి, తాకట్టు వంటి పనులు చేపట్టవద్దని స్పష్టం చేశారు.కీలకమైన అనుకుంట, ఖానాపూర్ గ్రామ శివారులో సర్వే పూర్తి చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు ముందుగా మూతపడ్డ సీసీఐ భూములను సేకరిస్తారని ప్రచారం జరిగినా.. వాటి జోలికి వెళ్లడం లేదని అధికారులు చెప్పారు. దీంతో ఆ పరిశ్రమ తిరిగి తెరుచుకునే ఆశలు సజీవంగా ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. ఇదిలా ఉండగా.. ఆదిలాబాద్ పట్టణం నుంచి అనుకుంట మీదుగా వెళ్లే ప్రధాన దారిని కచ్‌కంటి గుండా మళ్లిస్తారన్న ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయా గ్రామస్థుల్లో కలవరం మట్నదలైంది. తాజాగా బెంగళూరు నుంచి వచ్చిన ఇండియన్ కోస్ట్ గార్డ్ సర్వీసు విభాగ బృందం ఏరియల్ సర్వే చేయడం.. దాంతో పాటుగా భూసేకరణ ప్రక్రియ ఊపందుకోవడం ప్రతిపాదిత ఎయిర్‌ఫీల్డ్ అభివృద్ధిపై ఆదిలాబాద్ జిల్లావాసుల్లో ఆసక్తి నెలకొంది. ఈ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే అన్ని విధాలుగానూ ఆదిలాబాద్ అభివృద్ధి చెందనుంది.

# సెక్రటేరియట్‌లో సోలార్ కార్ పార్కింగ్.. డిసెంబరులోగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 24, పెన్ పవర్:** తెలంగాణ సెక్రటేరియట్‌లో రూ.26.81 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న సోలార్ కార్ పార్కింగ్ వ్యవస్థ పనులను డిసెంబరు నాటికి పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉత్తర భాగంలో రెండు, దక్షిణంలో మూడు, పశ్చిమంలో ఒక వరుసగా సోలార్ ప్యానెళ్లతో షెడ్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ వ్యవస్థ ద్వారా సుమారు 90 వేల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసి, సెక్రటేరియట్ నెలవారీ విద్యుత్ బిల్లులో 16 శాతం వరకు ఆదా చేయవచ్చుని మంత్రి తెలిపారు. నార్కెట్‌పల్లి వంతెన పనులను కూడా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.తెలంగాణ సెక్రటేరియట్‌లో విద్యుత్ ఆదాతో పాటు పర్యావరణహిత మౌలిక వసతులను పెంచే దిశగా సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. రూ.26.81 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న సోలార్ కార్ పార్కింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయనుండగా.. ఈ పనులను ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేయాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సెక్రటేరియట్ ప్రాంగణంలోని కార్ పార్కింగ్ ప్రాంతాల్లో సోలార్ ప్యానెళ్లతో కూడిన షెడ్లను ఏర్పాటు చేయడం ద్వారా ఒకేసారి వాహనాల పార్కింగ్, విద్యుత్ ఉత్పత్తి జరిగేలా ఈ వ్యవస్థను రూపొందిస్తున్నారు.సెక్రటేరియట్‌లో శనివారం ఆర్అండ్‌బీ ఉన్నతాధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష నిర్వహించారు. సోలార్ కారు పార్కింగ్, సీఆర్ఐఎఫ్ పనులు, వివిధ వంతెనల నిర్మాణ పురోగతిపై అధికారులతో చర్చించారు. సోలార్ పార్కింగ్ ప్రాజెక్టు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా పనుల వేగాన్ని పెంచాలని సూచించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీ పడకుండా, సమన్వయంతో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. సోలార్ పార్కింగ్ వ్యవస్థ అందుబాటులోకి వస్తే సెక్రటేరియట్‌కు అవసరమైన విద్యుత్‌లో ఎక్కువ శాతం అక్కడే ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా సుమారు 90 వేల యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చునని మంత్రి వెల్లడించారు. ఫలితంగా సెక్రటేరియట్ నెలవారీ విద్యుత్ బిల్లులో దాదాపు 16 శాతం వరకు ఆదా అయ్యే ఛాన్సుందన్నారు. ప్రభుత్వ భవనాల్లో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచే చర్యల్లో భాగంగా ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.సెక్రటేరియట్ ఉత్తర భాగంలో రెండు వరుసలు, దక్షిణ భాగంలో మూడు వరుసలు, పశ్చిమ భాగంలో ఒక వరుసగా సోలార్ ప్యానెళ్లతో కూడిన కార్ పార్కింగ్ షెడ్లను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. అందుకు సంబంధించిన డిజైన్లు, నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. పార్కింగ్ సదుపాయం మెరుగుపడటంతో పాటు సౌర విద్యుత్ ఉత్పత్తి జరిగేలా నిర్మాణాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

## 22a జీవోను రద్దు చేయాలని లేదంటే అసెంబ్లీని నడవనీయం: హరీష్ రావు హెచ్చరిక

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ప్రభుత్వం వెంటనే 22ఖ జీవోను రద్దు చేయాలని లేదంటే అసెంబ్లీని నడవనీయమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బోడుప్పల్ లోని తిరుమల మీడోస్ కాలనీలో 22ఏ భూ బధితులతో హరీష్ రావు ముఖాముఖీ నిర్వహించారు.హరీష్ రావు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు ఈ జీవో వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కమిషన్ల కోసమే ఈ జీవోను ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలోకి తీసుకొచ్చిందని అన్నారు. పిల్లల చదువుల కోసం, ఆడ పిల్లల పెళ్లిళ్ల కోసం ఇల్లు, ఫ్లాట్ అమ్ముకోవాలంటే అమ్మ లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ ప్రభుత్వం 30% కమిషన్ల కోసమే ఈ జీవుని తీసుకొచ్చి దండుకుంటుందని అన్నారు. రాత్రికి రాత్రే భూభారతి పోర్టల్ ను వెబ్సైట్లో నుండి తీసేసారని మొత్తం హైదరాబాదుని భూభారతి పోర్టల్ లో లేకుండా చేశారు. విలువైన ప్రభుత్వ భూములు మాయం అవుతాయేమోనని ప్రజల అనుమానం. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వమే కొత్త సమస్యలను సృష్టిస్తుందని అన్నారు.వెంటనే 22ఏ సమస్యను పరిష్కరించాలని లేకపోతే ప్రజలే రోడ్లపైకి వచ్చి బుద్ధి చెబుతారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల లోపు 22 ఏ సమస్యను పరిష్కరించాలని,లేదంటే అసెంబ్లీని నడవనీయమని హరీష్ రావు హెచ్చరించారు.

## తీజ్ ఉత్సవాలకు హాజరయిన కవిత

**హైదరాబాద్ పెన్ పవర్:** సైదాబాద్ సింగరేణి కాలనీలో సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కోరె మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తీజ్ ఉత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కవిత హాజరయ్యారు. తొమ్మిది రోజుల పాటు కొనసాగిన ఉత్సవాల్లో బంజారా సంప్రదాయాల ప్రకారం యువతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గింజలతో ఏర్పాటు చేసిన మూడు వేల బుట్టలకు రోజుకు మూడుసార్లు నీళ్లు పోస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ముగింపు వేడుకల్లో భాగంగా సింగరేణి కాలనీ నుంచి సరూర్నగర్ చెరువు వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. నృత్యాలు, భజనలతో సాగిన ఈ ఊరేగింపులో పది వేల మందికి పైగా బంజారాలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రాల్లోనే 90 శాతం వైద్య చికిత్సలు

### ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తున్నాం

### ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ

### నారాయణఖేడ్ లో బాలాజీ అనురాధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి

**నారాయణఖేడ్ పెన్ పవర్:** ఈ పర్యటనలో నారాయణఖేడ్ పట్టణంలో ఆధునికంగా ఏర్పాటుచేసిన బాలాజీ అనురాధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను మంత్రి పరిశీలించారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన ఆసుపత్రి నిర్వాహకులను మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు జిల్లా స్థాయిలోనే 90 శాతం వైద్య చికిత్సలకు సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆసుపత్రులను, ప్రజా వైద్య, ఆరోగ్య సేవలను బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవలకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ హరిణి, ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి, డాక్టర్ కే శ్రీధర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల హత్యకేసులో నిందితురాలు ఆత్మహత్య

**వికారాబాద్ పెన్ పవర్:** ప్రియుడి మోజులో పడి కన్న తల్లిదండ్రులకు సూది మందులో విషమిచ్చి హత్య చేసిన నర్సు సురేఖ ఆత్మహత్య చేసుకుంది. వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం యాచారం గ్రామానికి చెందిన సురేఖ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్టల్ లో ఆత్మహత్య చేసుకుంది. దాంతో సంగారెడ్డి పోలీసులు కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. మృతురాలు తల్లిదండ్రుల హత్యకేసులో జైలు శిక్షణ అనుభవించి ఈ మధ్యనే బైల్ పై వచ్చింది. బైల్ పై వచ్చినప్పటి నుంచి సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాస్టల్ లో ఉంటోంది. సురేఖ మృతికి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## మరిపెడలో 25న ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం

**హైదరాబాద్ పెన్ పవర్:** మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్లో ఆగస్టు 25, 2026న మధ్యాహ్నం 1:30 గంటలకు ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సోషల్ మీడియా విభాగం తెలిపింది.ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఎస్ఐఆర్పై సమీక్ష నిర్వహించనున్నారు. ఎస్ఐఆర్కు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించి, అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను ఎమ్మెల్యే అందించనున్నారు.సమావేశానికి మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, బీఎల్ఏలు, గ్రామ పార్టీ అధ్యక్షులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.
సంబంధిత ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు నిర్ణీత సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కోరింది.

## పేరు గొప్ప... ఊరు దిబ్బ

## 150 టాప్ కంపెనీలకు నోటీసులు

**హైదరాబాద్, ఆగస్టు 24, పెన్ పవర్:** దేశంలోని ఫుడ్ కంపెనీలు, రెస్టారెంట్లు, హోటల్స్ కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. ఇటీవల కొద్ది రోజులుగా దీనిపై ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ ఫోకస్ పెట్టింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో మెరుపు తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వాటిపై చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో పలు దిగ్గజ కంపెనీలకు కొద్ది నెలల్లోనే 150 కిపైగా నోటీసులు జారీచేసినట్టు ఎఫ్ఎస్ఎస్ఏఐ తాజాగా వివరాలను ప్రకటించింది. వీటిలో ఈ కామర్స్ కంపెనీలు కూడా ఉన్నాయి.వినియోదారులను ఆకట్టుకోడానికి మోసపూరిత ప్రకటనలు, తప్పుడు వాదనలు, లేబెలింగ్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతోన్న పలు సంస్థలపై భారత ఆహార భద్రత, ప్రమాణాల అధికార సంస్థ కఠిన చర్యలు చేపట్టింది. నెస్లే ఇండియా, పెప్సికో, కోకా-కోలా వంటి ప్రముఖ దిగ్గజాలు సహా పలు కంపెనీలకు గత కొన్ని నెలల్లో 150కి పైగా నోటీసులు జారీ చేసినట్లు తాజాగా ప్రకటించింది. నెస్లే, పెప్సికో, అబాట్ ఇండియా, రెడ్ బుల్, డానోన్, మోండెలెజ్ (డైరీ మిల్క్), కోకా-కోలా, దయాజియో, ఫెర్రెరో ఇండియా వంటి బడా సంస్థలకు ఖీూూ× నోటీసులు ఇచ్చింది.కేఎఫ్సీ (మెక్డొనాల్డ్స్, పిజ్జా హట్, డోమినోస్, కాఫీ డే వంటి ప్రముఖ ఫుడ్ సర్వీస్ సంస్థలకు 30కి పైగా నోటీసులు ఇచ్చారు. అంతేకాకుండా నిబంధనలు పాటించని డోమినోస్కు చెందిన 5 లైసెన్స్లను రద్దు చేశారు. ఆహార భద్రతా ప్రమాణాలు ఉల్లంఘించినందుకు గాను ఓ అమెజాన్ వేర్హౌస్ లైసెన్స్ను అధికారులు రద్దు చేశారు. ఈ కామర్స్ కంపెనీలు అమెజాన్, ఫ్లిప్కార్ట్లకు 12 నోటీసులు జారీచేసింది.ఎనర్జీ డ్రింక్స్ తయారీ సంస్థలు (మోన్స్టర్, హెల్), ఆల్కహాలిక్ పానీయ సంస్థలపై కూడా దాడులు చేసి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. నోటీసులు అందుకున్న తర్వాత అనేక కంపెనీలు తమ ప్రకటనలు, లేబెలింగ్లలో సరిదిద్దుకునే చర్యలు ప్రారంభించాయని వెల్లడించింది. ఇటీవల దేశవ్యాప్తంగా పలు మెట్రో సిటీలు సహా అనేక నగరాల్లో ఎఫ్ఎస్ఎస్ఏఐ నేతృత్వంలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఫైవ్స్టార్ హోటల్స్, బడా రెస్టారెంట్లలో అపరిశుభ్ర పరిస్థితులకు కళ్లకు కడుతున్నాయి. వందలాది కిలోల కుళ్లిపోయిన మాంసం, పాడైపోయిన ఆహార పదార్థాలు చూసి అధికారులే విస్తుపోతున్నారు. ఇటీవల బెంగళూరులోని కర్ణాటక అసెంబ్లీలో ఎమ్మెల్యే క్యాంటీన్లలో గడువు ముగిసిన సరుకులను గుర్తించిన సంగతి తెలిసిందే. అక్కడ ప్రముఖ ఫైవ్ స్టార్ హోటల్స్ కస్టమర్లకు అందించే ఆహారంలో కనీస నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని వెల్లడయ్యింది. దిగ్గజాలుగా చెలామణి అవుతోన్న ఆహార ఉత్పత్తి సంస్థలదే అదే దారి.

## ఈడీ దూకుడు -- దేనికి సంకేతం?

**హైదరాబాద్, ఆగస్టు 24, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్కు సంబంధించిన పలు సంచలనాత్మక కేసుల్లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ హఠాత్తుగా కొత్త వేగం ప్రదర్శిస్తోంది. ల గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రూ. 195 కోట్లకు పైగా విలువైన మద్యం రవాణా స్కామ్లో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్ను అరెస్టు చేయడం, ఫ్రైడ్ ఇన్ఫ్రాకాన్ లాంటి సంస్థల చుట్టూ ఉచ్చు బిగించడం ఒక ఎత్తైతే.. ఏళ్ల తరబడి మూలనపడి ఉందనుకున్న మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మనీ ట్రయల్ కోణాన్ని వెలికితీస్తూ ఈడీ సోదాలు నిర్వహించడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. వైఎస్ అవినాష్ రెడ్డి ఇంట్లో సోదాలు చేసి నగదుతో పాటు రెండు డిపాజిట్ లాకర్లను స్వాధీనం చేసుకోవడం ఈ కేసును కేవలం హత్యకేసుగానే కాక ఫైనాన్షియల్ క్రైమ్ గా మార్చేశాయి. అసలు ఏపీ కేంద్రంగా ఈడీ ఈ స్థాయి ఆర్థిక ఉగ్రవాద వేట ఎందుకు వేగవంతం చేసింది? దీని వెనుక ఉన్న అసలైన సంకేతాలేంటి?మొదటి కోణంలో చూస్తే.. ఇది వ్యవస్థాగతంగా సాగుతున్న మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద నమోదైన సాధారణ కేసు . సీబీఐ, రాష్ట్ర విజిలెన్స్ నమోదు చేసిన షెడ్యూల్డ్ నేరాల ప్రాతిపదికన ఈడీ రంగంలోకి దిగడం సాధారణమే. అయినప్పటికీ.. ఫాలో ది మనీ సూత్రాన్ని ఈడీ పక్కాగా అమలు చేస్తోంది. వివేకా హత్య కేసులో రూ. 40 కోట్ల సుపారీ చేతులు మారిందనే ఆరోపణలు, మద్యం రవాణా టెండర్లలో స్థానిక సిండికేట్లకు కట్టబెట్టి కిలోమీటరుకు 13 ఉండే ఛార్జీని 35కి పెంచి ఖజానాకు నష్టం చేకూర్చారనే వ్యవహారాలు సాధారణ నేరాలు కావు. అక్రమ మార్గాల్లో సమకూరిన నేరపూరిత ఆదాయం రాజకీయ, వ్యాపార సామ్రాజ్యాల్లోకి హవా లావాదేవీలుగా, డిజిటల్ నెట్వర్క్లుగా ఎలా మళ్లిందో ఆధారాలతో సహా సేకరించేందుకు ఈడీ విచారణను నిశితంగా చేపట్టింది.
ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాత, గత ప్రభుత్వ హయాంలో జరిగిన పలు అక్రమాలపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాథమిక విచారణల నివేదికలు, సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ల ఆధారంగా కేంద్ర దర్యాప్తు సంస్థలకు స్పష్టమైన డాక్యుమెంటెడ్ ఆధారాలు' లభించాయి. లీగల్ వ్యూహంతో ముందుకు వెళుతూ కోర్టులలో నిలబడే పక్కా డిజిటల్, ఫైనాన్షియల్ ఆడిటింగ్ ప్రాతిపదికన నోటీసులు, సమన్లు జారీ చేస్తోంది.


03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి



## అంజయ్యనగర్ భవన కూల్చివేత కేసులో బిల్డర్ అరెస్ట్

### దేశం విడిచి పారిపోయేందుకు యత్నిస్తుండగా షంషాబాద్‌లో పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** గచ్చిబౌలి అంజయ్యనగర్లో నిర్మాణంలో ఉన్న +೦7 అంతస్తుల భవనం కూలిన ఘటనలో పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి బిల్డర్ సయ్యద్ సాజిద్ (39)ను రాత్రి రాయదుర్గం పోలీసులు షంషాబాద్లో అరెస్ట్ చేశారు. దేశం విడిచి పారిపోయేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.ఆగస్టు 22న మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో అంజయ్యనగర్లోని ప్లాట్ నంబర్ 113/131/1, సర్వే నంబర్ 135లో నిర్మాణంలో ఉన్న +೦6 భవనం ఒక్కసారిగా కుప్పకూలిన సంగతి తెలిసిందే. శిథిలాల కింద చిక్కుకుని మధ్యప్రదేశ్కు చెందిన టైల్స్ కార్మికులు ఉమేష్ ఖరే (45), మోహపాల్ భలావి (46) మృతి చెందారు.భవనం కూలడంతో పక్కనే ఉన్న జయదర్శిని రెసిడెన్సీ సి-బ్లాక్ కూడా దెబ్బతింది. ఈ ఘటనలో 75 ఏళ్ల కె.వి. రమణారెడ్డితో పాటు మరికొందరికి గాయాలయ్యాయి.అనుమతులు లేకుండానే నిర్మాణం?ఘటనపై జయదర్శిని రెసిడెన్సీకి చెందిన తక్కల వెంకట్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీస్ స్టేషన్లో క్రైమ్ నంబర్ 945/2026, దీఘా సెక్షన్ 105, 3(5) కింద కేసు నమోదు చేశారు.పోలీసుల దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. భవన నిర్మాణానికి సంబంధించి మున్సిపల్ అధికారుల నుంచి అవసరమైన అనుమతులు తీసుకోలేదని, తప్పనిసరి సెట్బ్యాక్ నిబంధనలు పాటించలేదని, పక్కనే ఉన్న నాలాను ఆక్రమిస్తూ నిర్మాణం చేపట్టారని, నాసిరకం నిర్మాణ సామగ్రిని ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు. భవన నిర్మాణాన్ని బిల్డర్ సయ్యద్ సజీద్ అలియాస్ సయ్యద్ సాజిద్ చేపట్టగా, కాంట్రాక్టర్గా ఖాజా మొయినుద్దీన్ అలియాస్ మహమ్మద్ ఖాజా మియా వ్యవహరించినట్లు పోలీసులు పేర్కొన్నారు.కాంట్రాక్టర్ పరారీ
ప్రధాన నిందితుడైన బిల్డర్ను పోలీసులు అరెస్ట్ చేయగా, సహ నిందితుడు, కాంట్రాక్టర్ ఖాజా మొయినుద్దీన్ పరారీలో ఉన్నాడు. అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.
సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ రెడ్డి, కూకట్పల్లి జోన్ డీసీపీ రితిరాజ్, ఆదేశాల మేరకు, మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ పర్యవేక్షణలో రాయదుర్గం ఇన్స్పెక్టర్ టి. భూపతి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలకు ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. అయితే ఈ కేసులో కీలక ప్రశ్నలు ఇంకా మిగిలే ఉన్నాయి. భవన నిర్మాణానికి అనుమతులు లేక పోతే ఇంత భారీ నిర్మాణం ఎలా కొనసాగింది? సెట్బ్యాక్లు, నాలా ఆక్రమణ, నిర్మాణ నాణ్యతపై సంబంధిత అధికారులు ముందుగానే ఎందుకు చర్యలు తీసుకోలేదు?అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

## ఎన్నికల బరిలో జనసేన

**హైదరాబాద్, ఆగస్టు 24, పెన్ పవర్:**
తెలంగాణలో ఎన్నికలకు జనసేన ముందుగానే సిద్ధమైంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ గడల శ్రీనివాసరావును ప్రకటించింది. గతంలో వైద్య, ఆరోగ్యశాఖలో ఉన్నతస్థాయి బాధ్యతలు నిర్వహించిన గడల శ్రీనివాసరావు.. ప్రస్తుతం జనసేన రాష్ట్ర నాయకుడిగా, అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. పట్టభద్రులు, ఉద్యోగులు, యువత, విద్యావంతులు, మేధావుల సమస్యలను శాసన మండలిలో బలంగా వినిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు.తెలంగాణలో జరిగే ఎన్నికలకు పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించిన జనసేన పార్టీ అధ్యక్షుడుపవన్ కళ్యాణ్.. ఆ దిశగా ముందస్తుగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే త్వరలోనే జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై జనసేన పార్టీ ఫోకస్ పెంచింది. ఎన్నికలకు ఇంకా సమయం ఉండగానే అభ్యర్థిని ప్రకటించి రాజకీయంగా ముందడుగు వేసింది. ఉమ్మడి ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి డాక్టర్ గడల శ్రీనివాసరావును తమ అభ్యర్థిగా జనసేన పార్టీ తాజాగా ప్రకటించింది. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆమోదంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జనసేన ఇప్పటినుంచే కార్యాచరణ ప్రారంభించినట్లు అర్థమవుతోంది. ఇతర ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్న సమయంలోనే జనసేన తమ అభ్యర్థిని ప్రకటించడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముందస్తు ప్రకటనతో ప్రచారం, పట్టభద్ర ఓటర్లతో సంబంధాలు, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై



ఎక్కువ సమయం కేటాయించే అవకాశం పార్టీకి లభించనుంది.జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్.. డాక్టర్ గడల శ్రీనివాసరావు పేరును పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు పార్టీ తెలిపింది. ఆయన అభ్యర్థిత్వానికి పవన్ కళ్యాణ్ సుముఖత వ్యక్తం చేయడంతో అధికారికంగా పేరును ప్రకటించినట్లు వెల్లడించింది. డాక్టర్ గడల శ్రీనివాసరావు గతంలో వైద్య, ఆరోగ్యశాఖలో ఉన్నతస్థాయి బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణవ్యాప్తంగా వైద్య, ఆరోగ్య రంగంలో సేవలందించిన అనుభవం ఆయనకు ఉంది. ప్రస్తుతం జనసేన రాష్ట్ర నాయకుడిగా, అధికార ప్రతినిధిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ సమన్వయకర్తగా బాధ్యతలను గడల శ్రీనివాసరావు నిర్వహిస్తున్నారు.పట్టభద్రులు, ఉద్యోగులు, యువత, విద్యావంతులు, మేధావులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలి వేదికగా బలంగా వినిపిస్తానని గడల శ్రీనివాసరావు తెలిపారు. తనను అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు పవన్ కళ్యాణ్తో పాటు రామ్ తాళ్లూరి, శంకర్ గౌడ్కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పరిధిలోని పట్టభద్రులు, ఉద్యోగులు, యువత, ఉన్నత విద్యావంతులు, మేధావుల మద్దతు కూడగట్టడంపై జనసేన పార్టీ దృష్టి పెట్టనుంది. ఈ ఎన్నికల్లో గెలిచి తెలంగాణలో తమ రాజకీయ బలాన్ని మరింత పెంచుకోవాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.తనకు పట్టభద్రులు మద్దతు ఇస్తే ఎమ్మెల్సీగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని గడల శ్రీనివాసరావు చెప్పారు. 3 ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు తనకు ఆశీస్సులు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికలకు ముందుగానే అభ్యర్థిని ప్రకటించిన జనసేన.. ఇక ఓటర్ల నమోదు, క్షేత్రస్థాయి ప్రచారం, పట్టభద్రులతో సమావేశాలు, పార్టీ శ్రేణుల సమన్వయంపై దృష్టి పెట్టే అవకాశం ఉంది. దీంతో ఉమ్మడి ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో జనసేన ప్రవేశం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.

## అక్రమ నిర్మాణాల సాజిద్...

**హైదరాబాద్, ఆగస్టు 24, పెన్ పవర్:**
హైదరాబాద్ గచ్చిబౌలి అంజయ్యనగర్లో నిర్మాణంలో ఉన్న ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరు కార్మికులు మృతి చెందిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రమాదం అనంతరం బిల్డర్ సయ్యద్ సాజిద్ నిర్మాణాలపై పలు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. చిన్న స్థలాల్లో అనుమతులకు మించి బహుళ అంతస్తుల భవనాలు, హాస్టళ్లు నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పార్కు స్థలాన్ని ఆక్రమించి మరో నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. సాజిద్ నిర్మాణ అనుమతులు, నిబంధనల ఉల్లంఘనలు, అధికారుల పాత్రపై అధికారులు దృష్టి సారించారు.హైదరాబాద్ గచ్చిబౌలి అంజయ్యనగర్లో నిర్మాణంలో ఉన్న ఏడంతస్తుల భవనం కుప్పకూలిఇద్దరు కార్మికులు మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. నాలా పక్కన కేవలం 48 గజాల స్థలంలో నిర్మిస్తున్న ఈ భవనం ఒక్కసారిగా కూలిపోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. శిథిలాల కింద చిక్కుకున్న ఇద్దరు కార్మికుల మృతదేహాలను రెస్క్యూ సిబ్బంది వెలికితీశారు. మృతులను మధ్యప్రదేశ్కు చెందిన టైల్స్ కార్మికులు ఉమేశ్ కారే , మోపత్గా గుర్తించారు. ప్రమాదం అనంతరం భవనం నిర్మాణం, అనుమతులపై అధికారులు దృష్టి సారించారు. ఈ క్రమంలో బిల్డర్ సయ్యద్ సాజిద్కు సంబంధించి పలు సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. సాజిద్ నిర్మించిన పలు భవనాలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. చిన్న స్థలాల్లో అనుమతులకు మించి అంతస్తులు నిర్మించి వాటిని హాస్టళ్లుగా నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.సాజిద్ గతంలో తన తండ్రి వద్ద కారు మెకానిక్గా పనిచేసిన తర్వాత రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగంలోకి వచ్చినట్లు సమాచారం. నాలుగేళ్లుగా భూవివాదాలు, నిర్మాణాలపై దృష్టి పెట్టి భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, కొందరు అధికారులు, కబ్జాదారులతో కలిసి భూములను తక్కువ ధరలకు సొంతం చేసుకుని, వాటిపై బహుళ అంతస్తుల భవనాలు నిర్మించి విక్రయించినట్లు ఫిర్యాదులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. మూడేళ్లలో సాజిద్ ఐదు బహుళ అంతస్తుల భవనాలను నిర్మించినట్లు సమాచారం. ప్రస్తుతం మరో రెండు ప్రాంతాల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. అంజయ్యనగర్లో ప్రమాదం జరిగిన సమయంలోనే సమీపంలోని మరో భవనంలో ఆరో అంతస్తు స్లాబ్ పనులు కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.సాజిద్ కాలనీకి చెందిన పార్కు స్థలాన్ని ఆక్రమించి అక్కడ కూడా ఏడంతస్తుల భవనం నిర్మిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఇంటిని విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బుతో నిర్మాణ రంగంలోకి ప్రవేశించినట్లు సమాచారం. అనంతరం సరైన ఇంజినీరింగ్ ప్రణాళికలు లేకుండానే కాంట్రాక్టులు తీసుకుని హాస్టళ్లు, బహుళ అంతస్తుల భవనాలు నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోలేదనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అధికారులకు లంచాలు ఇచ్చి అనుమతులకు మించి నిర్మాణాలు చేపట్టినట్లు ఫిర్యాదులు ఉన్నాయని తెలుస్తోంది. అయితే ఈ ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి.ప్రమాదంపై పోలీసు, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, హైడ్రా అధికారులు సమన్వయంతో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు సహకరించినట్లు తేలితే సంబంధిత అధికారులపైనా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిర్మాణ అనుమతులు, భవన భద్రత, నిబంధనల అమలుపై కఠిన పర్యవేక్షణ అవసరమని స్థానికులు అంటున్నారు.

# ఏపీలో ఫ్రెండ్లీ పోటీ తప్పదా

**విజయవాడ, ఆగస్టు 24, పెన్ పవర్:**
రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా అధికారంలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయికి వచ్చేసరికి స్థానిక సంస్థల ఎన్నికల సమీకరణాలు పూర్తిగా భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సాధ్యమైనప్పటికీ, గ్రామ పంచాయతీ, వార్డు, ఎంపీటీసీ స్థాయిల్లో ప్రతి గ్రామంలోనూ తరతరాలుగా...రాష్ట్ర స్థాయిలో తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా అధికారంలో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయికి వచ్చేసరికి స్థానిక సంస్థల ఎన్నికల సమీకరణాలు పూర్తిగా భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సాధ్యమైనప్పటికీ, గ్రామ పంచాయతీ, వార్డు, ఎంపీటీసీ స్థాయిల్లో ప్రతి గ్రామంలోనూ తరతరాలుగా ఉన్న స్థానిక వర్గ పోరాటాలు, వ్యక్తిగత పట్టు ఈ ప్రక్రియను సంక్లిష్టం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నాయకుడూ తన సొంత ఉనికిని కాపాడుకోవాలని భావించడం వల్ల పార్టీ అధిష్ఠానాల నిర్ణయాలకు లోబడి సీట్లను త్యాగం చేయడం క్షేత్రస్థాయి కేడర్‌కు కష్టతరంగా మారుతోంది.గ్రామ రాజకీయాల్లో దశాబ్దాలుగా ఉన్న స్థానిక ఆధిపత్య పోరాటాలు కూటమి ఐక్యతకు ప్రధాన పరీక్షగా మారాయి. ఒకే పంచాయతీ లేదా వార్డులో టీడీపీ, జనసేన పార్టీల నుంచి బలమైన నాయకులు ఉండటం వల్ల, ఏ ఒక్కరికి టికెట్ ఇచ్చినా రెండో వర్గంలో తీవ్ర అసంతృప్తి చెలరేగే అవకాశం ఉంది. గ్రామాల్లో తమ ఉనికి కోల్పోతే భవిష్యత్ రాజకీయ భవితవ్యం ప్రమాదంలో పడుతుందని కింది స్థాయి నాయకులు ఆందోళన చెందుతున్నారు. అధిష్ఠానం ఒత్తిడి తెచ్చినా స్థానికంగా సర్దుబాటు కావడం అసాధ్యమని భావించే ప్రాంతాల్లో స్వతంత్రులుగానైనా బరిలోకి దిగాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.అధికారికంగా ఒకే అభ్యర్థిని బలవంతంగా రుద్దడం కంటే స్నేహపూర్వక పోటీలు ఖాయంగా కనిపిస్తోంది. పంచాయతీ ఎన్నికలు పార్టీ చిహ్నాల ప్రాతిపదికన జరగకపోవడం కూడా క్షేత్రస్థాయి నాయకులకు తమ వ్యక్తిగత బలాన్ని నిరూపించుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. రెండు కూటమి పార్టీల నేతలు బరిలో ఉన్నప్పటికీ, ప్రచారంలో హద్దులు దాటకుండా విపక్ష వైఎస్సార్‌సీపీకి మైలేజ్ రాకుండా చూసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది.కూటమి అధిష్ఠానానికి స్థానిక సమన్వయం అతిపెద్ద పరీక్షగా నిలవనుంది. సమన్వయ కమిటీల ద్వారా సర్దుబాటు ప్రక్రియను ముందస్తుగానే పూర్తి చేయడం, నామినేటెడ్ లేదా ఇతర స్థానిక పదవుల హామీలతో అసంతృప్త నేతలను బుజ్జగించడంపై నాయకత్వం దృష్టి సారించింది. కింది స్థాయిలో ఘర్షణ వాతావరణం ఏర్పడితే అది ప్రభుత్వంపై ఉన్న సానుకూలతను ప్రభావితం చేస్తుందనే భావనతో, ప్రతి నియోజకవర్గంలో మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా రంగంలోకి దిగి సర్దుబాటు చేసే ప్రయత్నాలు గట్టిగా చేయాల్సి ఉంది.

# ఏపీలో ఏకంగా 10 వేల పోస్టులు

**విజయవాడ, ఆగస్టు 24, పెన్ పవర్:**
ఏపీ ప్రభుత్వం నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. 2026 జాబ్ క్యాలెండర్ కింద రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10,060 ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పోస్టులను ఒకేసారి కాకుండా అభ్యర్థుల సౌలభ్యం, పరీక్షల నిర్వహణకు అనుగుణంగా నాలుగు విడతల్లో భర్తీ చేయాలని నిర్ణయించారు. ఏపీ ప్రభుత్వం నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. 2026 జాబ్ క్యాలెండర్ కింద రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10,060 ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పోస్టులను ఒకేసారి కాకుండా అభ్యర్థుల సౌలభ్యం, పరీక్షల నిర్వహణకు అనుగుణంగా నాలుగు విడతల్లో భర్తీ చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా తొలి విడతలో 1523 పోస్టుల భర్తీకి సంబంధించి ఇప్పటికే నోటిఫికేషన్ జారీ అయ్యింది. అయితే ఇది నిరుద్యోగులకు ఒక సువర్ణ అవకాశం. ఇప్పటికే మరో డీఎస్సీకి ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ప్రభుత్వ శాఖల్లో 10 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించడం మాత్రం శుభపరిణామం.పదివేల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రక్రియలో భాగంగా.. రెండో దశ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభం కానుంది. మొత్తం 3231 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. వీటిలో




అత్యంత కీలకమైన గ్రూపు 1 కేటగిరీలో 149 పోస్టులు ఉన్నాయి. మరోవైపు పోలీస్ విభాగంలో భారీ ఉద్యోగాల భర్తీ జరగనుంది. ఇందులో 542 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులతో పాటు 152 సివిల్ ఎస్ఐ పోస్టులు ఉన్నాయి. ఇక మూడో దశ నోటిఫికేషన్ ను అక్టోబర్ 15న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఏకంగా 2311 ఉద్యోగాలను భర్తీ చేయనుండగా.. ఇందులో గ్రూప్ 2 కేటగిరి కింద 673 పోస్టులు ఉన్నాయి. ఇందులో అత్యంత కీలకమైన డిప్యూటీ తహసిల్దార్ పోస్టులు 200 వరకు ఉన్నాయి. వీటితో పాటు వివిధ ఇంజనీరింగ్ సర్వీసులు, ఇతర సాంకేతిక, పరిపాలన విభాగాల్లో 1638 పోస్టులను కూడా మూడో దశలో నోటిఫై చేయనున్నారు.మరోవైపు అక్టోబరు 15న నాలుగో దశ కింద 2995 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ కానుంది. ఈసారి విద్యాశాఖలో ఎక్కువ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఒక్క స్కూల్ ఎడ్యుకేషన్ విభాగంలోనే ఏకంగా 2,991 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇలా ఏకకాలంలో గ్రూప్స్, పోలీస్, ఇంజనీరింగ్, ఉపాధ్యాయ కొలువుల భర్తీకి స్పష్టమైన షెడ్యూల్ తో ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడంతో.. రాష్ట్ర వ్యాప్తంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో ఆనందం నెలకొంది. మరోవైపు డీఎస్సీ 2026 కు కూడా ప్రభుత్వం సన్నాహాలు మొదలు పెట్టింది. అక్టోబర్లో డీఎస్సీ ప్రకటనకు ప్రభుత్వం సిద్ధపడుతోంది. అయితే వరుసగా ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగ యువతలో కూటమి ప్రభుత్వం పట్ల సంతృప్తి నెలకొంది.

# టూ, త్రీ సిటీస్ లో హోమ్ స్టేలు

**విజయవాడ, ఆగస్టు 24, పెన్ పవర్:**
ఏపీ ప్రభుత్వం వినూత్న ఆలోచన చేస్తోంది. పట్టణాల్లో హోమ్ స్టేలను తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ హోం స్టేలను నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు నిర్ణయించింది. ఉత్తర్వులు కూడా జారీ చేసింది. పట్టణాల్లో హోం స్టేలను గుర్తించే పనిలో ఉన్నారు అధికారులు. ఎవరికైనా ఆసక్తి ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణంగా పట్టణాలకు పనులపై వచ్చేవారు ఉంటారు. నగరాలకు సంబంధించి సందర్శనకు, ఆలయాలకు, పర్యటనల కోసం వస్తుంటారు. అటువంటి వారికి తక్కువ ఖర్చుతో వసతితో పాటు భోజనం అందించేలా ఈ హోమ్ స్టేలను అందుబాటులోకి తెచ్చేందుకు సిద్ధపడుతోంది ఏపీ ప్రభుత్వం. మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడిచేలా ఏర్పాట్లు చేస్తోంది.విశాఖ నగరాన్ని తీసుకుందాం. ఇక్కడకు చాలామంది పర్యాటకులు వస్తుంటారు. వారికి సరైన వసతి ఎక్కడ దొరుకుతుందో తెలియదు. అందుకే అధిక ధర వెచ్చించి హోటల్ గదుల్లో దిగుతుంటారు. అటువంటి వారికి ఇబ్బంది లేకుండా ఈ హోం స్టేలను అందుబాటులోకి తెస్తే బాగుంటుంది అనేది రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం. మరోవైపు సంక్రాంతి సంబరాల సమయంలోనూ వేలాది మంది ఇతర ప్రాంతాల నుంచి గోదావరి జిల్లాలకు వస్తుంటారు. అక్కడే ఉండి సంక్రాంతి వేడుకలను తిలకిస్తుంటారు. అయితే బంధుమిత్రులు ఉన్నవారు పర్వాలేదు కానీ.. లేని వారికి మాత్రం ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అటువంటి సమయంలో ఈ హోం స్టేలు అనేవి ఎంతగానో దోహదపడతాయి. సాధారణంగా ప్రముఖ ఆలయాలు సైతం గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటాయి. వాటిని సందర్శించే సమయంలో సైతం వసతి సమస్య ఏర్పడుతుంది. అటువంటి వారికి సైతం హోమ్ స్టీలు ఎంతగానో ఉపయోగపడతాయి. తక్కువ ధరకు పర్యాటకులకు వసతి కల్పించడంతో పాటు.. మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలి అనేది ఈ హోం స్టేల ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పట్టణ మహిళా సంఘాలు ఆధ్వర్యంలో పట్టణాల్లో హోం స్టేలు సిద్ధం చేసేలా కసరత్తు జరుగుతోంది. అయితే స్థానికంగా ఉన్న సంస్కృతి, సంప్రదాయాలు వారికి వివరించేలా బాధ్యతను కూడా అప్పగిస్తారు. ఎక్కడో అద్దెకు ఉన్నాం అన్న భావన లేకుండా.. అతిథులు మాదిరిగా ఆతిథ్యం పొందే వీలుగా ఈ హోం స్టేలు ఏర్పాటు చేయనున్నారు. ఎవరైనా ఆసక్తి ఉండి దరఖాస్తు చేసుకుంటే ముందుగా ఆ ఇళ్లను అధికారులు పరిశీలిస్తారు. దరఖాస్తు చేసుకున్న వారి సత్ప్రవర్తన కూడా పరిశీలించనున్నారు. వారిపై ఎలాంటి క్రిమినల్ కేసులు కూడా ఉండకూడదు. అలాగే అతిథులకు సదుపాయాలు, గౌరవంగా వ్యవహరించడం వంటి అంశాలపై నిర్వాహకులకు శిక్షణ ఇవ్వనున్నారు హోమ్ స్టేకు కనీసం ఒక బెడ్ రూమ్ రెండు పడకలతో.. గరిష్టంగా ఆరుగదులు 12 బెడ్లతో ఉండాలి. సదరు ఇంటి యజమాని తన కుటుంబంతో అదే ప్రాంతంలో నివాసం ఉండాలి. ఒకవేళ అనుబంధంగా ఉండే బెడ్, బ్రేక్ ఫాస్ట్ కోసం యజమాని, ప్రమోటర్ అదే ప్రాంతంలో నివా నివాసం ఉండాల్సిన అవసరం లేదు. అటువంటి వారు అతిథులకు అవసరం అయినా సేవలు అందించేందుకు ఒక ప్రతినిధిని నియమించుకోవాల్సి ఉంటుంది. కాగా దాదాపు అన్ని ప్రముఖ పట్టణాల్లో మెప్మా అధికారులు అప్పుడే కసరత్తు ప్రారంభించారు.

# స్థానిక ఎన్నికల్లో వైసిపి వారసులు..

**గుంటూరు, ఆగస్టు 24, పెన్ పవర్:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లలో ఒకరకమైన బెంగ కనిపిస్తోంది. వారికి పార్టీ భవిష్యత్ కంటే.. తమ పిల్లల భవిష్యత్తును సెట్ చేయడమే ఒక కర్తవ్యంలా మారింది. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి చూస్తే ఏమంత బాగాలేదు. పైగా అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరి గురించి వారికి తెలియనిది కాదు. అందుకే ఎక్కువ మంది ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెడుతున్నారు. : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లలో ఒకరకమైన బెంగ కనిపిస్తోంది. వారికి పార్టీ భవిష్యత్ కంటే.. తమ పిల్లల భవిష్యత్తును సెట్ చేయడమే ఒక కర్తవ్యంలా మారింది. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి చూస్తే ఏమంత బాగాలేదు. పైగా అధినేత జగన్మోహన్ రెడ్డి వైఖరి గురించి వారికి తెలియనిది కాదు. అందుకే ఎక్కువ మంది ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెడుతున్నారు. అక్కడ పార్టీ పరిస్థితి మెరుగుపడిందా? పర్వాలేదు. లేకుంటే పార్టీని వదిలి సేఫ్ జోన్ లో తమ వారసులను నిలపాలన్న ఆలోచనతో ఉన్నట్లు కనిపిస్తోంది. 2029 ఎన్నికలు దాటితే చాలామంది ఏడుపదుల వయసు దాటుతారు. అప్పటికి తమ వారసుల రాజకీయ భవిష్యత్తు సెట్ అవుతుందా? లేదా? అనే అనుమానంతో ఉన్నారు.ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలుగా ధర్మాన బ్రదర్స్, బొత్స సత్యనారాయణ, తమ్మినేని సీతారాం లాంటి నేతలు ఉన్నారు. మొన్నటి



ఎన్నికల్లోనే తమ పిల్లలకు టికెట్లు ఇవ్వాలని ధర్మాన బ్రదర్స్ కోరారు. కానీ అందుకు జగన్ అంగీకరించలేదు. అయితే ఇప్పుడు 2029 ఎన్నికల వరకు వేచి చూసే కంటే.. స్థానిక ఎన్నికల్లోనే తమ పిల్లలను బరిలో దించాలని ధర్మాన బ్రదర్స్ చూస్తున్నట్లు తెలుస్తోంది. ధర్మాన కృష్ణ దాస్ కుమారుడిని జిల్లా పరిషత్ చైర్మన్ గాను.. ధర్మాన ప్రసాదరావు కుమారుడ్ని శ్రీకాకుళం నగరపాలక సంస్థ మేయర్ గాను రంగంలోకి దించాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో అక్కడ వచ్చే ఓట్ల ప్రభావం, ఫలితాలను అంచనా వేసుకుని 2029 ఎన్నికల నాటికి ఏదో ఒక రాజకీయ నిర్ణయం తీసుకోవాలన్నది ధర్మాన బ్రదర్స్ ఆలోచనగా తెలుస్తోంది.శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్ష నాయకుడిగా ఉన్నారు బొత్స సత్యనారాయణ. ప్రస్తుతం ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. అయినా సరే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. దానికి కారణం వారసులను రాజకీయంగా సెట్ చేయడమే. కుమార్తెతో పాటు కుమారుడు ఇద్దరూ వైద్యులే. కానీ ఇంతవరకు వారు పొలిటికల్ గా సెట్ కాలేదు. అందుకే తన కుమార్తె డాక్టర్ అనూషను జిల్లా పరిషత్ చైర్మన్ గాను.. కుమారుడు సందీప్ ను చీపురుపల్లి ఎమ్మెల్యే గారు చూడాలనుకుంటున్నారు బొత్స. ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికలు కావడంతో తన కుమార్తె పేరును జిల్లా పరిషత్ చైర్పర్సన్ పదవి కోసం జగన్ ఎదుట ప్రతిపాదన పెట్టారు. మరోవైపు తాను ఎంపీగా పోటీ చేయాలనుకుంటే తన కుమారుడికి జిల్లా పరిషత్ పదవి ఇవ్వాలని కోరుతున్నారు తమ్మినేని. అయితే ఈ సీనియర్లంతా అంతిమంగా ఒకటే ఆలోచన చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ఓట్లు, గ్రాఫ్ పెరిగితే పరవాలేదు.. లేకుంటే మాత్రం పార్టీ నుంచి బయటకు వెళ్ళిపోవడమనే నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## టెంపుల్స్ కు అనుసంధాన రోడ్లు

**నెల్లూరు, ఆగస్టు 24, పెన్ పవర్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో.. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకు రోడ్ల అనుసంధాన ప్రక్రియ వేగంగా జరుగుతోంది. రాష్ట్రంలోని100కుపైగా ప్రధాన క్షేత్రాలకు గ్రామీణ రోడ్ల అనుసంధానం చేపడుతున్నారు. రూ.120 కోట్లతో 205 కిలోమీటర్ల పొడుగున ప్రధాన ఆలయాలకు అనుసంధాన రహదారులు నిర్మిస్తున్నారు. ఐ.ఎస్.జగన్నాథపురం, అహోబిలం వంటి క్షేత్రాలకు గ్రామీణ రహదారులను అనుసంధానిస్న్?న్నారు. వీటిలో 40 శాతం రోడ్లు ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకున్నాయి.ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పలు దేవాలయాలకు రహదారుల నిర్మాణం జరుగుతోంది. క్షేత్రస్థాయి పర్యటనల సమయంలో సరైన రహదారి సౌకర్యం లేని దేవాలయాలను ఆయన గుర్తించారు. కొన్ని ఆలయాల దుస్థితిని ప్రజలు వినతపత్రాల రూపంలో పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో దేవుని దర్శనానికి వెళ్లే దారి లేక భక్తులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని పవన్ కళ్యాణ్ సంకల్పించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా వందకు పైగా ప్రధాన క్షేత్రాలను 205 కిలోమీటర్ల పొడుగున రోడ్లతో అనుసంధానించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సాస్కీ నిధులతో వీటి నిర్మాణం చేపడుతున్నారు.శ్రీసత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి అనుసంధాన రోడ్ల నిర్మాణానికి పవన్ కళ్యాణ్ రూ.30 కోట్లు కేటాయించారు. ఈ పనులు అత్యంత వేగంగా పూర్తి చేసేలా ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు.. రూ. 120 కోట్ల వ్యయంతో రహదారులు నిర్మిస్న్?న్నారు. వీటిలో ఇప్పటికే 26 శాతం నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభం కోసం సిద్ధంగా ఉన్నాయి. మరో 40 శాతం రహదారులు యాభైశాతం పనులు పూర్తి చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.అంతర్వేది, అహోబిలం, మదనపల్లి గట్టు వెంకటరమణ స్వామి ఆలయం,దేవరాయ నల్లగంగమ్మ ఆలయం, పుడియగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రం ఘాట్ రోడ్డు, సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని సింగిరికోన, సోమేశ్వరం తలుపులమ్మలోవ మార్గం, ఐ.ఎస్ జగన్నాథపురం ఘాట్ రోడ్లు నిర్మాణం పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో త్వరలోనే పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా వీటిని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సాస్కీ నిధులతో చేపట్టిన వివిధ రహదారుల పనులు వివిధ స్థాయిల్లో పురోగతిలో ఉన్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో దాదాపు 72 కిలోమీటర్ల రోడ్లు సైతం వివిధ దశల్లో సనులు కొనసాగుతున్నాయి.పుణ్య క్షేత్రాలకు వెళ్ళే రోడ్ల నాణ్యతా ప్రమాణాల విషయంలో శ్రద్ధ వహించాలని పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ నిర్మించే రోడ్లు భక్తులకు సుదీర్ఘ కాలం ఉపయోగపడాలని సూచించారు. క్షేత్ర స్థాయి పర్యటనల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఆలయాల రోడ్ల నాణ్యతను స్వయంగా పరిశీలించి, భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

## రోడ్ల మీద గ్రీన్ ఈవీ బస్సు

**తిరుపతి, ఆగస్టు 24, , పెన్ పవర్:** ఏపీఎస్ఆర్టీసీ కన్వెర్షన్ ఏసీ ఇంద్ర బస్సు రోడ్డెక్కింది. పుణెకు చెందిన కల్యాణి పవర్‌ట్రైన్ లిమిటెడ్ సంస్థ పాత సూపర్ లగ్జరీ బస్సును విజయవాడలోని వర్క్‌షాప్‌లో విద్యుత్ బస్సుగా మార్చింది. విజయవాడతో పాటుగా తిరుపతిలో పలు దశల్లో ట్రయల్ రన్ నిర్వహించారు.. తాజాగా ఈ గ్రీన్ ఇంద్ర ఏసీ విద్యుత్ బస్సును తిరుపతి నుంచి కాణిపాకానికి నడిపింది.ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలవుతోంది.. దీంతో బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగింది. ఈ కారణంగా అదనంగా బస్సులు అవసరమయ్యాయి.. కేంద్రం సహకారంతో రాష్ట్రానికి విద్యుత్ బస్సులు విడతలవారీగా వస్తున్నాయి. కొత్త బస్సులతో పాటుగా ఏపీఎస్ఆర్టీసీ మరో వినూత్నమైన ఆలోచన చేసింది.. పాత బస్సుల్ని ఏసీ ఈవీ బస్సులుగా మారుస్తోంది. పాత సూపర్‌లగ్జరీ బస్సును పుణెకు చెందిన కల్యాణి పవర్‌ట్రైన్ లిమిటెడ్ సంస్థ తక్కువ ఖర్చుతో రెట్రోఫిట్మెంట్ ద్వారా గ్రీన్ ఇంద్ర ఏసీ విద్యుత్ బస్సుగా మార్చేశారు. ఈ బస్సును తిరుపతి నుంచి కాణిపాకానికి అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ విద్యుత్ బస్సు రెండు నెలల క్రితం విజయవాడ నుంచి తిరుపతికి తీసుకొచ్చారు. అనంతరం బస్సుకు సంబంధించిన రిజిస్ట్రేషన్, రోడ్డు కన్వెర్షన్ సహా అవసరమైన అనుమతులు తీసుకున్నారు. జులై 24న ఈ బస్సును తిరుపతి నుంచి కాణిపాకం ట్రయల్ రన్ నిర్వహించారు.. ఆ తర్వాత బస్సును రెగ్యులర్ సర్వీసుగా ప్రారంభించాలని భావించారు. కానీ ప్రారంభోత్సవం వాయిదా పడుతూ వస్తోంది.. దీంతో ఆర్టీసీ అధికారులు ఈ బస్సు డిపోలో ఖాళీగా ఉంటుందని గమనించారు. ఇలా ఖాళీగా ఉంచే బదులు ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తే మంచిదని భావించారు.ఈ నెల 16న కాణిపాకానికి ఈ బస్సు రెండు ట్రిప్పులు నడిచింది.. ఆ సమయంలో కొన్ని లోపాలు గుర్తించారు. ఈ నెల 17న ఈ బస్సును గ్యారేజీకి తీసుకెళ్లి లోపాలను సరిచేశారు. ఈ విద్యుత్ బస్సు మంగళవారం రోజు తిరుపతి నుంచి కాణిపాకానికి 22మంది ప్రయాణికులతో బయలదేరి వెళ్లింది. అనంతరం కాణిపాక నుంచి చిత్తూరు వెళ్లి అక్కడ అవసరమైన కొన్ని తనిఖీలు చేసిన తర్వాత మళ్లీ 20మంది ప్రయాణికులతో తిరుపతి చేరుకుంది. మొత్తం మీద ఏపీఎస్ఆర్టీసీ చేసిన ప్రయోగం విజయవంతం అయ్యింది. గ్రీన్ ఇంద్ర ఏసీ బస్సు అందరిని ఆకట్టుకుంటోంది.పాత సూపర్ లగ్జరీ బస్సును విజయవాడలోని వర్క్‌షాప్‌కు తరలించి విద్యుత్ బస్సుకు అవసరమైన మార్పులు చేశారు. రూ.90 లక్షలతో గ్రీన్ ఇంద్ర బస్సుగా మార్చారు. విజయవాడలోనే అవసరమైనన అన్ని ట్రయల్ రన్స్ నిర్వహించారు. అనంతరం ఈ ఏడాది జూన్ నెలలో ఈ బస్సును విజయవాడ నుంచి తిరుపతికి పంపించి ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ బస్సు గంటన్నరలోనే ఛార్జ్ అవుతుంది.. గంటకు 80 కిలోమీటర్ల వేగంతో వెళుతుంది. పాత బస్సుల్ని అలా వదిలేయకుండా ఇలా విద్యుత్ బస్సులుగా మారిస్తే బావుంటుందనే ఆలోచన చేస్తున్నారు. మొత్తం మీద ఆర్టీసీ గ్రీన్ ఇంద్ర బస్సు అందుబ్బటులోకి వచ్చింది.

## ఫేక్ వీడియోలు, ఆడియోలతో దుష్ప్రచారం.. మాజీ మంత్రి జోగి రమేష్ సంచలన వ్యాఖ్యలు..



**విజయవాడ, ఆగస్టు 24, పెన్ పవర్:** సమాజానికి ఏమాత్రం అవసరం లేని.. వ్యక్తిగత కుటుంబ వ్యవహారాలను మీడియాలో ఎలా పడితే అలా రచ్చ చేయడంపై వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కుటుంబంపై ఇటీవల నమోదైన కేసుతో పాటు సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న దుష్ప్రచారంపై ఆయన అమరావతిలో మీడియా ముందుకు వచ్చి తొలిసారిగా విస్తృతంగా వివరణ ఇచ్చారు. తల్లిదండ్రులుగా తమ కుమారుడు రాజీవ్, కోడలు మేఘనల మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించేందుకు శాయశక్తులా ప్రయత్నించామని జోగి రమేష్ తెలిపారు. పెళ్లి తర్వాత తన కోడలిని కన్న కూతురిలాగే చూసుకున్నామని.. దంపతుల మధ్య సఖ్యత కోసమే తాము నిరంతరం తాపత్రయపడ్డామని పేర్కొన్నారు. అయితే మనస్పర్థలు తీవ్రమవ్వడంతో వివాదం చివరికి కోర్టు దాకా వెళ్ళిందని వివరించారు. ఈ క్రమంలోనే జూన్ 8న విడాకుల కోసం పిటిషన్ దాఖలు కాగా.. జూలై 24న తమ కుటుంబంపై మేఘన పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యవహారం న్యాయస్థానం పరిధిలో ఉన్నందున పూర్తి వివరాలపై తాను ఎక్కువగా మాట్లాడలేనని స్పష్టం చేశారు.అయితే ఈ కుటుంబ వివాదాన్ని అడ్డుపెట్టుకుని తనపై, తన కుటుంబ సభ్యులపై పగబట్టినట్లు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నెల రోజులుగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ఫేక్ వీడియోలు, ఆడియోలు సృష్టించి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా ఎఫ్ఐఆర్‌లో తమ కుటుంబంపై మతమార్పిడి వంటి అనవసరమైన ఆరోపణలు చేర్చడాన్ని ఆయన తప్పుపట్టారు. తమ భార్య ఇంట్లో ప్రార్థనలు చేయడం.. బైబిల్ చదవడం నేరమా అని ప్రశ్నించిన ఆయన, తమ కుటుంబం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని తేల్చిచెప్పారు. తిరుపతి, శ్రీశైలం, దుర్గగుడి సందర్శనలతో పాటు యాగాల్లో కూడా తమ కుటుంబం పాల్గొంటుందని గుర్తుచేశారు.ఇదే సమయంలో తన కోడలు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కార్యాలయానికి వెళ్లిన వీడియోలను ప్రస్తావిస్తూ ఈ పర్సనల్ మ్యాటర్ వెనుక రాజకీయ జోక్యం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని.. సరైన సమయంలో వాటన్నింటినీ బయటపెడతానని హెచ్చరించారు. ఎన్టీఆర్, అక్కినేని వంటి పెద్ద పెద్ద ప్రముఖుల కుటుంబాల్లోనూ వ్యక్తిగత సమస్యలు ఉండవా అని ప్రశ్నించిన జోగి రమేష్.. తనలాంటి బీసీ నాయకుడిని రాజకీయంగా దెబ్బతీయడానికే ఈ స్థాయి దిగజారుడు రాజకీయం చేస్తున్నారని నిలదీశారు.కుటుంబ సమస్యను కుటుంబ పరిధిలోనే లేదా చట్టపరంగా ముగించుకోవాల్సి ఉండగా.. దానిని బహిరంగ చర్చగా మార్చడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. కోర్టు పరిధిలో ఉన్న ఈ అంశంలో ఇరు వర్గాల వాదనలు.. పోలీసుల సమగ్ర దర్యాప్తు పూర్తయిన తర్వాతే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని స్పష్టం చేశారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## భారత రక్షణ రంగంలో సరికొత్త శకం: సైన్యంలోకి 100% స్వదేశీ 'షేర్' ఏకే-203



భారతీయ సైన్యాన్ని మరింత శక్తిమంతంగా తీర్చిదిద్దే దిశగా మన రక్షణ రంగం మరొక చారిత్రాత్మక ముందడుగు వేసింది. దశాబ్దాలుగా మన సరిహద్దులను కాపాడుతున్న ఇన్‌సాస్ రైఫిళ్ల స్థానంలో అత్యంత ఆధునికమైన 'ఏకే-203' అసాల్ట్ రైఫిళ్లు భారత సైన్యంలోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నాయి. 'షేర్' అని పిలుచుకునే ఈ సమర్థవంతమైన ఆయుధం సంపూర్ణంగా 100 శాతం స్వదేశీ భాగాలు.. ముడిసరుకుతో భారతదేశంలోనే తయారవడం ప్రశంసనీయం.

**అమేఠీ కేంద్రంగా రూపుదిద్దుకున్న 'ఆత్మనిర్భర్' ఆయుధం**

ఉత్తరప్రదేశ్‌లోని అమేఠీ జిల్లా కోర్వా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఇండో-రష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఆర్ఆర్.పీఎల్) నేతృత్వంలో ఈ ఆయుధాల ఉత్పత్తి వేగవంతమైంది. గతంలో కేవలం కొన్ని భాగాలను స్థానికంగా అసెంబుల్ చేయడానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రతి చిన్న విడిభాగాన్ని ముడిసరుకును భారత పరిశ్రమల నుంచే సేకరించి నిర్మించడం ద్వారా భారత్ తన సమగ్ర రక్షణ తయారీ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. ఇప్పటికే తొలి దశ ఫైరింగ్ , బరస్ట్ పరీక్షలు విజయవంతమై ప్రోత్సాహకర ఫలితాలను సాధించాయి.

**అసాధారణ వేగం.. ఎదురులేని శక్తి**

సాంకేతికంగా ఏకే-203 ఒక అత్యుత్తమ గ్యాస్ ఆపరేటెడ్ అసాల్ట్ రైఫిల్. శత్రువుల గుండెల్లో నిద్రపోయేలా చేసే ఈ రైఫిల్ ప్రత్యేకతలున్నాయి. ఫైరింగ్ వేగంతో నిమిషానికి ఏకంగా 700 రౌండ్ల వరకు బుల్లెట్లను వర్షంలా కురిపించగలదు. సుమారు 3.6 కిలోల బరువు ఉండే ఈ ఆయుధం 800 మీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం సమర్థవంతంగా ఛేదించగలదు. 7.62ఐ39 మిమీ కాలిబర్ బుల్లెట్లను ఉపయోగించడం వల్ల తక్కువ, మధ్యస్థ దూరాల్లో అత్యంత బలమైన ప్రభావం చూపుతుంది.

**2030 నాటికే 6 లక్షల రైఫిళ్ల ఉత్పత్తి లక్ష్యం**

భారత సైన్యానికి మొత్తం 6,01,427 ఏకే-203 రైఫిళ్లను అందించడానికి ఐఆర్ఆర్.పీఎల్ ఒప్పందం కుదుర్చుకుంది. రక్షణ అవసరాల దృష్ట్యా ఈ సంస్థ తన ఉత్పత్తి సామర్థ్యాన్ని ఊహించని రీతిలో పెంచుతోంది. ప్రతి 100 సెకన్లకు ఒక 'షేర్' రైఫిల్‌ను తయారు చేసే సాంకేతిక వేగాన్ని అందుకుంది. దీని ద్వారా ఏడాదికి 1.5 లక్షల రైఫిళ్లను ఉత్పత్తి చేస్తూ నిర్దేశిత 2032 గడువు కంటే దాదాపు ఏడాది ముందే.. అంటే 2030 చివరి నాటికే మొత్తం ఆర్డర్‌ను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.
రక్షణ ఉత్పత్తుల స్వయంసమృద్ధిలో ఈ 'షేర్' రైఫిల్ నవభారత విప్లవానికి ప్రతీక. మన సైనికులకు ఆధునిక రక్షణను అందించడమే కాకుండా 'మేక్ ఇన్ ఇండియా' స్ఫూర్తితో రక్షణ రంగాన్ని ఆత్మనిర్భర భారత్ వైపు నడిపిస్తున్న ఘనమైన ఘట్టమిది.

## డిస్కౌంట్ పేరుతో నిజంగా డబ్బు ఆదా చేస్తున్నామా.. లేక ఖర్చు పెంచుకుంటున్నామా?




"50% ఆఫ్" అనే బోర్డు కనిపించగానే మీ మెదడులో ఆనందపు బెల్లు మోగుతోందా?
"బాబోయ్.. సగం ధరే!" అని సంబరపడుతూ కార్ట్‌లోకి ఆ వస్తువును తోసేస్తున్నారా? అయితే ఆగండి. మీరు డబ్బులు ఆదా చేయడం లేదు.. మార్కెటింగ్ గాలానికి ఎర అయ్యి చిక్కుకుంటున్నారు. 'ఉచితం', 'ఫ్లాష్ సేల్' అనే రంగుల వలలో పడి మీ జేబుకు మీరే చిల్లు పొడుచుకుంటున్న ఆ షాకింగ్ నిజాలేంటో ఇప్పుడు చూద్దాం..
షాపింగ్ మాల్స్ నుంచి ఈ-కామర్స్ వెబ్‌సైట్ల వరకు ఎక్కడ చూసినా '50% తగ్గింపు', 'ఒకటి కొంటే ఒకటి ఉచితం', 'పరిమిత కాల ఆఫర్', 'ఫ్లాష్ సేల్' వంటి ఆకర్షణీయమైన ఆఫర్లు మనల్ని నిరంతరం ఆకట్టుకుంటూనే ఉంటాయి. డిస్కౌంట్ బోర్డు కనిపించగానే చాలామందికి వెంటనే కొనుగోలు చేయాలనే ఆలోచన కలగడం సహజం. తక్కువ ధరకు వస్తువు లభిస్తోందనే సంతోషంతో క్రెడిట్ కార్డులు.. ఆన్‌లైన్ పేమెంట్లు వాడేస్తుంటాం. అయితే ప్రతి డిస్కౌంట్ నిజంగా మనకు డబ్బు ఆదా చేస్తోందా? లేక మనకు తెలియకుండానే జేబుకు పెద్ద చిల్లు పెడుతోందా? అనే విషయాన్ని లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది.

**ఆదా అనుకోవడం మన భ్రమేనా?**

ఉదాహరణకు ?2,000 విలువైన ఒక వస్తువు డిస్కౌంట్‌లో ?1,000కి దొరికిందనుకుందాం. సాధారణంగా మనం '?1,000 ఆదా చేశాం' అని మురిసిపోతుంటాం. కానీ అసలు ప్రశ్న ఏంటంటే ఆ వస్తువు మనకు నిజంగా అవసరమా? ఒకవేళ ఆ వస్తువుతో మనకు ఎలాంటి అవసరం లేకపోతే వాస్తవానికి మనం ?1,000 ఆదా చేయలేదు.. అనవసరంగా ?1,000 ఖర్చు చేశాం. అవసరమైన వస్తువును సాధారణం కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసినప్పుడు మాత్రమే అది నిజమైన 'ఆదా' అవుతుంది.

**50% ఆఫ్ వెనుక సైకాలజీ**

డిస్కౌంట్ శాతం పెద్దగా కనిపిస్తే మన మెదడు దాన్ని ఒక గొప్ప 'అవకాశం'గా భావిస్తుంది. 'ఈ ఆఫర్ ఇప్పుడే ఉంది.. తర్వాత ఉండదు' అనే లిమిటెడ్ టైమ్ ఆఫర్ సందేశాలు కొనుగోలుదారుడిపై మానసిక ఒత్తిడిని పెంచుతాయి. దానికి తోడు ఫ్లాష్ సేల్ కూడా వినియోగదారులు ఆలోచించే సమయం ఇవ్వకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిస్తాయి.అలాగే 'ఒకటి కొంటే ఒకటి ఉచితం', 'కాంబో ఆఫర్లు' కూడా మరొక చతురతతో కూడిన వ్యూహమే. మనకు ఒక వస్తువు మాత్రమే అవసరమైనప్పటికీ.. రెండోది ఉచితంగానో లేక తక్కువ ధరకో వస్తుందనే ఆశతో అదనంగా ఖర్చు చేస్తాం. చివరికి 'ఉచితంగా వచ్చింది' అనుకున్న వస్తువు కోసం కూడా మన జేబు నుంచే డబ్బులు వెళ్తాయి.

**' నిజంగా అసలు ధరేనా?**

'?5,000 ఎమ్మార్పీ ఇప్పుడు ?2,499 మాత్రమే' అనే ప్రకటన చూసినప్పుడు ?2,501 ఆదా చేస్తున్నామనిపిస్తుంది. కానీ ఆ ?5,000 అనేది నిజంగా మార్కెట్ సాధారణ ధరేనా అంటే చాలా సందర్భాల్లో కాదనే చెప్పాలి. డిస్కౌంట్‌ను భారీగా చూపించడానికి కొన్ని కంపెనీలు పోలిక ధరను ముందే పెంచి చూపిస్తుంటాయి. అందుకే డిస్కౌంట్ శాతాన్ని చూసి మోసపోకుండా మార్కెట్‌లో అదే వస్తువు ఇతర చోట్ల ఎంతకు లభిస్తుందో సరిపోల్చి చూడటం ముఖ్యం.

**చిన్న డిస్కౌంట్లు.. పెద్ద మొత్తంలో ఖర్చులు**

?300, ?500, ?700 అంటూ చిన్న చిన్న ఆఫర్లలో చేసే కొనుగోళ్లు ఒక్కోసారి మనకు పెద్దగా అనిపించవు. కానీ నెల చివరికి వాటన్నింటినీ కలిపి చూస్తే వేల రూపాయలు అనవసరంగా ఖర్చయి ఉంటాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ , ఈఎంఐ, 'ఇప్పుడే కొనండి, తర్వాత చెల్లించండి' సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో 'ఇప్పుడు కొని.. తర్వాత చెల్లించవచ్చు' అనే భావనతో జనం పరిమితికి మించి ఖర్చు చేస్తున్నారు.ఈ డిస్కౌంట్లు కేవలం వినియోగదారులను ఆకర్షించడానికే కాదు.. రిటైలర్లు తమ పాత స్టాక్‌ను క్లియర్ చేసుకోవడానికి.. అమ్మకాలు పెంచుకోవడానికి ఉపయోగించే మార్కెటింగ్ వ్యూహాలు. అందుకే తదుపరి సారి మీరు ఏదైనా ఆఫర్ చూసినప్పుడు ఒక్క క్షణం ఆగి ఆలోచించండి. "ఈ వస్తువు నాకు నిజంగా అవసరమా? లేక డిస్కౌంట్ ఉందనే కారణంతోనే కొంటున్నానా?" అని ఆలోచించి కొనండి..

# చెరువులైన వీధులు, నడుములోతు నీరు.. రాజధాని మౌలిక వసతులపై ప్రశ్నలు



ఢిల్లీ అనగానే ప్రపంచ వేదికలపై మన దేశ సౌందర్యానికి, ఆధునిక అభివృద్ధికి అద్దం పట్టే మహానగరం గుర్తుకొస్తుంది. కానీ, కొన్ని గంటల వర్షం పడితే చాలు సంగమ్ విహార్ నుంచి జైసింగ్ రోడ్డు వరకు నడుములోతు నీళ్లతో చెరువులను తలపించడం మన పట్టణ ప్రణాళికలోని డొల్లతనాన్ని బయటపెడుతోంది. విమానాలు దారి మళ్లడం, రహదారులు జలమయం కావడం వెనుక కేవలం వర్షం మాత్రమే ఉందా లేదా మన పాలకుల ప్రణాళికారాహిత్యం ఉందా అనే ప్రశ్నలు ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తున్నాయి..

**గ్లోబల్ సిటీ బిరుదులు.. చిన్న వర్షానికే స్తంభనలు:**

మనం స్మార్ట్ సిటీల గురించి, ప్రపంచ స్థాయి మౌలిక వసతుల గురించి గొప్పగా మాట్లాడుకుంటూ ఉంటాం. కానీ, దేశ రాజధానిలో నడుములోతు నీళ్లు నిలిచిపోవడం చూస్తుంటే ఆ మాటలన్నీ ప్రచారానికే పరిమితమా అనే అనుమానం రాకమానదు. ఇక విమానాలు నిలిచిపోవడం, ప్రయాణికులు ఇబ్బంది పడటం అనేది కేవలం ఒక రోజు సమస్య కాదు; ఇది ప్రతి వర్షాకాలంలోనూ పునరావృతమయ్యే ఒక పరిపాలనా వైఫల్యం.

**పాతబడిన డ్రైనేజీ.. పరిమితి దాటిన కాంక్రీటైజేషన్ :**

ఈ పరిస్థితికి ప్రధాన కారణం దశాబ్దాల క్రితం నాటి డ్రైనేజీ వ్యవస్థలను నేటి జనాభాకు తగ్గట్లుగా మార్చకపోవడమే. నగరం అంతటా వర్షపు నీరు భూమిలోకి ఇంకిపోకుండా కాంక్రీట్ రోడ్లు, బిల్డింగులు కట్టేశారు కానీ, ఆ నీరు బయటకు వెళ్లే దారులను మాత్రం మూసేశారు. ఇక ప్రకృతి ఇచ్చిన వర్షాన్ని సురక్షితంగా బయటకు పంపే నాచురల్ డ్రైనేజ్ మార్గాలను ఆక్రమించేయడం వల్లే ఈ అర్బన్ ఫ్లడింగ్ సమస్య వస్తోంది.

**ముందస్తు ప్రణాళికారాహిత్యం ఎవరిది?**

వర్షాకాలం రాకముందే డ్రెయిన్లలో పూడిక తీయడం, అడ్డంకులను తొలగించడం అధికారుల కనీస బాధ్యత. అయితే, ప్రతిసారీ వర్షం పడి రోడ్లు మునిగిపోయాక యంత్రాలను దించడం, ట్రాఫిక్ అడ్వైజరీలు జారీ చేసి చేతులు దులుపుకోవడం అలవాటైపోయింది. కేవలం వాతావరణాన్ని నిందిస్తూ కాలయాపన చేయడం మానేసి, లోపభూయిష్టమైన నగర నిర్మాణ శైలిని బాగుచేయడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అంటున్నారు విశ్లేషకులు.
ట్యాక్స్ కడుతున్న పౌరుడికి వర్షం పడినప్పుడు సురక్షితంగా ఇల్లు చేరడం ఒక ప్రాథమిక హక్కు. రాజధాని నగరం ఎదుర్కొంటున్న ఈ నీటి ముంపు సమస్యను కేవలం ఒక తాత్కాలిక ఇబ్బందిగా చూడకుండా, శాశ్వతమైన పట్టణ ప్రాజెక్టుల ద్వారా పరిష్కరించాలి. ఇక డ్రైనేజీ వ్యవస్థలను పూర్తిస్థాయిలో ఆధునీకరించకపోతే, పర్యావరణ మార్పుల వల్ల రాబోయే రోజుల్లో ఈ నడుములోతు నీళ్లు ఇంకెంత పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయో ప్రభుత్వం గుర్తించి చర్యలు చేపట్టాలి అని ప్రజలు కోరుతున్నారు.

# చిన్న Subscriptions.. పెద్ద భారం: మన జీతాన్ని కరిగిస్తున్న Digital ఖర్చులు!




ఒకప్పుడు సగటు కుటుంబ బడ్జెట్‌లో కేవలం డీటీహెచ్, న్యూస్ పేపర్ మాత్రమే ఉండేవి. కానీ నేడు డిజిటల్ యుగంలో ఆ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. నెట్‌ఫ్లిక్స్, జియో-హాట్‌స్టార్, ప్రైమ్ వీడియో వంటి ఓటీటీలతో పాటు స్పాటిఫై, యూట్యూబ్ ప్రీమియం, గూగుల్ వన్ క్లౌడ్ స్టోరేజ్, గేమింగ్ ప్యాక్‌లు .. అధునాతన ఏఐ (గూ×) టూల్స్ వరకు ప్రతి ఒక్కటి మన మంత్లీ బడ్జెట్‌లోకి నిశ్శబ్దంగా చేరిపోయాయి. నెలకు కేవలం రూ.149 మాత్రమే! అనే ఆకర్షణీయమైన ధరల స్ట్రాటజీ మనకు ఖర్చు చాలా తక్కువగా అనిపించేలా చేస్తుంది. కానీ అన్నింటినీ కలిపి లెక్కకడితే అది ప్రతి నెలా మన జీతంలో కనిపించకుండా పెరిగిపోతున్న ఒక పెద్ద ఫైబర్ (అన్ ఎక్స్‌పెక్టెడ్) ఎక్స్‌పెన్స్‌గా మారుతోంది.
ఈ డిజిటల్ లైఫ్‌స్టైల్‌లో పర్సనల్ డూప్లికేషన్ ఖర్చులు.. ఆటో-రెన్యూవల్స్ ప్రధాన సమస్యగా మారాయి. ఒకే ఇంట్లో వేర్వేరు వ్యక్తులు ఒకే సేవ కోసం వేర్వేరు సబ్‌స్క్రిప్షన్లు తీసుకోవడం వల్ల ఊహించని ధనం వృథా అవుతోంది. ఉచిత వర్షన్లు అందుబాటులో ఉన్నా కానీ.. అడ్వర్‌టైజ్‌మెంట్ల గోల లేకుండా కన్వీనియన్స్ పొందడం కోసమే ఎక్కువమంది ప్రీమియం వర్షన్ వైపు మొగ్గు చూపుతున్నారు. దీనికి తోడు మనకు తెలియకుండానే ఖాతాల నుంచి కట్ అయ్యే ఆటో-డెబిట్ ఫీచర్ వల్ల చాలామంది తాము ఉపయోగించని సేవలకి కూడా నెలనెలా బిల్లులు చెల్లిస్తూనే ఉన్నారు. మనం ఒకప్పుడు వస్తువులను కొనుగోలు చేసే యాజమాన్య సంస్కృతి నుండి ఇప్పుడు సర్వీసులను అద్దెకు తీసుకునే సబ్‌స్క్రిప్షన్ కల్చర్ వైపు వేగంగా మారుతున్నాము.ఒక వ్యక్తి ఆదాయ స్థాయిని బట్టి ఈ సబ్‌స్క్రిప్షన్ల ట్రెండ్ కూడా మారుతోంది. ఉదాహరణకు నెలకు రూ.50,000 జీతం పొందే ఒక వ్యక్తి నెలకు 1000 నుండి 1500 వరకు కేవలం బేసిక్ ఓటీటీలు, మ్యూజిక్ యాప్‌ల కోసం వెచ్చిస్తే.. అదే 1 లక్ష జీతం సంపాదించే వ్యక్తి ప్రొఫెషనల్ ఏఐ టూల్స్.. హై-ఎండ్ క్లౌడ్ స్టోరేజ్.. ఓవర్సీస్ స్ట్రీమింగ్ సేవలతో నెలకు రూ.4000 నుండి రూ.6000 వరకు వెచ్చిస్తున్నట్లు గమనించవచ్చు. మునుముందు రోజుల్లో ఏఐ టూల్స్ కూడా ఓటీటీల మాదిరిగానే ప్రతి ఇంటా నిత్యావసర వ్యయంగా మారే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.
సబ్‌స్క్రిప్షన్ పరిశ్రమ భారతదేశంలో భారీగా విస్తరిస్తోందని గణాంకాలు సూచిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో వీడియో సబ్‌స్క్రిప్షన్లు ఇప్పటికే 200 మిలియన్ల మార్కును దాటగా.. పెయిడ్ మ్యూజిక్ సబ్‌స్క్రిప్షన్లు 2025 నాటికి 14 మిలియన్లకు చేరాయని కథనాలొస్తున్నాయి. ఇవి 2028 నాటికి ఏకంగా 28 నుండి 30 మిలియన్లకు చేరవచ్చని ఈవై-ఐఎంఐ సర్వే సంస్థ అంచనా వేసింది. ఈ అంకెలు మన సమాజంలో డిజిటల్ సర్వీసులపై పెరుగుతున్న ఆధారపడటానికి .. సబ్‌స్క్రిప్షన్ ఆర్థిక వ్యవస్థ ఎంత బలంగా రూపుదిద్దుకుంటోందో చెప్పడానికి స్పష్టమైన ఆధారాలు.
డిజిటల్ సేవలు ఒక్కొక్కటిగా చూస్తే అరచేతిలో ఇమిడిపోయే చిన్న చిన్న వ్యయాలుగానే కనిపిస్తాయి. కానీ ఓటీటీల నుంచి ఏఐ వరకు

ప్రతి నెలా చెల్లించే సబ్‌స్క్రిప్షన్లన్నింటినీ కలుపుకుంటే అది మన వార్షిక బడ్జెట్‌లో ఒక పెద్ద మొత్తాన్ని హరిస్తోంది. అసలు ప్రశ్న ఏంటంటే? మనం నిజంగా మనకు రోజూ అవసరమైన సేవలకే చెల్లిస్తున్నామా? లేక కేవలం తాత్కాలిక సౌకర్యం ఆకర్షణ కోసం ప్రతి నెలా కొత్త సబ్‌స్క్రిప్షన్‌ను జోడించుకుంటూ పోతున్నామా? అనే దానిపై ప్రతి ఒక్కరూ స్వీయ సమీక్ష చేసుకోవాల్సిన సమయం వచ్చింది.

# 1 లక్ష జీతం వచ్చినా మిడిల్ క్లాస్ గానే ఎందుకు అనిపిస్తుంది?



నెలకు ?1 లక్ష సంపాదన.. చాలామంది దృష్టిలో ఇది ఒక డ్రీమ్ శాలరీ. ?50 వేల నుంచి ?1 లక్షకు జీతం పెరిగినప్పుడు ఇక జీవితంలో ఆర్థిక ఇబ్బందులు ఉండవని, 'లైఫ్ సెటిల్' అయిపోయిందని భావిస్తుంటారు. కానీ తీరా చేతికి డబ్బులు వచ్చాక చూస్తే నెలాఖరుకు ఖాతాలో రూపాయి మిగలని పరిస్థితి. భారీ జీతం వస్తున్నప్పటికీ ఇంకా మిడిల్ క్లాస్ స్థాయిలోనే ఉండిపోయామనే భావన దాదాపు ప్రతి ఉద్యోగిని వేధిస్తోంది. అసలు ఈ సమస్య ఎందుకు వస్తోంది? ఆదాయం తక్కువగా ఉండటమా లేక పెరిగిన ఖర్చుల ప్రవాహమా?
నెలకు లక్ష రూపాయిల జీతం అనేది చాలామందికి ఒక పెద్ద మైలురాయి. కానీ వాస్తవంలో పరిస్థితి దానికి పూర్తి భిన్నంగా ఉంటోంది. చేతికి అంత పెద్ద మొత్తం వస్తున్నప్పటికీ నెలాఖరుకు వచ్చేసరికి బ్యాంక్ బ్యాలెన్స్ శూన్యమయ్యే పరిస్థితులు దాదాపు ప్రతి మధ్యతరగతి ఉద్యోగిని వేధిస్తున్నాయి. జీతం ఎంత పెరిగినా ఇంకా మిడిల్ క్లాస్ స్థాయిలోనే ఉండిపోయామనే ఆందోళన వారిని వెంటాడుతోంది. అసలు సమస్య ఆదాయం తక్కువగా ఉండటమా లేక ఆదాయంతో పాటే ఖర్చులు కూడా అపరిమితంగా పెరిగిపోతుండటమా అనేది ప్రధానంగా విశ్లేషించాల్సిన అంశం.ముందుగా కాగితంపై కనిపించే జీతానికి, చేతికి వచ్చే ఆదాయానికి మధ్య ఉన్న తేడాను గుర్తించాలి. లక్ష రూపాయిల జీతం అనగానే అది గ్రాస్ సాలరీనా? లేక టేక్ హోం సాలరీనా అనేది ముఖ్యం. టాక్సులు, ప్రావిడెంట్ ఫండ్, ఇతర మినహాయింపులు పోను చేతికి వచ్చే మొత్తం గణనీయంగా తగ్గుతుంది. దీనికి తోడు హైదరాబాద్, బెంగళూరు, ముంబై వంటి నగరాల్లో జీవన వ్యయం ఆకాశాన్ని తాకుతోంది. సంపాదించే ఆదాయంలో సింహభాగం ఇంటి అద్దెలు, కారు లేదా ఇంటి ఈఎమ్‌ఐలు, పిల్లల పాఠశాల ఫీజులు, నిత్యావసరాలకే సరిపోతోంది. ఫిక్స్డ్ ఖర్చులు పెరిగిపోవడం వల్ల మిగిలే నికర ఆదాయం చాలా తక్కువగా ఉంటోంది.
ఈ సమస్యకు మరో అతిపెద్ద కారణం లైఫ్‌స్టైల్ ఇన్‌ఫ్లేషన్. జీతం పెరిగిన కొద్దీ దానికి తగ్గట్టుగా జీవనశైలి ఖర్చులను పెంచుకుంటూ పోవడమే దీని అర్థం. యాభై వేల జీతం ఉన్నప్పుడు సాధారణ ఇంట్లో ఉంటూ బైక్ వాడే వ్యక్తి, జీతం లక్ష దాటగానే ఖరీదైన ఫ్లాట్‌కు మారడం, కారు కొనడం, తరచూ విహారయాత్రలకు వెళ్లడం చేస్తుంటాడు. సోషల్ మీడియా ప్రభావంతో ఇతరుల విలాసవంతమైన జీవితాలను చూసి మన వద్ద కూడా అవి ఉండాలనే ఆలోచన పెరిగిపోతోంది. కోరికలు అవసరాలుగా మారిపోయి అనవసర వ్యయం పెరుగుతోంది. పైగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం వల్ల కొన్నేళ్ల క్రితం లక్ష రూపాయిలకు ఉన్న కొనుగోలు శక్తి నేడు లేదు. కుటుంబ బాధ్యతలు, తల్లిదండ్రుల వైద్య ఖర్చులు తోడైనప్పుడు ఆ మొత్తం అసలు సరిపోనట్లే అనిపిస్తుంది. ఇక్కడ మనం గ్రహించాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే ఆదాయం పెరగడం వేరు.. సంపద పెరగడం వేరు. ఎంత సంపాదిస్తున్నామనే దానికంటే నెలాఖరుకు ఎంత మిగుల్చుకుంటున్నాం, దానిని ఎక్కడ పెట్టుబడి పెడుతున్నామనేదే ఆర్థిక భద్రతను నిర్ణయిస్తుంది. క్రమం తప్పకుండా పొదుపు చేయడం, అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం, ఇన్వెస్ట్‌మెంట్లను పెంచుకోవడం చేయనంత కాలం జీతం ఎంత పెరిగినా మిడిల్ క్లాస్ మైండ్‌సెట్ నుంచి, ఆర్థిక ఒత్తిడి నుంచి బయటపడటం సాధ్యం కాదు. పెరిగిన జీతాన్ని వెంటనే ఖర్చులకు మళ్లించకుండా పెట్టుబడుల వైపు మళ్లించినప్పుడే నిజమైన ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తుంది. మనకు డబ్బు తక్కువగా ఉందా? లేక ఆదాయానికి మించి మన ఆశలు, ఖర్చులు పెరుగుతున్నాయా? జీతం సంఖ్య పెరగడం విజయానికి సూచిక కావచ్చు.. కానీ సరైన ఆర్థిక నియంత్రణ, పొదుపు మాత్రమే నిజమైన ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఇస్తాయి.

శాంతి కుదర్చాల్సిన వేదికే, వైరుధ్యాలను, పగను బహిరంగంగా బయటపెట్టిందన్నది ఒక వైరుధ్యం. తమిళనాడులోని కోవళంలో జరిగిన 31వ దక్షిణాది మండలి సమావేశం, నీటి విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఎప్పటికైనా ఏకాభిప్రాయానికి రాగలవా? అన్న సందేహాన్ని మరింత బలపరిచింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన మహాబలిపురం సమీపంలోని కోవళం బీచ్ రిసార్టులో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరి ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రాల మధ్య మెరుగైన సహకారం కోసం అమిత్ షా వాదిస్తున్నా, ఆయన సందేశాన్ని వినడానికి ముఖ్యమంత్రులు సిద్ధంగా లేరు. బదులుగా తమ తమ రాష్ట్రాల దీర్ఘకాలిక డిమాండ్లను గట్టిగా వినిపించారు. దీంతో దక్షిణాది మండలి ఒక కాలం చెల్లిన వేదికగా మిగిలిపోయిందా? అన్న సందేహం కలుగుతుంది. 2014 నుంచి తమ ముందుకు వచ్చిన 1,869 అంతర్రాష్ట్ర వివాదాల్లో 1,445 పరిష్కరించామని, అంటే 80 శాతం విజయ రేటు సాధించామని అమిత్ షా చెప్పుకున్నారు. కానీ కోవళంలో గురువారం జరిగిన చర్చలు చూస్తే, భవిష్యత్తులో ఆ రేటు కొనసాగుతుందా? అన్న సందేహం కలగకమానదు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పరిపాలనాధికారుల సమావేశంలో లేవనెత్తిన అంశాలు, గత దశాబ్దాలుగా అల్లర్లు, ఆందోళనలు, సుదీర్ఘ న్యాయపోరాటాలు, హింసకు కూడా కారణమైన అదే పాత విద్వేషాల నుంచి పుట్టుకొచ్చినవే కావడం గమనార్హం – రాజకీయ నాయకులు అనుభవం నుంచి పాఠాలు నేర్చుకోరన్న సత్యాన్ని ఇది మరోసారి రుజువు చేస్తోంది.

1979లో మొదటిసారి లేవనెత్తిన డిమాండ్‌ను కేరళ ఇప్పటికీ వదులుకోలేదు – తమ భూభాగంలో ఉన్న 120 ఏళ్ల నాటి ముల్లపెరియార్ డ్యామ్‌ను కూల్చివేయాలని, అయితే ఇది తమిళనాడులోని ఎండిపోయిన జిల్లాలకు నీరు అందిస్తోందని కేరళ వాదిస్తోంది. కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్ ఇప్పుడు కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు – కొత్త ముల్లపెరియార్ డ్యామ్ నిర్మాణ వ్యయాన్ని పూర్తిగా కేరళే భరిస్తుందని, డిజైన్, స్థానం, నిర్మాణ బాధ్యతలను తమిళనాడే చూసుకోవచ్చని ఆయన ప్రతిపాదించారు. అయితే, న్యాయపరమైన నిర్ణయాల ప్రకారమే నీటిమట్టాన్ని 152 అడుగులకు పెంచే భద్రతా ప్రమాణాలు కొనసాగాలని, ఏ ఎగువ ప్రాంత జోక్యమైనా మరో రాష్ట్ర న్యాయబద్ధమైన వాటాను ప్రభావితం చేసే అవకాశం ఉంటే అది చట్టపరమైన, సంస్థాగత చట్రంలోనే జరగాలని తమిళనాడు ముఖ్యమంత్రి సీ. జోసెఫ్ విజయ్ స్పష్టం చేశారు. అదేవిధంగా, కావేరి నదీ జలాల పంపిణీపై తమిళనాడుతో దీర్ఘకాలంగా తగవులాడుతున్న కర్ణాటక, మేకెదాటు వద్ద కావేరిపై మరో డ్యామ్ నిర్మించాలని పట్టుబట్టింది. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఈ ప్రాజెక్టు తమిళనాడు, పుదుచ్చేరి రైతులకు కూడా ప్రయోజనం చేకూరుస్తుందని, నదీ జలాల్లో 5 టీఎంసీ మినహా మిగతావన్నీ సహజంగానే తమిళనాడులోకి ప్రవహిస్తాయని హామీ ఇచ్చారు, నీటి పంపిణీ సమస్యలను సామరస్యంగా పరిష్కరించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని హోంమంత్రిని కోరారు. అయితే, పర్యావరణవేత్తలు దీన్ని పర్యావరణ విపత్తుగా భావిస్తుండగా, తమిళనాడు దీన్ని తమకు రావాల్సిన చివరి నీటిబొట్టును కూడా అడ్డుకునే యత్నంగా చూస్తోంది – వివిధ వర్గాల నుంచి


## వియ్యం! కయ్యం!!

దీనికి వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, కోవళం సమావేశంలో కర్ణాటక తన ప్రాజెక్టుకే కట్టుబడి ఉంది, ఇది తమిళనాడు నీటి కొరతను పరిష్కరించడానికి కూడా సాయపడుతుందని అంచనా వేయడం విశేషం. కోర్టు తీర్పులు, ట్రిబ్యునల్ నిర్ణయాలకు అన్ని రాష్ట్రాలూ కట్టుబడి ఉండాలని తమిళనాడు పట్టుబట్టడంతో, కావేరి నీటి నిర్వహణ ప్రాధికార సంస్థ నిర్ణయాలను సకాలంలో అమలు చేయాలని విజయ్ నొక్కిచెప్పారు. కృష్ణా నదీ జలాల వివాదాన్ని ఆంధ్రప్రదేశ్‌తో పరిష్కరించాలని, దిగువ ప్రాంత హక్కులను చట్టపరమైన చట్రంలోనే రక్షించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి–కావేరి నదుల అనుసంధానం ద్వారా 500 టీఎంసీలకు పైగా నీటిని తమిళనాడుకు తరలించే ప్రతిపాదనను ముందుకు తెచ్చారు, ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు సమన్వయంతో పనిచేయాలన్నారు.

గత తరాల నాయకుల కాలంలో మొదలైన ఈ వివాదాలు, పలు కోర్టు జోక్యాలు, శాంతి కార్యక్రమాలు జరిగినా, దక్షిణాది మండలి వంటి ఉమ్మడి వేదికలపై ఇప్పటికీ ప్రతిధ్వనిస్తుండటం ఒక విషాదమే –ఆధునిక కాలపు నాయకులు కూడా, సామాన్య ప్రజల అవసరాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం కంటే, పోరాటాలను కొనసాగించడంపైనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్టు కనిపిస్తోంది. కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ వివాదాలు, ఇప్పటి తరం ముఖ్యమంత్రుల మధ్యే కొత్త రూపంలో ప్రతిబింబిస్తున్నాయి. చిత్రమేమిటంటే, ఇదే సమావేశంలో డీలిమిటేషన్ అంశం కూడా చర్చకు వచ్చింది. 1971 జనాభా లెక్కల ఆధారంగా వచ్చే 25 ఏళ్లపాటు లోక్‌సభ స్థానాల సంఖ్యను 543కే పరిమితం చేయాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేయాలని కర్ణాటక సీఎం శివకుమార్ మండలిని కోరారు. దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణలో మెరుగ్గా పనిచేసినందుకు శిక్షించబడకూడదన్న ఆందోళన ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది. "సొంత రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవడంలో తప్పేమీ లేదు, కానీ ఆ ప్రయోజనాలను కాపాడుకోవడం వల్ల ఇతర రాష్ట్రాలు నీటిని పొందలేకపోతే, అది సమస్యే" అని సహకార పరిష్కారాలను కనుగొనాలని అమిత్ షా నేతలకు విజ్ఞప్తి చేశారు. ఈ మాటల్లో నిజాయితీ ఉన్నా, ఆచరణలో అది ఎంతవరకు సాధ్యమవుతుందన్నదే అసలైన ప్రశ్న. మహానదులను అనుసంధానించాలన్న ఆలోచన మరోసారి తెరపైకి వచ్చినా, ఇలాంటి బృహత్తర ప్రాజెక్టులు గాలిలో మేడలు కట్టడం లాంటివేనని గత అనుభవాలు చెబుతున్నాయి. రాజకీయ నాయకులు తమ రాష్ట్రాల న్యాయమైన హక్కులను కాపాడుకోవడం సహజమే అయినా, పరస్పర విశ్వాసం, శాస్త్రీయ ఆధారాలు, దీర్ఘకాలిక దృక్పథం లేకుండా కేవలం రాజకీయ ప్రకటనలతో, ప్రతిపాదనలతో ఈ దశాబ్దాల నాటి వివాదాలు పరిష్కారమవుతాయని ఆశించడం అత్యాశే. దక్షిణాది మండలి నిజమైన అర్థంలో సహకార సమాఖ్యవాదానికి వేదికగా మారాలంటే, రాష్ట్రాలు తమ రాజకీయ కోణాలను పక్కనబెట్టి, శాస్త్రీయ, న్యాయబద్ధమైన పరిష్కారాల దిశగా చిత్తశుద్ధితో అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నీటి కోసం జరిగే ఈ యుద్ధాలు దశాబ్దాలుగా మారని ముఖచిత్రమే. రాజకీయ నాయకులు మారినా, వివాదాల మూలాలు మారడం లేదు. నిజమైన సహకార సమాఖ్యవాదం సాకారం కావాలంటే, ప్రకటనలు కాదు, చిత్తశుద్ధితో కూడిన చర్యలే కావాలి!

---

### పనికొచ్చే పలుకు



## మారాల్సింది.. ఆలోచనా ధోరణి

మనం ఒక పనిని "తప్పనిసరిగా చేయాలి" అనుకున్నప్పుడు, అది ఒక భారంలా అనిపిస్తుంది. కానీ అదే పనిని "చేసే అవకాశం నాకు దక్కింది" అని అనుకుంటే, అది కృతజ్ఞతలా మారుతుంది. ఈ చిన్న దృక్పథ మార్పు వెనుక దాగివున్న శక్తిని చాలామంది గుర్తించరు. ఒకే పని, ఒకే బాధ్యత –కానీ దాన్ని చూసే కోణం మారితే, దాని ప్రభావం మన మనసుపై పూర్తిగా మారిపోతుంది. ఉదయాన్నే లేచి పిల్లలను స్కూలుకు తయారు చేయడం, ఆఫీసుకు వెళ్లడం, తల్లిదండ్రుల ఆరోగ్య బాధ్యతలు చూసుకోవడం –వీటన్నింటినీ "చేయాల్సిందే" అనుకుంటే విసుగు పుడుతుంది. కానీ "ఇవన్నీ చేయగలిగే శక్తి, అవకాశం నాకు ఉంది" అనుకుంటే, అదే పని తృప్తినిస్తుంది.

ఈ ఆలోచనకు మద్దతుగా అమెరికన్ రచయిత్రి మెలొడీ బీటీ ఇలా అంటారు: Gratitude turns what we have into enough. అంటే, కృతజ్ఞతా భావం మన దగ్గరున్నదాన్నే సరిపడేదిగా మారుస్తుంది. ఈ ఒక్క వాక్యంలో జీవితాన్ని మార్చే శక్తి దాగివుంది. మనకు ఏది లేదో దానిపై దృష్టి పెడితే అసంతృప్తి పెరుగుతుంది. మన దగ్గర ఏముందో దానికి కృతజ్ఞత చూపిస్తే తృప్తి పెరుగుతుంది. ఇదే సూత్రాన్ని మన దైనందిన బాధ్యతలకు అన్వయిస్తే, జీవితం పూర్తిగా కొత్త కోణంలో కనిపిస్తుంది.

ఇవాళ మనం విసుక్కుంటూ చేసే ఎన్నో పనులను ఒక్కసారి గుర్తుచేసుకోండి. పిల్లలతో గడపడం, వారి హోంవర్క్ చూడటం, తల్లిదండ్రులతో సమయం గడపడం, ఆరోగ్యంగా ఉన్నప్పుడు రోజువారీ పనులు చేయగలగడం. వయసు పైబడిన తర్వాత, శరీరం సహకరించని రోజుల్లో, లేదా ఆ మనుషులే మన పక్కన లేని సమయంలో, ఈ రోజు మనం విసుక్కుంటున్న పనులనే మళ్లీ ఒక్కసారైనా చేయగలిగితే బాగుండని కోరుకుంటాం. ఇదే జీవితంలోని పెద్ద వైరుధ్యం. మనం కలిగివున్నప్పుడు దాని విలువ తెలియదు, కోల్పోయాక మాత్రమే దాని ప్రాముఖ్యత అర్థమవుతుంది.

ఈ ఆలోచనా ధోరణి మార్పు మన లైఫ్‌స్టయిల్‌ను ఎలా మారుస్తుందో పరిశీలిస్తే –మొదటిది, ఒత్తిడిస్థాయి గణనీయంగా తగ్గుతుంది. "చేయాలి" అనే ఒత్తిడితో కూడిన భాష బదులు, "చేసే అవకాశం ఉంది" అనే కృతజ్ఞతా భావంతో కూడిన భాషను వాడితే, మెదడులో ఒత్తిడి హార్మోన్ల విడుదల తగ్గుతుందని మానసిక శాస్త్ర పరిశోధనలు చెబుతున్నాయి. రెండోది, సంబంధాలు మెరుగుపడతాయి. మీ కుటుంబ సభ్యులతో గడిపే ప్రతి క్షణాన్ని భారంగా కాకుండా అవకాశంగా చూస్తే, ఆ సమయంలో మీరు మరింత ప్రేమతో, ఓపికతో ఉంటారు. మూడోది, పని నాణ్యత పెరుగుతుంది. కృతజ్ఞతతో చేసే పనిలో మరింత శ్రద్ధ, సృజనాత్మకత కనిపిస్తుంది.

ఈ చిన్న మార్పును అలవాటు చేసుకోవడానికి ఒక సులభమైన పద్ధతి ఉంది. ప్రతిరోజూ ఉదయం, మీరు చేయాల్సిన పనుల జాబితాను చూసినప్పుడు, ప్రతి పని ముందు మనసులో "నాకు ఈ అవకాశం దక్కింది" అని చెప్పుకోండి. మొదట్లో కృత్రిమంగా అనిపించినా, క్రమంగా ఇది మీ సహజ ఆలోచనా విధానంగా మారిపోతుంది. గుర్తుంచుకోండి –జీవితంలో ఏది మారకపోయినా, దాన్ని చూసే మీ దృక్పథం మారితే, అదే జీవితం పూర్తిగా భిన్నంగా అనుభూతి చెందుతుంది. మారాల్సింది పరిస్థితులు కాదు, మన ఆలోచనా ధోరణే.

---

# మాయమవుతున్న మౌనరోగం!

జూన్ 6న జంతర్‌మంతర్ నుంచి మొదలై దేశవ్యాప్తంగా వేగంగా వ్యాపించిన 'కాక్రోచ్' (బొద్దింకలు), 'దిమాగీ నక్సల్స్' ఉద్యమం, భారత రాజకీయ కథనాన్నే శాశ్వతంగా మార్చేసింది. ఈ ఉద్యమం సృష్టించిన మార్పును ఇప్పుడు ఎవరూ తిరగరాయలేరు. నేటి వాస్తవ పరిస్థితిని చూస్తే, "ఇదేం జరిగింది? ఎప్పుడు జరిగింది? ఎలా జరిగింది?" అని ఆశ్చర్యంతో ప్రశ్నించుకోవాల్సిన స్థాయిలో పరిస్థితులు మారిపోయాయి. ఇది అద్భుతమేనా? దీని ఘనత భారత యువతదేనా? నిస్సందేహంగా అవుననే సమాధానం చెప్పాలి. ఈ విజయం అసలైన ఆచరణాత్మక పరంగా ఏమిటో లెక్కగట్టడం ఇంకా తొందరపాటే అయినా, నైతికంగా, మానసికంగా మాత్రం ఇది స్పష్టమైన విజయమే. ఇది ఒక ఆలోచనా విప్లవానికి నాంది కాగలదా? పిల్లలకు మెరుగైన విద్య అందించాలన్న తమ లక్ష్యాన్ని బొద్దింకలు, దిమాగీ నక్సల్స్ సాధించగలరా? లేక విజయం తెచ్చిన మత్తు, కీర్తి వాసన నాయకులను, వారి అనుచరులను దారి తప్పిస్తుందా? ఈ స్థాయి విజయం రుచి చూడటం, మొదట్లో గట్టిగా డిమాండ్ చేసిన విద్యా సంస్కరణల కోసం మరింత దృఢంగా పనిచేసేలా వారిని ప్రేరేపించవచ్చు, లేదా కీర్తి, ఆరాధన అలల్లో వారు కొట్టుకుపోవచ్చు. ప్రస్తుతానికి మాత్రం, లక్షలాదిమంది కోరుకున్నా, గొంతెత్తే ధైర్యం లేని దాన్ని వీరు సాధించారు కాబట్టి, వారి విజయ క్షణాన్ని వారికి దక్కనివ్వాలి. సింపుల్‌గా చెప్పాలంటే.. 'సర్కార్‌ను కుదిపేశారు'!

ఇప్పుడు ఈ ధ్వని అవరోధాన్ని జెన్–జీ మాత్రమే కాదు, జెన్ ఆల్ఫా కూడా ధైర్యంగా ఛేదించిన తర్వాత, భారత్ సమష్టి మౌనరోగం (లారింగైటిస్) నయమైందని నిశ్చింతగా భావించవచ్చు. 12 ఏళ్ల మౌన వ్రతాన్ని పౌరులు విరమించారు. తమ గొంతును, తమ మెదడులను భారతీయులు తిరిగి కనుగొన్నారు. స్పష్టంగా వెనుకంజలో ఉన్న ప్రభుత్వాన్ని ఎదుర్కొంటూ, తమ ప్రాథమిక రాజ్యాంగ హక్కులను నొక్కిచెబుతూ, లెక్కలేనంతమంది ఆగ్రహావేశులైన, నిరాశకు గురైన భారతీయులు నిర్భయంగా కీలక ప్రశ్నలను లేవనెత్తుతున్నారు.

2014కు ముందటి యుగానికి, జంతర్‌మంతర్ వద్ద జెన్–జీ జన్మనిచ్చిన కొత్త యుగానికి మధ్య విభజన రేఖగా భారత చరిత్ర ఈ కీలక ఘట్టాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రభుత్వ మూర్ఖత్వాన్ని ఎలా వివరించగలం? తమ మేధో శక్తి, ఆర్థిక వనరులు, నిఘా నెట్‌వర్క్‌లు, రహస్య కార్యకలాపాలు, బెదిరింపు వ్యూహాలు ఉన్నప్పటికీ, ఒక్క మార్కెటింగ్ మేధావి కూడా నేతలకు స్పష్టమైన సత్యాన్ని చెప్పలేకపోయారు –యువకిరణాలతో నిండిన భారత్‌ను అలసిపోయిన వృద్ధులు నడుపుతున్నారన్న సత్యాన్ని. 70, 80 ఏళ్ల వయసున్న స్త్రీ, పురుషుల దయాదాక్షిణ్యాలపై అద్భుతమైన యువ దేశం ఆధారపడి ఉంది. వీరిలో చాలామంది స్పష్టంగా వృద్ధులు, నేటి వేగంగా మారుతున్న ప్రపంచంతో పూర్తిగా సంబంధం కోల్పోయినవారు. పాత కాలంలో ఇరుక్కుపోయి, మార్పును అంగీకరించలేని, యువ భారత్ కోరుకుంటున్నది ఏమిటో పాతబడిన అభిప్రాయాలతో వ్యవహరిస్తున్న వారి ధోరణి, చివరకు వారికే ఎదురుతిరిగింది. కాలం చెల్లిన, ప్రాచీనమైన, విసుగుపుట్టించే వారి బోధనా ధోరణి, డొల్ల నీతివాక్యాలు వారికే ప్రతికూలంగా మారుతున్నాయి. జెన్–జీ, జెన్ ఆల్ఫా రెండూ




'జెన్ జీ' (వృద్ధతరం)తో విసిగిపోయాయి. వారి సలహా ఏమిటంటే –ఇంటికి వెళ్లండి, విశ్రాంతి తీసుకోండి, మీరు అందించగలిగే దానికంటే మాకు ఎక్కువ కావాలి. కానీ ఒక్క విషయం గుర్తుంచుకోండి –మేం మిమ్మల్ని వదిలిపెట్టం, అన్నీ గుర్తుంచుకుంటాం.

ఇక అయోమయంలో పడిన మధ్యవయస్కుల తరం సంగతేంటి? కాలాన్ని అకస్మాత్తుగా వెనక్కి తిప్పి, బొద్దింకలతో కలిసి బారికేడ్ల వద్ద పోరాడలేం, 'దిమాగీ నక్సల్స్' అని గర్వంగా చెప్పుకుంటూ సర్కారుకు కష్టమైన ప్రశ్నలు వేయలేం. కానీ మాట్లాడగలం! దానికి వయోపరిమితి లేదు. 12 ఏళ్లకుపైగా, భారత్‌లో అత్యధిక భాగం మౌనంగా ఉండిపోయింది. ఇది ప్రజాస్వామ్యంగా నటిస్తూ నిరంకుశత్వం ఎలా పనిచేస్తుందో చెప్పే శక్తివంతమైన ఉదాహరణ. బెదిరింపులు, శిక్షలు, తప్పుడు కేసులు, నకిలీ ఆరోపణలు ఎదుర్కొంటూ, దేశవ్యాప్తంగా అశక్తులైన ప్రజానీకం మౌనంగా బాధపడటాన్నే ఎంచుకుంది, సర్కారు క్రమంగా మరింత నిరంకుశంగా మారడానికి అవకాశమిచ్చింది. అధికారం, ప్రత్యేకాధికారాల దుర్వినియోగం ఏమాత్రం అడ్డు లేకుండా, ప్రశ్నించబడకుండా సాగింది, త్వరలోనే నిర్లిప్తత ఆవహించింది. ఈ నేతలను కీర్తించినవారు సమృద్ధిగా బహుమతులు పొందారు, అభ్యంతరం చెప్పినవారు పక్కకు నెట్టివేయబడ్డారు. దేశభక్తి ముసుగులో ప్రచారం ఆమోదయోగ్యంగా, లాభదాయకంగా కూడా మారింది. బొద్దింకలు కలప కుప్పల నుంచి బయటకు వచ్చేవరకూ ఇదే పరిస్థితి కొనసాగింది. మంజిల్ కుదిపేయబడింది. దేశవ్యాప్తంగా పిల్లలు తమకు న్యాయబద్ధంగా దక్కాల్సిన నాణ్యమైన విద్య కోసం డిమాండ్ చేస్తుండగా, వారి భవిష్యత్తు ప్రమాదంలో పడింది. జార్ఖండ్‌కు చెందిన ఒక యువతి దీన్ని అద్భుతంగా వ్యక్తం చేసింది –"జార్ఖండ్ 25 ఏళ్ల వయసున్నా, ఇప్పటికీ ఒక ఏడాది వయసున్నట్టే అనిపిస్తుంది" అని.

గత ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు 2.6 కోట్లు తగ్గింది. భారత్‌లో ప్రతిరోజూ 25 ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. ప్రధాని 'వికసిత్ భారత్' లక్ష్యానికి తోడ్పడాలంటే ఈ పిల్లలు ఎక్కడ చదువుకోవాలి? నీరు, బెంచీలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, బ్లాక్‌బోర్డులు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేని 'అశిక్షిత' పిల్లలకు, తామే అర్ధ అక్షరాస్యులేమో అనిపించే నేతలు పాఠాలు చెబుతున్నారు. 326 మంది ఎంపీలు, 14మంది ముఖ్యమంత్రులపై నేర కేసులు ఉన్నాయని ఇటీవలే సుప్రీంకోర్టుకు తెలియజేశారు. దీన్ని, పిల్లలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యను పరిష్కరించే బదులు, విద్యా వ్యవస్థలో తక్షణ సంస్కరణలు ప్రకటించే బదులు, ప్రధాని ఆర్భాటంగా ఉచిత కోచింగ్ తరగతులను ప్రారంభించారు. దీన్నే ఆలోచించకుండా, తొందరపాటుగా తీసుకున్న నిర్ణయం అంటారు. అంతకంటే ఘోరంగా, బీజేపీ కొత్త ఐటీ సెల్‌ను ఏర్పాటు చేసింది, అందులో నిర్మాణాత్మక సంభాషణపై అత్యంత వక్రీకృత ఆలోచనలు కలిగిన, దూషణపూరిత, అనాగరిక సభ్యులు నిండిపోయారు. "మాతో ఆలస్య వ్యూహాలు ఆడకండి" అని విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌ల విషయంలో ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ కాక్రోచ్ పార్టీ పోస్టర్ బాయ్ సౌరవ్ దాస్ అన్నారు. "బడులను బాగుచేయండి" అన్నదే దిమాగీ నక్సల్స్ యుద్ధనినాదం. పదాలతో ఆడుకోవడం ఇష్టపడే, తన ప్రసంగాలకు రచయితలపైనే ఆధారపడే ప్రధాని, తనకు తెలియకుండానే 'దిమాగీ నక్సల్స్' అనే పదాన్ని సృష్టించడం విడ్డూరం. అవమానంగా రూపొందించినది, రాత్రికి రాత్రే ఒక గుర్తింపుగా, గౌరవ చిహ్నంగా మారిపోయింది. అయితే, బొద్దింకలు, దిమాగీ నక్సల్స్‌ను పాలన చేపట్టమని ఎక్కువగా ప్రోత్సహించకూడదు –వారు ప్రత్యామ్నాయం ఖచ్చితంగా కాదు. భవిష్యత్తులో ఈ రెండు వర్గాలు ఎలా వ్యవహరిస్తాయో మరింత అప్రమత్తంగా గమనించాల్సిన అవసరం ఉంది. కొందరు మొరటు, దూకుడు జెన్–జీ యువకులు, ప్రత్యేక హక్కు కార్డు పట్టుకున్నట్టు మొండిగా ప్రవర్తిస్తూ, యావత్ తరానికే చెడ్డపేరు తెస్తున్నారు. అసమంజసమైన రాయితీలు కోరుతూ మారాం చేసేవారిని గారాబం చేయాల్సిన అవసరం ఎవరికీ లేదు. ■

---




నేటి తరంలో సంబంధాలు దెబ్బతినడానికి ప్రధాన కారణం సంభాషణ లోపమే. కూర్చుని మాట్లాడుకుని అపార్థాలను తొలగించుకునే బదులు, ఎదుటివారి మాట వినకుండానే తీర్పులు ఇస్తున్నారు. చిన్న మనస్పర్థలకే దూరమవుతున్నారు. అహం పెరిగే కొద్దీ నిజాయతీ, నమ్మకం తగ్గుతున్నాయి. ఫలితంగా మనసును అర్థం చేసుకునే మంచి మనుషుల స్థానాన్ని నటించే నకిలీ వ్యక్తులు ఆక్రమిస్తున్నారు. ఒకసారి మనసు విప్పి మాట్లాడితే ఎన్నో బంధాలు నిలిచిపోతాయి.

-మహాదేవ

---

### వింతల్లో వింతలు

## గుల్లల వేటలో మెగా సర్‌ప్రైజ్



అమెరికాలోని న్యూజెర్సీ తీరంలో గుల్లలు ఏరుకుంటున్న 11 ఏళ్ల బాలుడు బో బోవర్స్‌కు అనూహ్యమైన నిధి దొరికింది. తండ్రి మైక్ బోవర్స్‌తో కలిసి సీ ఐల్ సిటీలో సముద్రతీరాన్ని జల్లెడ పడుతుండగా, రెండు రాళ్ల మధ్య ఇరుక్కుపోయిన ఒక భారీ దంతం కంటపడింది. తండ్రి చేయి అందులో పట్టకపోవడంతో, చిన్నారి బో ధైర్యం చేసి దాన్ని బయటకు తీశాడు. తీరా పరిశీలిస్తే అది కోట్లాది సంవత్సరాల క్రితమే అంతరించిపోయిన అతిపెద్ద మాంసాహార సొరచేప 'మెగలోడాన్' దంతమని తేలింది! న్యూజెర్సీ స్టేట్ మ్యూజియంలో నిపుణులు దీన్ని పరిశీలించి, ఇది వందశాతం నిజమైన మెగలోడాన్ దంతమేనని ధృవీకరించారు. బాలుడి అరచేయి పరిమాణంలో ఉన్న ఈ శిలాజం, న్యూజెర్సీ తీరంలో ఇప్పటివరకూ నమోదైన కేవలం ఆరో మెగలోడాన్ దంతంగా చరిత్రకెక్కింది. బహిరంగ బీచ్‌లో దొరకడంతో, ఈ అరుదైన నిధిని తమతోనే ఉంచుకునే అనుమతి కూడా బోవర్స్ కుటుంబానికి లభించింది.

# ఆకు కాదిది ఔషధ గని

వాము ఆకులు యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి దీర్ఘకాలిక ఆరోగ్యానికి అమృతంగా పనిచేస్తాయి. జలుబు, గొంతులో గరగరతో బాధపడుతున్నవారికి వామ కులతో రసం చేసుకుని తాగితే కఫం అంతా క్లియర్ అవుతుంది.ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, మీరు వాము ఆకులను నమలడం వల్ల, ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను దూరంగా ఉంచడంలో మీకు సహాయపడుతుంది. వాము ఆకులను నీటిలో మరిగించి తాగడం వల్ల శ్వాసకోశ సమస్యలు దూరంగా ఉంటాయని అనేక పరిశోధనల్లో వెల్లడైంది. ఈ ఆకు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.వాము ఆకులు మరిగించిన నీటిలో ఇంగువ, నల్ల ఉప్పు కలిపి తీసుకుంటే, అది కడుపు నొప్పి నుండి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. ఇవి అనాల్జేసిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి పంటి నొప్పి, తలనొప్పి, శరీర నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తాయి. ఆకులను మెత్తగా చేసి, ప్రభావిత ప్రాంతానికి లేపంగా అప్లై చేయటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వాము ఆకులతో చట్నీ కూడా తయారు చేసుకోవచ్చు. చట్నీ చేయడానికి, ఆకులను వెల్లుల్లి, పచ్చిమిర్చి, కొద్దిగా నిమ్మరసంతో కలిపి తయారు చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా వామాకుల రసం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక తీవ్రమైన వ్యాధుల్ని నివారిస్తుంది. రోజూ రెండు ఆకులు నమలడం వల్ల శరీరంలో మెటబాలిజం రేటు పెరుగుతుంది. వాము ఆకుల రసం తీసుకోవడం ఆర్థరైటిస్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇది కీళ్ల నొప్పులు, వాపుల్ని తగ్గించడంలో సాయపడుతుంది. ఇది బరువు తగ్గించడంలో సహాయపడుతుంది.



కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. వాము ఆకుల రసం తాగడం వల్ల కళ్లకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. ఇందులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన కళ్లు, కంటి చూపును నిర్వహించడానికి అవసరం. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. వాము ఆకు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. వాము ఆకులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్, ప్రోటీన్స్ తదితర ఖనిజాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. సీజనల్‌గా వచ్చే జలుబు, దగ్గు సమస్యలను దూరం చేస్తుంది. వాము ఆకు తింటే జీవక్రియ సక్రమంగా జరుగుతుంది. ఈ ఆకు తింటే అధిక రక్తపోటు సైతం నియంత్రణలోకి వస్తుంది.

# ఇష్టమని ఈ మాంసం తెగ లాగించేస్తున్నారా?



చాలా మందికి ముక్క లేనిదే ఒక్క పూట కూడా ముద్ద దిగదు. చికెన్, మటన్ ఏదైనా సరే తప్పక వారి మెనూలో ఉండాల్సిందే. అయితే చాలా మంది రెడ్ మీట్ ఎక్కువగా తింటారు. చాలా మందికి ముక్క లేనిదే ఒక్క పూట కూడా ముద్ద దిగదు. చికెన్, మటన్ ఏదైనా సరే తప్పక వారి మెనూలో ఉండాల్సిందే. అయితే చాలా మంది రెడ్ మీట్ ఎక్కువగా తింటారు. కానీ దీనిని ఎక్కువగా తీసుకోవడం వల్ల జరిగే అనర్థాల గురించి పట్టించుకోరు. నిజానికి ఇది ఆరోగ్యానికి ప్రమాదకరం.వారానికి 1 లేదా 2 సార్లు రెడ్ మీట్ తినవచ్చు. ఒకేసారి 80 నుంచి 100 గ్రాముల వండిన రెడ్ మీట్ తినడం ఆరోగ్య కరం. ఇలా వారానికి మొత్తం 300 నుంచి 350 గ్రాములకు మించకూడదు. ఎందుకంటే ఎక్కువ రెడ్ మీట్ తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, కొవ్వు కాలేయం వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అందువల్ల రెడ్ మీట్ మితంగా తినడం, తక్కువ కొవ్వు ఉన్న ముక్కలను ఎంచుకోవడం, తక్కువ నూనెలో ఉడకబెట్టడం ఆరోగ్యకరం. నిపుణుల ఆహార మార్గదర్శకాల ప్రకారం నెయ్యి, వెన్న, పూర్తి కొవ్వు పాలు వంటి సంతృప్త కొవ్వులతో ఎంత ప్రమాదమో రెడ్ మీట్‌తోనూ అంతే ప్రమాదమని చెబుతున్నారు.కొవ్వు కాలేయ రోగులు రెడ్ మీట్ తినవచ్చు, కానీ పరిమిత పరిమాణంలో మాత్రమే తీసుకోవాలి. రెడ్ మీట్‌లో సంతృప్త కొవ్వు అధికంగా ఉంటుంది. కాబట్టి, దానిని ఎక్కువగా తినడం వల్ల కాలేయంపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో కొవ్వు కాలేయ సమస్యలు మరింత తీవ్రమవుతాయి. అందువల్ల మీరు వారానికి ఒకసారి వైద్యుడి సలహా మేరకు దీనిని తీసుకోవచ్చు. ఆహారంలో రెడ్ మీట్ తీసుకోవడం తప్పనిసరి కాదు. శరీరానికి అవసరమైన ప్రోటీన్, ఇనుము, విటమిన్లు, ఇతర పోషకాలను పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, పాలు, పెరుగు, జున్ను, గుడ్లు, చేపలు, సోయాబీన్స్, వేరుశెనగ వంటి ఆహారాల ద్వారా కూడా అందుతుంది.

# అల్లరి చేస్తున్నారనీ పిల్లలకు ఫోన్ ఇస్తున్నారా?



పిల్లలు అన్నం తినడం లేదనో.. అల్లరి చేస్తున్నారనో.. వారి చేతికి స్మార్ట్‌ఫోన్ ఇస్తున్నారా? అయితే మీరు స్క్రీన్ బ్రైబ్ ట్రాప్‌లో పడిపోయినట్టే. దీనివల్ల మీ పిల్లలు ఏం కోల్పోతున్నారో తెలిస్తే షాక్ అవుతారు! దీనినే నిపుణులు స్క్రీన్ బ్రైబ్ లేదా డిజిటల్ లంచం అని పిలుస్తున్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో పిల్లలను ఆడించడం తల్లిదండ్రులకు పెద్ద టాస్క్‌గా మారిపోయింది. ఆఫీస్ పని ఒత్తిడిలోనో లేక కాసేపు ప్రశాంతంగా ఉండాలనో చాలామంది పేరెంట్స్ చేస్తున్న పని.. పిల్లల చేతికి స్మార్ట్‌ఫోన్ ఇవ్వడం. దీనినే నిపుణులు స్క్రీన్ బ్రైబ్ లేదా డిజిటల్ లంచం అని పిలుస్తున్నారు. అయితే ఈ చిన్న అలవాటు మీ పిల్లల ఎదుగుదలను నిలువునా దహించి వేస్తోందని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. పిల్లలు మారాం చేసినప్పుడు లేదా వారు ఏడుస్తున్నప్పుడు వారిని శాంతింపజేయడానికి ఫోన్ ఇవ్వడాన్ని స్క్రీన్ బ్రైబ్ అంటారు. ఇది తాత్కాలికంగా ఉపశమనం కలిగించినా, దీర్ఘకాలంలో పిల్లలను మానసిక రోగులుగా మార్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ అలవాటు వల్ల తల్లిదండ్రులు తమ పిల్లల నుంచి అత్యంత విలువైన 4 విషయాలను దొంగిలిస్తున్నట్లే లెక్క.పిల్లలు ఇతరులతో మాట్లాడితేనే భాష వస్తుంది. కానీ ఫోన్‌కు అలవాటు పడిన పిల్లలు కేవలం వినడానికే పరిమితం అవుతున్నారు. దీంతో వారిలో కమ్యూనికేషన్ స్కిల్స్ దెబ్బతింటున్నాయి. నేటి కాలంలో చాలామంది పిల్లల్లో స్పీచ్ డిలే అంటే మాటలు ఆలస్యంగా రావడానికి ప్రధాన కారణం ఇదే. చుట్టుపక్కల మనుషులతో ఎలా ఉండాలి? ఎవరైనా వస్తే ఎలా పలకరించాలి? వంటి ప్రాథమిక విషయాలను పిల్లలు కోల్పోతున్నారు. స్క్రీన్ ప్రపంచంలో మునిగిపోవడం వల్ల వారు ఒంటరితనాన్ని అలవాటు చేసుకుంటున్నారు. ఇది భవిష్యత్తులో వారిని విపరీతమైన మొండితనం ఉన్నవారిగా మార్చే అవకాశం ఉంది. పిల్లలకు బోర్ కొట్టినప్పుడు వారు సొంతంగా ఏదైనా నేర్చుకోవాలి. కానీ ఆ ఖాళీని ఫోన్‌తో నింపడం వల్ల వారికి ఓర్పు నశిస్తోంది. ఫోన్ లాక్కున్న వెంటనే విపరీతమైన కోపం తెచ్చుకోవడం, వస్తువులను విసిరేయడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తమ భావోద్వేగాలను ఎలా అదుపు చేసుకోవాలో వారు నేర్చుకోలేకపోతున్నారు. ఖాళీ సమయంలో పిల్లలు మట్టిలో ఆడటం, బొమ్మలు గీయడం వంటివి చేయాలి. కానీ నిరంతరం వీడియోలు చూడటం వల్ల వారి మెదడు ఆలోచించడం మానేస్తుంది. కేవలం స్క్రీన్‌పై వచ్చే రంగులు, శబ్దాలకు మాత్రమే వారు స్పందిస్తారు. దీనివల్ల వారిలో క్రియేటివిటీ పూర్తిగా నశించిపోతుంది. పిల్లలను ఆడించడానికి ఫోన్‌ను ఒక సాధనంగా వాడకండి. పిల్లలకు బోర్ కొడితేనే వారు కొత్త ఆటలను కనిపెడతారు. వారి ఆలోచనలకు పదును పెట్టనివ్వండి. రోజులో కనీసం గంట సేపు ఫోన్లు పక్కన పెట్టి పిల్లలతో గడపండి. వారితో కలిసి చిన్న చిన్న ఇంటి పనులు చేయండి. మీ బిడ్డ చేతిలో ఉన్న ఫోన్ కేవలం ఒక గ్యాడ్జెట్ మాత్రమే కాదు.. అది వారి మేధస్సును హరించే ఆయుధం అని గుర్తుంచుకోండి. ఇప్పటికైనా మేల్కొనకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

## పిల్లలు త్వరగా మెచ్యూర్ అవుతున్నారా?

ఇటీవల కాలంలో ఆడపిల్లలు చిన్న వయసులోనే మెచ్యూర్ అవుతున్న సంఘటనలు తల్లిదండ్రుల్లో పెద్ద ఆందోళన కలిగిస్తున్నాయి. గతంలో సాధారణంగా 12?14 ఏళ్ల తర్వాతే అమ్మాయిలు మెచ్యూర్ అవుతారు. కానీ ఇప్పుడు జీవనశైలి మార్పులు, ఆహార అలవాట్లు వలన కొన్నిసార్లు చిన్న వయసులోనే ప్యూబర్టీ (రజస్వలత్వం) కనిపిస్తోంది. ఇటీవల కాలంలో ఆడపిల్లలు చిన్న వయస్సులోనే మెచ్యూర్ అవడం కొందరు తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఇంతకుముందు 12 నుంచి 14 ఏళ్ల తర్వాతే అమ్మాయిలు మెచ్యూర్ అయ్యేవారు. కానీ, ఇప్పుడు మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చిన్న వయస్సులోనే రజస్వల(ఖబీఎఎవతీబిఎ) అవుతున్నారు. అయితే, ఇందుకు కారణం చికెన్, గుడ్లు, ప్యాకెట్ పాలు లాంటి పదార్థాలేనని కొంతమంది భావిస్తున్నారు. కానీ, ఇతర కారణాలు కూడా అయి ఉండవచ్చు. మరి చిన్న వయస్సులోనే ఆడ పిల్లలు మెచ్యూర్ కావడానికి ఇవే కారణమా? లేక వేరే ఏమైనా కారణాలు ఉన్నాయా? వైద్య నిపుణులు చెబుతున్న కారణాలు ఏమిటి? చికెన్ తినడం వల్ల మెచ్యూర్ త్వరగా వస్తుందన్నది చాలా మంది చెప్పే విషయం. కానీ, పరిశోధనలు మాత్రం చికెన్ వల్ల మెచ్యూర్ త్వరగా వస్తుందని స్పష్టమైన ఆధారం లేదు. అసలు ఈ విషయానికి సంబంధించిన పెద్ద స్థాయిలో పరిశోధనలు కూడా లేదు. చికెన్‌లో హార్మోన్లు ఉంటాయని కొందరు అంటారు, కానీ ఆ హార్మోన్లు మన శరీరానికి ప్రభావం చూపే స్థాయిలో ఉండవు అని వైద్యులు చెప్తున్నారు. పాలు ఆరోగ్యానికి మంచిదనే విషయం అందరికీ తెలుసు. అయితే పాలు తాగితే మెచ్యూర్ ముందుకు వస్తుందా? అంటే.. ఇక్కడ కూడా శాస్త్రంగా నిర్ధారించబడిన స్పష్టమైన సంబంధం లేదు. పాలు తాగడం వల్ల శరీర బరువు పెరిగితే.. అది మెచ్యూర్ కారణమవ్వొచ్చు. కానీ పాలే కారణమని చెప్పడం సరికాదు. గుడ్లు ఆరోగ్యకరమైన ప్రోటీన్ అందిస్తాయి. మెచ్యూర్ త్వరగా వచ్చే కారణంగా గుడ్లు ప్రస్తావించడం సరైనది కాదు. గుడ్లు ఎక్కువగా తినడం వల్లే మెచ్యూర్ అవుతారని చెప్పడం కూడా సరైనది కాదు. మెచ్యూర్ (మొదటి రక్తస్రావం) త్వరగా వస్తే దానికి కారణాలు చాలా ఉంటాయి. బరువు ఎక్కువగా ఉన్న పిల్లల్లో హార్మోన్ స్థాయిలు మారి మెచ్యూర్ ముందుకు రావడం సాధారణం. ఫాస్ట్ ఫుడ్, తీపి పానీయాలు, ప్రాసెస్ చేసిన స్నాక్స్ ఎక్కువగా తింటే శరీర బరువు పెరుగుతారు. అంతేకాక, ఇవి హార్మోన్లపై కూడా ప్రభావం చూపవచ్చు. వీటి ద్వారా కూడా తొందరగా మెచ్యూర్ అయ్యే అవకాశం ఉంది.ప్లాస్టిక్ బాటిల్స్, కెమికల్స్, పెస్టిసైడ్స్ వంటి వాటిలో ఉండే రసాయనాలు హార్మోన్ వ్యవస్థను ప్రభావితం చేసి మెచ్యూర్ ముందుకు తీసుకురావచ్చు. సమతుల ఆహారం.. పండ్లు, కూరగాయలు, మాంసం, బియ్యం, పప్పు తీసుకోవడం. వైయామం/ఆట.. రోజుకు కనీసం 30 నిమిషాలు. జంక్ ఫుడ్ తగ్గించండి. పర్యావరణం గురించి జాగ్రత్త.. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి. సమయానికి ఆరోగ్య పరీక్షలు.. 8 సంవత్సరానికి ముందే మెచ్యూర్ లక్షణాలు కనిపిస్తే డాక్టర్‌ని సంప్రదించండి. చివరగా.. చికెన్, పాలు, గుడ్లు తింటే అమ్మాయిలలో మెచ్యూర్ ముందుకు వస్తుందని శాస్త్రంగా నిర్ధారించలేదు. మెచ్యూర్ త్వరగా వచ్చే కారణం ఆహారం కాదు, పూర్తి జీవనశైలి, బరువు, జన్యు, పర్యావరణం వంటి అంశాలు ఎక్కువగా ప్రభావితం చేస్తాయి.

## రోజుకు 7 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారా?



నేటి జీవనశైలిలో చాలామంది సరైన నిద్రకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. పని ఒత్తిడి, మొబైల్ వినియోగం, టీవీ, సోషల్ మీడియా వంటి అలవాట్ల కారణంగా రోజుకు 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం సాధారణమైపోయింది. అయితే, ఈ అలవాటు మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో మనిషి చాలా ఆరోగ్యకరమైన విషయాలకు దూరమవుతున్నాడు. అందులో ప్రధానమైనది నిద్ర. మారుతున్న జీవనశైలి, ఉద్యోగ సమయాలు ఇందుకు కారణమవుతున్నాయి. ఉద్యోగాలు చేస్తున్నవారు రాత్రి వేళల్లోనూ పనిచేయడం, ఇంట్లో ఉంటే ఫోన్లు, టీవీలకు అతుక్కుపోయి సమయానికి నిద్రపోవడం లేదు. రాత్రి ఆలస్యంగా నిద్రపోవడం, ఉదయం ఆలస్యంగా మేల్కోవడం అనేవి రెండూ కూడా మనిషి ఆరోగ్యానికి హానికరమైనవేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాత్రి సమయంలో 7 గంటల కంటే తక్కువగా నిద్రపోయే వారిలో అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెబుతున్నారు. అందుకే రాత్రి సమయంలో తప్పనిసరిగా 7 గంటలపాటు నిద్రకు సమయం కేటాయించాలని సూచిస్తున్నారు. నిద్ర తక్కువైతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి? నిద్ర అనేది శరీరానికి విశ్రాంతి మాత్రమే కాదు. శరీర కణాలు పునరుద్ధరించబడతాయి. మెదడు జ్ఞాపకశక్తిని బలోపేతం చేస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. హార్మోన్లు సమతుల్యం అవుతాయి. అందుకే పెద్దవారికి రోజుకు కనీసం 7?8 గంటల నిద్ర తప్పనిసరి అని వైద్యులు సూచిస్తున్నారు. మానసిక ఆరోగ్యంపై ప్రభావం.. తక్కువ నిద్ర వల్ల ఒత్తిడి (గాబితీవబబ) పెరుగుతుంది. ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు రావచ్చు. చిరాకు, కోపం ఎక్కువవుతాయి. గుండె సంబంధిత సమస్యలు.. నిద్ర లోపం దీర్ఘకాలంగా ఉంటే.. అధిక రక్తపోటు, గుండెపోటు ప్రమాదం, స్ట్రోక్ వచ్చే అవకాశం పెరుగుతుంది. షుగర్, బరువు పెరగడం.. తక్కువ నిద్ర వల్ల ఇన్సులిన్ పనితీరు తగ్గుతుంది. ఆకలి పెంచే హార్మోన్లు ఎక్కువవుతాయి. ఊబకాయం (గాఎవబతిబిఎ), టైప్–2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. రోగనిరోధక శక్తి తగ్గిపోవడం.. నిద్ర సరిపోకపోతే శరీరం వైరస్‌లు, ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనే శక్తిని కోల్పోతుంది. దీంతో తరచూ జలుబు, జ్వరం, అలసట లాంటివి వస్తుంటాయి. జ్ఞాపకశక్తి, పనితీరు తగ్గడం.. తక్కువ నిద్ర ఏకాగ్రతను తగ్గిస్తుంది. జ్ఞాపకశక్తి బలహీనమవుతుంది. పని లేదా చదువులో పని తీరు పడిపోతుంది.

## చెరకుగడ లాభాలు..

చెరకుగడను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. చెరకు గడను నేరుగా తీసుకోవడం వల్లే ఎక్కువ లాభాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. చెరకుగడ.. చక్కెర, బెల్లంకు ముడి సరకు అయిన దీనిని మనం చాలా తక్కువగా తీసుకుంటాం. మార్కెట్లు, బజార్లలో వీటిని ఎక్కువగా అమ్ముతుంటారు. కానీ, మనం ఎక్కువగా వీటిని పట్టించుకోం. కొన్నిసార్లు చెరకు రసం జ్యూస్ రూపంలో తీసుకుంటాం. కానీ, చెరకు గడను నేరుగా తీసుకోవడం వల్లే ఎక్కువ లాభాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. చెరకు రసం తాగితే లాభం ఉంటుందని చాలా మందికి తెలిసినప్పటికీ.. చెరకుగడ తినడం ఆరోగ్యానికి ఇంకా మంచి ప్రయోజనాలు ఉన్నాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. చెరకు గడలో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీని వల్ల పేగులు సక్రియంగా పనిచేస్తాయి. జీర్ణం మెరుగవుతుంది. అజీర్ణం తగ్గుతుంది. గ్యాస్ సమస్య తగ్గుతుంది. చెరకు గడను తినడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. ఎందుకంటే.. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. తక్కువ తింటారు. దీంతో బరువు తగ్గడానికి ఇది సహాయపడుతుంది. ఇది "నేచురల్ డైట్ ఫైబర్" లా పని చేస్తుంది. చెరకు గడలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల ఆహారంలో ఉండే షుగర్ శరీరంలో వేగంగా జీర్ణం అవుతుంది. దీంతో రక్తంలో గ్లూకోస్ స్థాయి స్టేబుల్ అవుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి కూడా మితంగా మంచిది. కానీ, డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మాత్రమే తినాలి. ఇది కాలేయ ఆరోగ్యానికి కూడా మంచిది. చెరకు గడలో ఉండే పోషకాలు శరీరాన్ని డీటాక్స్ చేస్తాయి. అందువల్ల కాలేయం క్లీనింగ్ అవుతుంది. విషకణాలు బయటకు బయటకు పోతాయి. శరీరం శుభ్రంగా ఉంటుంది. శరీరంలో నీటి సమతుల్యతను కాపాడుతుంది. చెరకు గడ తినడం వల్ల శరీరంలో నీటి సమతుల్యత నిల్వ ఉంటుంది. దీని వల్ల డీహైడ్రేషన్ తగ్గుతుంది. చర్మం మృదువుగా ఉంటుంది. వేడిలో శరీరం తేమగా ఉంటుంది. చెరకు గడలో ఉండే ఫైబర్, విటమిన్స్, ఖనిజాలు హృదయానికి కూడా ఉపయోగపడతాయి. కాలేయంలో కొవ్వు తగ్గించడంలో సహాయం చేస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయం చేస్తుంది. దీంతో హృదయ ఆరోగ్యం మెరుగవుతుంది. చెరకు గడలో ఉండే తీపి పదార్థం శరీరానికి శక్తి ఇస్తుంది. ఇది అలసట తగ్గిస్తుంది. పని చేయడానికి ఎనర్జీ ఇస్తుంది. రోజువారీ శక్తి అవసరాన్ని తీర్చుతుంది.

## బెడ్ మీద కూర్చొని తింటున్నారా..?

మీకు మంచం మీద కూర్చుని టీవీ చూస్తూ భోజనం చేసే అలవాటు ఉందా..? అయితే మీరు తెలియకుండానే పెద్ద ప్రమాదాన్ని కొనితెచ్చుకుంటున్నారు. చూడటానికి ఇది చాలా సౌకర్యంగా అనిపించినా.. మీ జీర్ణవ్యవస్థను, నిద్రను, చివరికి మీ చర్మాన్ని కూడా ఇది దెబ్బతీస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలామందికి రాత్రిపూట లేదా ఖాళీ సమయాల్లో మంచం మీద కూర్చుని, టీవీ చూస్తూనో లేదా మొబైల్ వాడుతూనో భోజనం చేయడం అలవాటు. ఇది ఎంతో హాయిగా, సౌకర్యంగా అనిపించవచ్చు. కానీ ఈ చిన్న అలవాటు మీ ఆరోగ్యానికి ఎంతటి చేటు చేస్తుందో తెలుసా..? మంచం మీద తినడం వల్ల కలిగే అనర్థాలపై ఆరోగ్య నిపుణులు గట్టిగా హెచ్చరిస్తున్నారు. మనం ఆహారం తిన్నప్పుడు మన శరీరం నిటారుగా ఉండాలి. అప్పుడే ఆహారం అన్నవాహిక ద్వారా కడుపులోకి సులభంగా వెళుతుంది. మంచం మీద కూర్చున్నప్పుడు మనం నిటారుగా ఉండము, దీనివల్ల జీర్ణ రసాలు సరిగ్గా ఉత్పత్తి కావు. పడుకుని తినడం వల్ల ఆహారం అన్నవాహికలో ఇరుక్కుపోయే ప్రమాదం ఉంది. ఇది తీవ్రమైన ఎసిడిటీ, గ్యాస్, గుండెల్లో మంటకు దారితీస్తుంది.మంచం మీద తింటున్నప్పుడు మన దృష్టి ఆహారం మీద కంటే టీవీ లేదా మొబైల్ స్క్రీన్‌పైనే ఎక్కువగా ఉంటుంది. దీనిని మైండ్‌లెస్ ఈటింగ్ అంటారు. అంటే మనం ఎంత తింటున్నామో మన మెదడుకు సరిగ్గా తెలియదు. దీనివల్ల అవసరానికి మించి ఎక్కువగా తినేస్తాం. ఫలితంగా ఊబకాయం, మధుమేహం వంటి జీవనశైలి వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం ఉంది. మంచం మీద తిన్నప్పుడు మనకు తెలియకుండానే చిన్న చిన్న ఆహార కణాలు పరుపులు, దుప్పట్లపై పడతాయి. ఇవి కంటికి కనిపించవు కానీ, బ్యాక్టీరియా, ఇతర కీటకాలను ఆకర్షిస్తాయి.

# జూరెల్ అద్భుత సెంచరీ.. 503/9 వద్ద భారత్ ఇన్నింగ్స్ డిక్లేర్డ్

- శ్రీలంకతో రెండో టెస్టులో శతకంతో మెరిసిన ధ్రువ్ జూరెల్
- 503/9 పరుగుల భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన భారత్
- దేవదత్ పడిక్కల్ (117), జూరెల్ (115లి) సెంచరీలతో పటిష్ఠ స్థితి
- లంక బౌలర్లలో అసిత్ ఫెర్నాండోకు నాలుగు వికెట్లు
- రెండో రోజు ఆట ముగిసేలోపు బ్యాటింగ్ ప్రారంభించనున్న శ్రీలంక



**హైదరాబాద్ పెన్ పవర్:** కొలంబోలోని సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్ గ్రౌండ్‌లో శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో భారత్ పట్టు బిగించింది. వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జూరెల్ (115 నాటౌట్) అద్భుత సెంచరీతో కదం తొక్కడంతో టీమిండియా తన తొలి ఇన్నింగ్స్‌ను 138 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 503 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. అంతకుముందు దేవదత్ పడిక్కల్ (117) కూడా శతకంతో రాణించడంతో లంక ముందు భారత్ భారీ ఆధిక్యాన్ని ఉంచేందుకు మార్గం సుగమం చేసుకుంది.రెండో రోజు ఆటకు వర్షం కారణంగా అంతరాయం కలిగింది. తిరిగి ఆట మొదలయ్యే సమయానికి జూరెల్ 95 పరుగులతో తన తొలి టెస్టు శతకానికి కేవలం ఐదు పరుగుల దూరంలో ఉన్నాడు. మహమ్మద్ సిరాజ్‌తో కలిసి ఇన్నింగ్స్ పునఃప్రారంభించిన జూరెల్.. సెంచరీ కోసం ఆచితూచి ఆడాడు. సింగిల్స్‌ను కట్టడి చేసేందుకు లంక ఫీల్డర్లు చుట్టూ మోహరించినా, జూరెల్ సంయమనం కోల్పోలేదు. దాదాపు 22 బంతుల నిరీక్షణ తర్వాత ఫెర్నాండో బౌలింగ్‌లో బంతిని బౌలర్ తల మీదుగా డ్రైవ్ చేసి, వేగంగా పరుగెత్తి శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో రనౌట్ ప్రమాదం నుంచి త్రుటిలో తప్పించుకున్నాడు. సెంచరీ పూర్తి కాగానే తన చేతిపై ఉన్న ‘జై జవాన్, జై కిసాన్’ అనే టాటూను చూపిస్తూ అభివాదం చేయడం ప్రత్యేకంగా నిలిచింది.శతకం పూర్తయ్యాక జూరెల్ తన దూకుడు పెంచాడు. ఫెర్నాండో బౌలింగ్‌లో లాంగ్-ఆన్ మీదుగా భారీ సిక్సర్ బాదాడు. మరోవైపు, 29 బంతులు ఆడిన సిరాజ్‌ను ప్రభాత్ జయసూర్య ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. భారత్ తీసుకున్న రివ్యూ విఫలమైంది. అనంతరం క్రీజులోకి వచ్చిన ప్రసిద్ధ్ కృష్ణతో కలిసి జూరెల్ తన జోరు కొనసాగించాడు. ఫెర్నాండో బౌలింగ్‌లోనే డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్ లెగ్ మీదుగా మరో సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత ప్రసిద్ధ్ కవర్స్ మీదుగా ఫోర్ కొట్టడంతో భారత స్కోరు 500 మార్కును దాటింది. వెంటనే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేస్తున్నట్లు సంకేతాలిచ్చాడు.

ఈ ఇన్నింగ్స్‌లో జూరెల్ లోయర్ ఆర్డర్‌తో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ముఖ్యంగా రిషభ్ పంత్ (63)తో కలిసి 112 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడం విశేషం. శ్రీలంక బౌలర్లలో అసిత్ ఫెర్నాండో 106 పరుగులిచ్చి 4 వికెట్లతో సత్తా చాటగా, ప్రభాత్ జయసూర్య, కేశార నువంత రెండేసి వికెట్లు పడగొట్టారు. రెండో రోజు ఆట ముగియడానికి సుమారు గంట సమయం ఉండగా, శ్రీలంక తమ తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించనుంది.

# మైదానంలో గొడవ.. జైస్వాల్, ఫెర్నాండోపై ఐసీసీ కఠిన చర్యలు

- జైస్వాల్, ఫెర్నాండో మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత
- ఇద్దరికీ చెరో డీమెరిట్ పాయింట్
- ఐసీసీ ఆర్టికల్ 2.12 కింద చర్యలు
- తమ తప్పును అంగీకరించిన ఇద్దరు ప్లేయర్లు
- అధికారిక విచారణ లేకుండానే శిక్ష ఖరారు



**హైదరాబాద్ పెన్ పవర్:** రెండో టెస్టు తొలి రోజే మైదానంలో చోటుచేసుకున్న వివాదంపై ఐసీసీ చర్యలు తీసుకుంది. భారత బ్యాటర్ యశస్వి జైస్వాల్, శ్రీలంక పేసర్ అసిత ఫెర్నాండోకు జరిమానా విధించింది. ఇద్దరి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తూ నిర్ణయం తీసుకుంది. చెరో డీమెరిట్ పాయింట్ కూడా ఇచ్చింది.

**ఏం జరిగిందంటే..**

‘సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్’ మైదానంలో జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజున 17వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. ఫెర్నాండో వేసిన బంతికి జైస్వాల్ బౌల్డ్ అయ్యాడు. పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో బౌలర్ ఏదో అన్నట్లు జైస్వాల్ భావించాడు. దీంతో తిరిగి వచ్చి ఫెర్నాండోతో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో ఇద్దరూ దాదాపు తలలు తాకించుకున్నారు. వెంటనే సహచరులు జోక్యం చేసుకుని వారిని విడదీశారు.

**ఐసీసీ నిబంధన ఉల్లంఘన**

ఇద్దరూ ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.12ను ఉల్లంఘించినట్లు తేలింది. అంతర్జాతీయ మ్యాచ్‌లో ఆటగాడు, సహాయక సిబ్బంది, అంపైర్, మ్యాచ్ రిఫరీ లేదా ఇతర వ్యక్తితో అనుచితంగా శారీరకంగా వ్యవహరించడాన్ని ఈ నిబంధన తప్పుబడుతుంది. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ ఈ శిక్షలను ప్రతిపాదించారు. జైస్వాల్, ఫెర్నాండో తప్పును అంగీకరించడంతో అధికారిక విచారణ అవసరం లేకుండానే చర్యలు ఖరారయ్యాయి. గత 24 నెలల్లో ఇద్దరికీ డీమెరిట్ పాయింట్లు లేకపోవడం గమనార్హం.

**జైస్వాల్‌కు భోగ్లే సూచన**

జైస్వాల్ తీరుపై క్రికెట్ వ్యాఖ్యాత హర్షా భోగ్లే స్పందించారు. ఔటైన తర్వాత జైస్వాల్ నేరుగా వెళ్లిపోవాల్సిందని సూచించారు. దీనిపై జైస్వాల్ ఘాటుగా స్పందించాడు. ఏం జరిగిందో తెలియకుండా తీర్పు ఇవ్వొద్దని కోరాడు. ఎవరైనా హద్దులు దాటితే భారత్ పోరాడుతుందని పేర్కొన్నాడు.

**కోటక్ ఏమన్నారంటే..**

భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కూడా ఘటనపై స్పందించారు. ఆ సమయంలో భావోద్వేగాలు అదుపు తప్పి ఉండొచ్చన్నారు. అయితే ఫెర్నాండోకు అంత దగ్గరగా వెళ్లి శారీరకంగా తాకడం జైస్వాల్ చేయకూడదని స్పష్టం చేశారు.

# 19 ఏళ్ల తర్వాత పాకిస్థాన్‌కు భారత్?: 2027 సౌత్ ఏషియన్ గేమ్స్‌పై బిగ్ ట్విస్ట్!







**హైదరాబాద్ పెన్ పవర్:** కొలంబో నుంచి లాహోర్ వరకు స్పోర్ట్స్ సీన్ చాలా కలర్‌ఫుల్‌గా మారుతోంది భయ్యా. 2027 మార్చి 3 నుంచి 11వ తేదీ వరకు ఇస్లామాబాద్, లాహోర్, పెషావర్లలో జరగబోయే సౌత్ ఏషియన్ గేమ్స్‌కి భారత్ హాజరవుతుందనే వార్త ఇప్పుడు నెట్టింట్లో ఫుల్ ట్రెండింగ్‌గా మారింది. నీరజ్ చోప్రా వంటి స్టార్ అథ్లెట్లు పాకిస్థాన్‌లో ల్యాండ్ అయి ఈటె విసిరితే ఎలా ఉంటుందో అని లంక నుంచి పాక్ మీడియా వరకు అందరూ ఊహించుకుంటూ తెగ ప్రచారం చేసే పనిలో పడ్డారు. భారత్ తో సహా 7 దేశాలు పాల్గొనే ఈ మెగా టోర్నీ కోసం అప్పుడే కౌంట్‌డౌన్ స్టార్ట్ అయిపోయింది.26/11, పుల్వామా, పహల్గామ్ ఘటనల తర్వాత పాకిస్థాన్ పేరు వింటేనే ఇండియన్స్ వైబ్స్ పూర్తిగా పాడైపోయాయి. ఇస్లామాబాద్‌లో జరిగిన సౌత్ ఏషియా ఒలింపిక్ కౌన్సిల్ మీటింగ్‌కి బంగ్లాదేశ్, నేపాల్ వాళ్లు నేరుగా వెళ్తే, మన భారత డెలిగేషన్ మాత్రం మేము అటెండ్ అవుతాం కానీ కేవలం వర్చువల్ గానే అని చెప్పి షాక్ ఇచ్చింది. నేరుగా వెళ్లకుండానే మార్చి 3 నుంచి 11 తేదీల షెడ్యూల్‌కి డిజిటల్‌గా ఓకే చెప్పేశారు. విమానం ఎక్కకుండానే మీటింగ్ క్లోజ్ చేయడం చూసి పాక్ బోర్డు మెంబర్లు మైండ్ బ్లాంక్ అయ్యాయి.


**భారత్ స్పోర్ట్స్ పాలసీ:**

అసలు గొడవ లేకుండా టోర్నీలో ఆడటానికి భారత గవర్నమెంట్ దగ్గర ఒక పక్కా మాస్ రూల్ ఉంది. పాకిస్థాన్‌తో మనకి మాత్రమే డైరెక్ట్ మ్యాచ్ ఉండే అవకాశం లేదు. అదే 7--8 దేశాలు ఉండే మల్టీ-నేషన్ టోర్నీ అయితే... ఓకే చెప్పడం మన సింపుల్ లాజిక్. ఈ సీక్రెట్ పాలసీ వల్లే పాక్ టీమ్‌లు భారతదేశానికి రావడం, మనోళ్లు ఐసీసీ లేదా ఇలాంటి సౌత్ ఏషియన్ గేమ్స్ టోర్నీల్లో వాళ్లతో ఆడటం జరుగుతోంది. కాబట్టి 7 దేశాల ఈ ఈవెంట్‌లో ఇండియా ఆడటం పక్కా స్కెచ్‌లాగే అనిపిస్తోంది.

**అంతిమ నిర్ణయం మోడీ సర్కార్‌దే:**

అయితే ఇప్పుడున్న అసలైన సస్పెన్స్ ఏంటంటే.. పాకిస్థాన్ మీడియా ఎంత ఎగిరి గంతేసినా, అంతిమ నిర్ణయం మాత్రం భారత ప్రభుత్వం చేతిలోనే ఉంది. సెక్యూరిటీ వైబ్స్ సరిగ్గా లేకపోతే చివరి నిమిషంలో మనోళ్లు యూ-టర్న్ తీసుకునే ఛాన్స్ కూడా లేకపోలేదు. ఒకవేళ గ్రీన్ సిగ్నల్ వస్తే మాత్రం నీరజ్ చోప్రా విసిరే ఈటె పాకిస్థాన్ గ్రౌండ్లలో ల్యాండ్ అయి కొత్త రికార్డులు క్రియేట్ చేయడం ఖాయం. మరి 2027 నాటికి మన ప్లేయర్లు పాకిస్థాన్ ఫ్లైట్ ఎక్కుతారో లేక వర్చువల్‌గానే గుడ్ బై చెప్తారో చూడాలి మరీ.

# తెర వెనుక కష్టానికి గాయాలే సాక్ష్యం!



డియోర్ ఘాస్ మరియు హౌస్ ఆఫ్ CB డ్రెస్‌లో అదితి బుధతోకి అభిమానులను ఆశ్చర్యపరిచింది





రెయిన్‌బో హార్ట్ మరియు సాల్టీ హెయిర్‌తో కృతి సనన్ వైబ్రెంట్ వెకేషన్ వైబ్స్



సినిమా రంగంలో తెరపై కనిపించే నటీనటుల మెరుపులు, గ్లామర్ వెనుక ఎన్నో కఠిన శ్రమ, ప్రాణాలను పణంగా పెట్టే సాహసాలు దాగి ఉంటాయి. ఇటీవల కాలంలో బాలీవుడ్ .. సౌత్ చిత్ర పరిశ్రమలకు చెందిన పలువురు ప్రముఖ నటీనటులు షూటింగ్‌ల సమయంలో తీవ్రమైన గాయాల బారిన పడుతున్నారు. కార్తీక్ ఆర్యన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న, నిమ్రత్ కౌర్ అహ్లువాలియా వంటి స్టార్లు వరుసగా ఇంజూరీస్ ఎదుర్కొంటున్న ఘటనలు చర్చనీ యాంశంగా మారుతున్నాయి.

యువ హీరో కార్తీక్ ఆర్యన్ నెక్స్ట్ ప్రాజెక్ట్ షూటింగ్‌లో భాగంగా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొంటుండగా గాయపడ్డారు. ప్రమాదకరమైన విన్యాసాలు .. స్టంట్స్ చేసే సమయంలో ఆయనకు స్వల్ప గాయాలైనట్లు తెలిసింది. అయి నప్పటికీ అంకితభావంతో షూటింగ్‌ను కొనసాగించిన కార్తీక్ తెగువను అభిమానులు ప్రశంసిస్తున్నారు. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా మాస్ యాక్షన్ సినిమాల వైపు అడుగులు వేస్తున్న తరుణంలో ఈ తరహా గాయాలు సర్వ సాధారణంగా మారుతున్నాయి.మరోవైపు బిజీ షెడ్యూల్స్ మధ్య శ్రమిస్తున్న నటి రష్మిక మందన్న కూడా ఇటీవల షూటింగ్‌లో గాయపడ్డారు.

నిరంతర ప్రయాణాలు, భారీ బడ్జెట్ చిత్రాల షూటింగ్‌లతో తీరికలేకుండా గడుపుతున్న భామ శారీరక ఒత్తిడి , రిస్కీ సీన్ల కారణంగా స్వల్ప గాయాలను ఎదుర్కొన్నారు. ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా సినిమా కోసం పడుతున్న కష్టాన్ని చూసి అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.టెలివిజన్ నుంచి సినిమాలకు ఎదిగిన నిమ్రత్ కౌర్ అహ్లువాలియా వంటి నటీమణులు కూడా ఇటీవల ఫిట్‌నెస్ సెషన్స్ .. షూటింగ్ స్పాట్లలో గాయాలపాలయ్యారు.ఈ ఘటనలన్నీ సెలబ్రిటీల దైనందిన జీవితంలో ఫిట్‌నెస్, యాక్షన్ ఎంతటి రిస్క్‌తో కూడుకున్నవో తెలియజేస్తున్నాయి. ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచే స్టార్లు తెరవెనుక పడుతున్న శ్రమకు ఈ గాయాలే ప్రత్యక్ష సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. ఇండస్ట్రీలో హై-ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌లకు మారుతున్న ట్రెండ్, విజువల్ వండర్స్ కోసం మేకర్స్ చేస్తున్న ప్రయత్నాలు నటీనటుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. బాడీ డబుల్స్ కాకుండా నటీనటులే స్వయంగా సాహసాలు చేయడానికి ముందుకు రావడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. అయితే దర్శక నిర్మాతలు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నా? చిన్న పాటి తప్పిదాలు కారణంగా గాయాలు తప్పడం లేదు.

గ్లామర్ ప్రపంచం వెనుక కష్టాల గురించి వరుస గాయాలు మరోసారి కళ్లకు కడుతున్నాయి. ఎన్నో ఇబ్బందులను, నొప్పులను భరించి ప్రేక్షకుల ముందుకు వచ్చి అలరిస్తున్న నటీనటుల నిబద్ధతను అంతా అభినందించాల్సిం దే. గాయాల నుంచి కోలుకుని మరింత ఉత్సాహంగా ప్రేక్షకుల ముందుకు రావడానికి నటీనటులు అంతే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965